


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 181 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 7 మార్చి 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 181 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 7 MARCH 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# దగ్గుబాటిది ఎవరూ చేయని సాహసం

- వెంకయ్యనాయుడులో పవర్, పంచ్‌లు తగ్గలేదు: చంద్రబాబు
- దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ
- విశాఖలో కార్యక్రమం.. హాజరైన చంద్రబాబు




పెన్ పవర్ డెస్క్: మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రపంచతత్వం, నాయకత్వంపై అధ్యయనం చేసి పుస్తకం రాశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో దగ్గుబాటి రాసిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సీఎంతో పాటు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, శ్రీభరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. "దగ్గుబాటి వెంకటేశ్వరరావు నా తోడల్లుడు. ఎన్టీఆర్ వద్ద ఇద్దరం అన్నీ నేర్చుకున్నాం. ఆయన పుస్తకం రాస్తారని నేనెప్పుడూ అనుకోలేదు. రచయిత కానటువంటి రచయిత వెంకటేశ్వరరావు. ఎవరూ చేయని సాహసాన్ని ఆయన చేశారు. ప్రపంచ చరిత్రలో ఆది నుంచి ఇప్పటి వరకు మొత్తం వివరాలను పుస్తకంలో పొందుపరిచారు. ఎన్ని కష్టాలున్నా సంతోషంగా కనిపిస్తారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనతో అందరం ఆవేదన చెందాం. గీతం వంటి ఉత్తమ విద్యాసంస్థను ఏం చేశారో చూశారు. ఇటీవల ఎన్నికల్లో దగ్గుబాటి పురందేశ్వరి చొరవను అందరం చూశాం. రాష్ట్ర ప్రజలకు మంచి చేసేందుకు అది ఉపయోగపడింది" అని చంద్రబాబు అన్నారు.

**సరళమైన భాషలో పుస్తకం.. ముదావహం: వెంకయ్యనాయుడు**

తెలుగులో దగ్గుబాటి రాసిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. రాబోయే తరాలకు జ్ఞానం, విజ్ఞానం అందించాలని మన పెద్దలు ఎప్పుడూ చెబుతుంటారని.. ప్రపంచ చరిత్రలో జరిగిన పరిణామ క్రమాన్ని సరళమైన భాషలో తీసుకురావడం ముదావహమని కొనియాడారు. భారత చరిత్రను కూడా రాయాలని ఈ సందర్భంగా దగ్గుబాటి వెంకటేశ్వరరావును వెంకయ్య కోరారు.

**ట్రంప్ పాలన గురించీ రాయాలి: నిర్మలా సీతారామన్**

భారత దేశచరిత్రలో విజయాలు సాధించిన ఎందరి గురించో మనం విన్నామని.. అలాంటి గాథలను ఒక చోట చేర్చి వెంకటేశ్వరరావు పుస్తకం రాశారని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మరింత అధ్యయనం చేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాలన సహా అన్ని విషయాలు రాయాలని ఆమె కోరారు.

వివరాలు 2లో..

## విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదం



- ఏపీకి సహకరిస్తున్నారంటూ కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలిపిన చంద్రబాబు
- ఏపీకి కేంద్రమంత్రి సహకరిస్తున్నారన్న చంద్రబాబు
- మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదమయ్యాయని వెల్లడి
- సామాజిక, ఆర్థిక, అభివృద్ధి ప్రాజెక్టుల గురించి చర్చించినట్లు వెల్లడి

పెన్ పవర్ డెస్క్: ఆంధ్రప్రదేశ్‌కు సహకరిస్తున్నందుకు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్ట్ పెట్టారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర మంత్రి ఖట్టర్‌తో సమావేశమయ్యారు. అనంతరం ఆయన సామాజిక మాధ్యమంలో ఈ విషయాన్ని తెలియజేశారు. విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదమయ్యాయని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర సామాజిక, ఆర్థిక, అభివృద్ధి ప్రాజెక్టుల గురించి కేంద్ర మంత్రితో చర్చించినట్లు తెలిపారు. ఇది రాష్ట్ర

వివరాలు 2లో..

## లారీని ఢీకొని ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా.. నలుగురి మృతి



పెన్ పవర్ డెస్క్: ఏలూరు జిల్లా చోదిమెళ్ల వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో నలుగురు మృతిచెందారు. 15 మందికి గాయాలయ్యాయి. ప్రమాదం ధాటికి బస్సు తీవ్రంగా దెబ్బతింది. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి

వివరాలు 2లో..

## జెలెన్ స్కీ స్వస్థలంపై రష్యా క్షిపణి దాడి



వివరాలు 2లో..

- క్రీవి రీహ్ లో జన్మించిన జెలెన్ స్కీ
- క్రీవి రీహ్ లోని ఓ హెూటల్ పై రష్యా క్షిపణి దాడి
- నలుగురు మృతి... 30 మందికి గాయాలు

## గత ప్రభుత్వం రేషన్ బియ్యం విషయంలో ఆర్గనైజ్డ్ మాఫియాను తయారుచేసింది

- అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి నాదెండ్ల సమాధానం
- గత ఐదేళ్లలో 76,854 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేశారని వెల్లడి
- కూటమి ప్రభుత్వం వచ్చిన ఆర్నెల్లలోనే 60 వేల మెట్రిక్ టన్నులు సీజ్ చేశారని వివరణ



పెన్ పవర్ డెస్క్: శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆహారం, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం రేషన్ బియ్యం విషయంలో ఆర్గనైజ్డ్ మాఫియాను తయారుచేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో

వివరాలు 2లో..

## భారత్‌పై విధిస్తున్న సుంకాల మీద చర్చించేందుకు గోయల్ అమెరికా వెళ్లారు

- అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో గోయల్ చర్చిస్తున్నారన్న నిర్మలా సీతారామన్
- భారత్ ఎగుమతులను దృష్టిలో పెట్టుకొని చర్చలు జరుపుతున్నట్లు వెల్లడి
- మనం వినియోగించుకునే వాటికే పన్నులు చెల్లిస్తామన్న ఆర్థికమంత్రి



పెన్ పవర్ డెస్క్: భారత్‌పై అమెరికా విధిస్తున్న సుంకాల అంశం మీద చర్చించేందుకు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో ఆయన చర్చలు జరుపుతున్నారని వెల్లడించారు.

వివరాలు 2లో..

## జగన్ ను కలిసిన నందీపుర పీఠాధిపతులు

- కర్ణాటకలోని నందీపురలో శ్రీ అర్ధనారీశ్వరస్వామి విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ
- కార్యక్రమానికి జగన్ ను ఆహ్వానించిన పీఠాధిపతులు
- జగన్ ను కలిసిన నలుగురు పీఠాధిపతులు

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ ను కర్ణాటక విజయనగర జిల్లా నందీపుర పీఠాధిపతులు కలిశారు. తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో వీరు జగన్ ను కలిశారు. ఏప్రిల్ 30న నందీపురలో ప్రపంచంలోనే ఎత్తైన 108 అడుగుల శ్రీ అర్ధనారీశ్వరస్వామి విగ్రహం ఏర్పాటుకు భూమి పూజను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేయాలని కోరుతూ



## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై రెండు నివేదికలు ముందే హెచ్చరించాయి

- ఎస్ఎల్‌బీసీ విషయంలో కాంగ్రెస్ వాస్తవాలను దాచిందని విమర్శ
- ప్రాణాలను పణంగా పెట్టి సొరంగం పనులపై నిర్లక్ష్య ధోరణితో ముందుకెళ్లారని ఆగ్రహం
- పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ గతంలో నివేదికలు వచ్చినట్లు వెల్లడి



పెన్ పవర్ డెస్క్: ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరుగుతుందని రెండు నివేదికలు ముందే హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలను దాచిందని విమర్శించారు. కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టిన ప్రభుత్వం సొరంగం పనులపై నిర్లక్ష్య ధోరణితో ముందుకు పోయిందని అన్నారు. ప్రస్తుతం

వివరాలు 2లో..

## విజయమ్మ, షర్మిల షేర్ల బదిలీపై హైదరాబాద్ ట్రైబ్యునల్‌లో జగన్ పిటిషన్

- తమ షేర్లను విజయమ్మ, షర్మిల అక్రమంగా బదిలీ చేసుకున్నారని పిటిషన్
- కనీసం తన సంతకాలు లేకుండా షేర్ల బదిలీ జరిగిందని పేర్కొన్న జగన్
- ప్రతివాదులుగా విజయమ్మ, షర్మిల, సండూర్ పవర్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్

పెన్ పవర్ డెస్క్: తన పేరు మీద, వైఎస్ భారతి పేరు మీద ఉన్న షేర్లను తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిల అక్రమంగా బదిలీ చేసుకున్నారని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హైదరాబాద్‌లోని జాతీయ

వివరాలు 2లో..



## ఈ పుస్తకం రాయడానికి చాలా విషయాలు తెలుసుకోవాల్సి వచ్చింది

- ప్రపంచ చరిత్ర పేరిట పుస్తకం రాసిన దగ్గుబాటి వెంకటేశ్వరరావు
- విశాఖలో పుస్తకావిష్కరణ
- హాజరైన కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, చంద్రబాబు, వెంకయ్యనాయుడు

పెన్ పవర్ డెస్క్: మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణ కార్యక్రమం నేడు విశాఖలో ఏర్పాటు చేశారు. ఇక్కడి గీతం వర్సిటీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి

వివరాలు 2లో..



## నారా లోకేశ్ చొరవతో ఏర్పాటైన 'మన మిత్ర'లో 200కి చేరిన సేవలు

- వాట్సాప్ గవర్నెన్స్ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు
- ఇటీవలే మన మిత్ర పేరిట వాట్సాప్ వేదిక ప్రారంభం
- తొలుత 161 రకాల సేవలతో ప్రారంభం
- ఇప్పుడా సేవల సంఖ్య మరింత పెరిగిన వైనం



పెన్ పవర్ డెస్క్: పౌరసేవలను మరింత సులభతరంగా ప్రజలకు అందించేందుకు మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏర్పాటైన 'మన మిత్ర' దూసుకుపోతోంది. 'మన మిత్ర' పేరిట ఏపీ ప్రభుత్వం ప్రారంభించిన వాట్సాప్ గవర్నెన్స్ విజయవంతంగా ప్రజలకు సేవలందిస్తోంది. ఈ ఏడాది జనవరి 30వ తేదీన మంత్రి లోకేశ్ చేతుల మీదుగా దేశంలోనే తొలిసారిగా 161 రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందించేందుకు ప్రారంభించిన మనమిత్ర...

వివరాలు 2లో..

## పోసానిపై తొందరపాటు చర్యలు వద్దన్న ఏపీ హైకోర్టు

- క్వాష్ పిటిషన్ విచారణ సందర్భంగా పోలీసులకు ఆదేశాలు
- తనపై నమోదైన కేసులు కొట్టివేయాలంటూ పోసాని పిటిషన్
- విశాఖ, చిత్తూరు జిల్లాల్లో నమోదైన కేసులపై కీలక వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్: ప్రముఖ నటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణమురళికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. తనపై నమోదైన ఐదు కేసులను కొట్టివేయాలంటూ పోసాని దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై గురువారం నాడు కోర్టు విచారణ జరిపింది. చంద్రబాబు, నారా లోకేశ్, పవన్ కల్యాణ్ తో పాటు వారి కుటుంబాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పోసానిపై ఆదోని పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. పోసానిపై విశాఖ, చిత్తూరు జిల్లాల్లో నమోదైన కేసులకు సంబంధించి తొందరపాటు చర్యలు తీసుకోవద్దంటూ పోలీసులను

వివరాలు 2లో..






# రియల్ వార్ గా మారుతున్న ట్రేడ్ వార్

గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదంతో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిన డొనాల్డ్ ట్రంప్. ఇప్పుడు దేశాన్ని ఆ దిశగా మార్చేందుకు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఖర్చుల తగ్గింపుపై దృష్టి పెట్టారు. మరోవైపు వివిధ దేశాల నుంచి అమెరికా దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను పెంచుతున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనా దిగుమతులపై సుంకాలను 25 శాతం పెంచారు. మార్చి 4వ తేదీ నుంచి సుంకాల పెంపు అమలులోకి వచ్చింది. అయితే దీనిపై స్పందించిన చైనా డబ్ల్యూటీసీలో పిటిషన్ వేస్తామని ప్రకటించింది. కానీ, ఇప్పటి వరకు ఆదిశగా అడుగు వేయలేదు. దీంతో ట్రంప్.. మొదట సుంక 10 శాతం పెంచుతామని తెలిపారు. ఇప్పుడు దానిని రెట్టింపు చేశారు. ఈ నేపథ్యంలో అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం స్పందించింది. ఈమేరకు ఎక్స్‌లో ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా చైనాతో సమానంగా సంప్రదింపులు జరపాలని రాయబార కార్యాలయం నొక్కి చెప్పింది. "ఫెంటానిల్ సమస్యను అమెరికా నిజంగా పరిష్కరించుకోవాలనుకుంటే, ఒకరినొకరు సమానంగా చూసుకోవడం ద్వారా చైనాతో సంప్రదించడమే సరైన పని అని పేర్కొంది. అమెరికా యుద్ధాన్ని కోరుకుంటే, అది సుంకాల యుద్ధం అయినా, వాణిజ్య యుద్ధం అయినా లేదా మరేరకమైన యుద్ధంఅయినా పోరాడటానికి సిద్ధమే' అని పోస్టులు స్పష్టం చేసింది. చైనా దిగుమతులపై సుంకాల పెంపునకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఫెంటానిల్ సమస్యను తోసిపుచ్చింది. తన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడానికి చైనా తీసుకున్న చర్యలు చట్టబద్ధమైనవి, అవసరమైనవని మంత్రిత్వ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు. అమెరికన్ ప్రజల సద్భావన దృక్పథంతో ఫెంటానిల్ సమస్యను పరిష్కరించడానికి అమెరికాకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చైనా తెలిపింది. కానీ, అమెరికా చైనాపై నిందలు మోపడానికి యత్నిస్తోందని ఆరోపించింది. సుంకాల పెంపుతో చైనాపై ఒత్తిడి, బ్లాక్‌మెయిల్‌చేయడానికి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. వారు తమకు సహాయం చేసినందుకు మమ్మల్ని శిక్షిస్తున్నారు. ఇది అమెరికా సమస్యను పరిష్కరించదని స్పష్టం చేసింది.అమెరికా, చైనా మధ్య మొదలైన ట్రేడ్ వార్.. రియల్ వార్‌కు దారి తీస్తుందా అన్న చర్చ జరుగుతోంది. అమెరికా చర్యలకు దీటుగా చైనా స్పందించడం చూస్తుంటే ఎక్కడా తగ్గేది లేదు అన్నట్లుగా చైనా ఉంది. ఈ నేపథ్యంలో ట్రేడ్ వార్ ఇలాగే కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇది అమెరికా వ్యతిరేక దేశాలను ఏకం చేస్తుందని అభిప్రాయపడుతున్నారుట్రంప్ పరిపాలన చైనా వస్తువులపై అదనంగా 10 శాతం సుంకాన్ని విధించింది, ఇప్పటికే అమలులో ఉన్న 10 శాతానికి జోడించబడింది. ఈ సుంకాలు అమల్లోకి వచ్చాయి. ఇదే అంశంపై కెనడా, మెక్సికో నుంచి దిగుమతులపై కూడా ఇలాంటి సుంకాలు వర్తింపజేయబడ్డాయి. ఈ చర్యలు వాణిజ్య ఉద్రిక్తతలను పెంచాయి, ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి మరియు ఇప్పటికే దీర్ఘకాలిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్న అమెరికన్లకు ఖర్చులను పెంచుతాయి. ఫెంటానిల్, దాని పూర్వగామి రసాయనాల ప్రవాహాన్ని అరికట్టడానికి అగ్ర మూడు యూఎస్ వాణిజ్య భాగస్వాములు తగినంతగా చేయలేదని ట్రంప్ ఆరోపించిన తర్వాత, వార్షిక వాణిజ్యంలో దాదాపు 2.2 ట్రిలియన్లకు అంతరాయం కలిగించే సుంకాలు ప్రవేశపెట్టబడ్డాయి.ఇక తన ఆరువారాల పాలనపై కాంగ్రెస్ ముందు మాట్లాడిన ట్రంప్, ఏప్రిల్ 2న మరిన్ని సుంకాలను అమలు చేస్తామని ప్రకటించారు, వాటిలో 'పరస్పర సుంకాలు' మరియు దీర్ఘకాలిక వాణిజ్య అసమతుల్యతలను పరిష్కరించడానికి ఉద్దేశించిన ఇతర నాన్?టారిఫ్ చర్యలు ఉన్నాయి. 'ఇతర దేశాలు దశాబ్దాలుగా మనపై సుంకాలను ఉపయోగిస్తున్నాయి, ఇప్పుడు మన వంతు వచ్చింది' అని ట్రంప్ అన్నారు, భారతదేశం, దక్షిణ కొరియా, యూరోపియన్ యూనియన్, చైనా, ఇతర దేశాలు అమెరికా వస్తువులపై విధించిన అధిక సుంకాలను ప్రస్తావించారు.అమెరికా సుంకాలపై చైనా ప్రతిస్పందన మరింత జాగ్రత్తగా ఉంది, కానీ దాని స్పందన తక్కువ కాదు. అమెరికా విధించిన 10% సుంకాలను చైనా 'వాణిజ్య యుద్ధంలో విజేతలు ఉండరు' అని వ్యాఖ్యానిస్తూ వ్యతిరేకించింది. చైనా ఇంకా పూర్తి స్థాయి ప్రతీకార సుంకాలను ప్రకటించలేదు, కానీ చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ సుంకాలను ప్రపంచ వాణిజ్య సంస్థలో సవాలు చేస్తామని పేర్కొంది, ఇది అంతర్జాతీయ వాణిజ్య నియమాలను ఉల్లంఘిస్తుందని ఆరోపించింది. చైనా అధికారులు 'తగిన ప్రతిచర్యలు' తీసుకుంటామని హెచ్చరించారు, ఇందులో అమెరికా ఉత్పత్తులపై సుంకాలు, ఎగుమతి నియంత్రణలు, లేదా యువాన్ (చైనా కరెన్సీ) విలువను తగ్గించడం వంటివి ఉండవచ్చు. చైనా ఈ విషయంలో ట్రంప్‌తో సంభాషణల ద్వారా ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు, ఎందుకంటే చైనా ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే పెద్ద ఎదురుదెబ్బలను ఎదుర్కొంటోంది.ఈ ప్రతీకార సుంకాలు అమెరికా ఎగుమతులను దెబ్బతీస్తాయి, ముఖ్యంగా రిఫైన్డ్ పెట్రోలియం ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులపై ప్రభావం పడుతుంది. అమెరికాకు కెనడా అతిపెద్ద చమురు సరఫరాదారు కాబట్టి, ఇది ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలను ప్రభావితం చేస్తుంది: చైనా ప్రతీకారం ఇంకా పూర్తిగా స్పష్టంగా లేనప్పటికీ, గతంలో ట్రంప్ మొదటి పర్యాయంలో విధించిన సుంకాలకు ప్రతిగా అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు (సోయాబీన్స్ వంటివి) మరియు టెక్ ఉత్పత్తులపై సుంకాలు విధించింది. ఇప్పుడు కూడా ఇలాంటి చర్యలు తీసుకోవచ్చు.అమెరికా: ఈ ప్రతీకార చర్యల వల్ల అమెరికా వినియోగదారులకు ధరలు పెరగవచ్చు, సరఫరా గొలుసులు దెబ్బతినవచ్చు, మరియు ఆర్థిక వద్ధి మందగించవచ్చని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల వాణిజ్య యుద్ధం ముదిరే అవకాశం ఉంది.

# గత ప్రభుత్వం రేషన్ బియ్యం విషయంలో ఆర్గనైజ్డ్ మాఫియాను తయారుచేసింది

- మొదటి పేజీ తరువాయి
76,854 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేస్తే..... కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే 60 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేసిందని చెప్పారు. అంతేకాకుండా వారిపై క్రిమినల్ కేసులతో పాటు పీడీ యాక్ట్ ఉపయోగించడం జరిగిందని తెలిపారు.
"రాష్ట్రంలో 2019-2024 మధ్య పౌరసరఫరాల దాడులలో 76,854 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ అరెస్ట్ అయిన వారి సంఖ్య 9,664 మంది. ఇందులో 148 మందిని రెండుసార్లు కంటే ఎక్కువ పర్యాయాలు అరెస్ట్ చేశారు. వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు జిల్లా సెషన్స్ కోర్టు ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయి. బియ్యంతో పాటు 512 వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. కాకినాడలో 50 వేల మెట్రిక్ టన్నులు బియ్యం జప్తు చేశారు. ఇందులో
25 వేల 386 మెట్రిక్ టన్నులు పీడీఎస్ బియ్యంగా గుర్తించారు. 13 సంస్థలపై కేసు నమోదైంది. క్షేత్రస్థాయిలో ఇప్పటికీ రేషన్ బియ్యం కోసం ఎదురుచూసే వాళ్లు ఉన్నారు. త్వరలో క్యూఆర్ కోడ్ తో కొత్త రేషన్ కార్డులు అందిస్తాం" అని నాదెండ్ల వివరించారు.

# ఈ పుస్తకం రాయడానికి చాలా విషయాలు తెలుసుకోవాల్సి వచ్చింది

- మొదటి పేజీ తరువాయి
కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు తదితరులు హాజరయ్యారు. ప్రపంచ చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం నేతలు దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ... ఈ పుస్తక రచనకు ముందు చాలా కృషి జరిగిందని చెప్పారు. తాను సైన్స్ విద్యార్థినని, ఎంబీబీఎస్ చదివానని వెల్లడించారు. తనకు సాంఘిక శాస్త్రం గురించి పెద్దగా తెలియదని అన్నారు. చరిత్ర తెలియకుండా పుస్తకం రాయడం ఎలా అని ఆలోచించానని, దాంతో విస్తారంగా పుస్తకాలు చదవాలని నిర్ణయించుకున్నానని దగ్గుబాటి చెప్పారు. అక్కడ్నించి పుస్తకాలు ఎక్కడ దొరికినా కొనేవాడ్నని, గొప్ప నాయకుల చరిత్రలు కూడా చదవడం మొదలుపెట్టానని వివరించారు. కాగా, ఈ కార్యక్రమ వేదికపై తోడల్లుళ్లు చంద్రబాబు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆత్మీయ ఆలింగనం చేసుకోవడం అందరినీ ఆకర్షించింది. గతంలో ఇద్దరి మధ్య రాజకీయ విభేదాలు రావడం, దగ్గుబాటి టీడీపీకి దూరం కావడం తెలిసిందే. కాలక్రమంలో ఆయన వైసీపీలో చేరి 2019 ఎన్నికల్లో పర్చూరు నుంచి పోటీ చేసి టీడీపీ అభ్యర్థి సాంబశివరావు చేతిలో ఓడిపోయారు. అప్పటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఇటీవల పుస్తకావిష్కరణ కోసం ఆహ్వానించేందుకు ఆయన చంద్రబాబు నివాసానికి రావడం చర్చనీయాంశం అయింది.

# పోసానిపై తొందరపాటు చర్యలు వద్దన్న ఏపీ హైకోర్టు

- మొదటి పేజీ తరువాయి
ఏపీ హైకోర్టు ఆదేశించింది. ఈమేరకు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అదేవిధంగా పోసానిపై ఆదోని పోలీసుల పీటీ వారెంట్ అమలైనందున పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. పాతపట్నం, అనంతపురం పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల్లో విచారణను కోర్టు మధ్యాహ్నానికి వాయిదా వేసింది.పోసాని కృష్ణ మురళిపై రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో 17కు పైగా కేసులు నమోదయ్యాయి. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసుకు సంబంధించి పోలీసులు పోసానిని ఫిబ్రవరి 26న అరెస్ట్ చేశారు. అనంతరం రైల్వే కొడూరు మేజిస్ట్రేట్ రిమాండ్ విధించడంతో రాజంపేట సబ్ జైలుకు తరలించారు.

నరసరావుపేట పోలీసులు పీటీ వారెంట్ తో పోసానిని రాజంపేట సబ్ జైలు నుంచి అదుపులోకి తీసుకున్నారు. సోమవారం సాయంత్రం నరసరావుపేట కోర్టులో హాజరుపరచగా పోసానికి కోర్టు ఈ నెల 13 వరకు రిమాండ్ విధించింది. ప్రస్తుతం పోసాని కృష్ణమురళి కర్నూలు జిల్లా జైలులో ఉన్నారు.

# నారా లోకేశ్ చొరవతో ఏర్పాటైన 'మన మిత్ర'లో 200కి చేరిన సేవలు

- మొదటి పేజీ తరువాయి
కేవలం 50 రోజుల్లోనే 200 సేవలు అందించే అద్భుతమైన మైలురాయిని అందుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ గవర్నెన్స్ శక్తికి ఇదో నిదర్శనంగా చెప్పొచ్చు. గత ఏడాది అక్టోబర్ 22న ఢిల్లీలో మంత్రి లోకేశ్ మెటా ప్రతినిధులతో ఏపీ ప్రభుత్వం తరపున ఒప్పందం చేసుకున్నారు. ఇటీవల టెన్త్, ఇంటర్ విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను సైతం వాట్సాప్ ద్వారా పొందగలిగారు. ప్రజలు వివిధ రకాల పౌరసేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా చేసేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మన మిత్ర నెం. 9552300009 కు వాట్సాప్ సందేశం పంపడం ద్వారా ప్రస్తుతం 200 రకాల పౌర సేవలను ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. అందులో విద్య, దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ, రెవెన్యూ, అన్న క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖల సేవలు కూడా ఉన్నాయి. విద్యుత్తు బిల్లులు, పన్నుల చెల్లింపుల వంటి సేవలతో పాటుగా దేవాలయాల్లో దర్శనాలు, వసతి గదుల బుకింగ్, విరాళాల సమర్పణకు ఇది ఉపయోగపడుతోంది. అలాగే పర్యాటక ప్రదేశాల సమాచారం, టికెట్ బుకింగ్ వంటివి ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈజీగా చేసుకోవచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ రికార్డులు, ఆదాయ ధ్రువీకరణ వంటి సర్టిఫికెట్లు కూడా సులభంగా పొందొచ్చు. అధునాతన సాంకేతికత వినియోగం ద్వారా ప్రజలకు పౌరసేవలను ఇంటిముంగిటికే తీసుకెళ్లడం విప్లవాత్మకమైన పరిణామం.

# లారీని ఢీకొని ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా.. నలుగురి మృతి

- మొదటి పేజీ తరువాయి
తరలించారు. ఘటనాస్థలంలో ముగ్గురు మృతిచెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ డ్రైవర్ చనిపోయారు.బస్సు హైదరాబాద్ నుంచి కాకినాడ వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. క్షతగాత్రులను ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి పరామర్శించారు. ఆమె ఆస్పత్రికి వెళ్లి బాధితులకు అందుతున్న చికిత్సపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

**బాధిత కుటుంబాలను ఆదుకుంటాం: మంత్రి నాదెండ్ల**

రోడ్డు ప్రమాదంపై మంత్రులు కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, ఎంపీ మహేశ్‌యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని నాదెండ్ల మనోహర్ చెప్పారు.

# జెలెన్ స్కీ స్వస్థలంపై రష్యా క్షిపణి దాడి

**పెన్ పవర్ డెస్క్:**ఓవైపు ఉక్రెయిన్-రష్యా మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ స్వస్థలంపై క్షిపణి దాడి జరిగింది. క్రీవి రీహ్ లో జెలెన్ స్కీ జన్మించారు. క్రీవి రీహ్ లోని ఓ హొటల్ పై రష్యా క్షిపణితో దాడి చేసింది. ఈ దాడిలో నలుగురు మృతి చెందారు. మరో 30 మంది గాయపడగా... వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఉక్రెయిన్ కు అమెరికా మద్దతుగా ఉంది. అయితే, ట్రంప్ అధ్యక్ష బాధ్యతలను స్వీకరించిన తర్వాత ఆ దేశం పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఉక్రెయిన్ కు మిలిటరీ, ఇంటెలిజెన్స్ సాయాన్ని నిలిపివేశారు. ఈ తరుణంలో జెలెన్స్ స్కీ స్వస్థలంపై క్షిపణి దాడి జరగడం గమనార్హం.

# విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదం

- మొదటి పేజీ తరువాయి
ఆర్థిక ప్రగతికి దోహదపడుతుందని ఆయన వెల్లడించారు.
విశాఖ పర్యటన ముగిసిన తర్వాత చంద్రబాబునాయుడు నేరుగా ఢిల్లీకి వెళ్లారు. కేంద్ర మంత్రితో అరగంటపాటు సమావేశమయ్యారు. చంద్రబాబునాయుడు ఈ రోజు రాత్రికి ఢిల్లీలోనే బస చేయనున్నారు.

### భారత్‌పై విధిస్తున్న సుంకాల మీద చర్చించేందుకు

# గోయల్ అమెరికా వెళ్లారు

- మొదటి పేజీ తరువాయి
భారత్ ఎగుమతులను దృష్టిలో ఉంచుకొని చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్లు, న్యాయవాదులు, వివిధ సంఘాల నుండి సలహాలు, సూచనలను తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేర్పులు చేస్తామని స్పష్టం చేశారు. బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టిన తర్వాత గడువు ఉంటుందని, పార్లమెంటు తిరిగి ప్రారంభమయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుందని గుర్తుచేశారు. ఆ తర్వాతే ఆమోదిస్తామని తెలిపారు. అవసరమైన అభిప్రాయాలు, సూచనలు వస్తే సవరణలు చేసి ఆమోదిస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలను నిర్మిస్తోందని తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. మనం ఉపయోగించుకునే వాటికే పన్నులు చెల్లిస్తామని తెలిపారు. కారును కొనుగోలు చేసిన వారే పన్నులు చెల్లిస్తారని, కొనుగోలు చేయని వారు పన్ను చెల్లించరని తెలిపారు. రోడ్డును వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారని తెలిపారు. ఉపయోగించుకునే వాటికి పన్నులు చెల్లిస్తేనే రోడ్లు నిర్మించగలమని అన్నారు.

# విజయమ్మ, షర్మిల షేర్ల బదిలీపై హైదరాబాద్ ట్రైబ్యునల్‌లో జగన్ పిటిషన్

- మొదటి పేజీ తరువాయి
కంపెనీ లా ట్రైబ్యునల్‌లో పిటిషన్ దాఖలు చేశారు.కనీసం తన సంతకాలు లేకుండా షేర్ల బదిలీ జరిగిందని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. విజయమ్మ, షర్మిల, సండూర్ పవర్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌ను ప్రతివాదులుగా పేర్కొన్నారు.బదిలీ చేసుకున్న షేర్లపై స్టే విధించాలని గత వారం జగన్ మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. తాజా పిటిషన్‌తో పాటు మధ్యంతర పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి వాద, ప్రతివాదులు గడువు కోరడంతో తదుపరి విచారణను వచ్చే నెల 3వ తేదీకి వాయిదా పడింది.

### ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై

# రెండు నివేదికలు ముందే హెచ్చరించాయి

- మొదటి పేజీ తరువాయి
పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ గతంలో రెండు నివేదికలు వచ్చాయని, కానీ కమీషన్ల కోసం ఈ పనులను ప్రారంభించారని ఆరోపించారు. ఆ నివేదికలలో చెప్పినట్లుగానే రెడ్ జోన్ ప్రాంతంలోనే ప్రస్తుతం ప్రమాదం జరిగిందని వెల్లడించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఎనిమిది కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వేల కోట్ల ప్రభుత్వ ధనం వృథా అయిందని అన్నారు. ఈ ప్రమాదానికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

# జగన్ ను కలిసిన నందీపుర పీఠాధిపతులు

- మొదటి పేజీ తరువాయి
జగన్ కు పీఠాధిపతులు ఆహ్వానపత్రికను అందజేశారు. జగన్ ను కలిసిన వారిలో పీఠాధిపతులు మహేశ్వర స్వామీజీ (నందీపుర), పంచాక్షరి శివాచార్య స్వామీజీ (హీరే మఠం, బెన్నిహళ్లి), జడేశ్వర తాత (శక్తిపీఠం, వీరాపుర), కృష్ణపాద స్వామీజీ (భుజంగ నగర్, సండూర్) ఉన్నారు. ఈ సందర్భంగా అక్కడ వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, వైసీపీ ఎమ్మెల్సీ మధుసూదన్, అర్ధనారీశ్వర ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామ చైతన్య, కో ఫౌండర్ వీరేశ్ ఆచార్య కూడా ఉన్నారు.

### వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్...

# బెయిల్ ఇవ్వొద్దన్న పీపీ

కిడ్నాప్ కేసులో రిమాండ్ లో ఉన్న వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ ను విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కోర్టు ఈరోజు విచారించింది. వంశీకి బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. పోలీస్ కస్టడీలో విచారించిన సమయంలో కీలక సమాచారం తెలిసిందని చెప్పారు. వంశీ ఆదేశాలతోనే సత్యవర్ధన్ ను కలిశామని ఈ కేసులో ఉన్న మరో ఇద్దరు నిందితులు అంగీకరించారని తెలిపారు. వంశీకి బెయిల్ ఇవ్వొద్దని కోరారు. వంశీ నుంచి మరింత సమాచారం రాబట్టాల్సి ఉందని... అందుకే 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని పిటిషన్ వేశామని తెలిపారు. వల్లభనేని వంశీ తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ... సత్యవర్ధన్ కిడ్నాప్ తో వంశీకి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. వంశీపై రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసు పెట్టిందని అన్నారు. వంశీ అనారోగ్యంతో బాధపడుతున్నారని... ఆయనకు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను ఈనెల 10వ తేదీకి వాయిదా వేసింది.

పెన్ పవర్
ప్రకాశం

# జగన్‌ను మర్యాదపూర్వకంగా కలసిన రమణారెడ్డి



**పొదిలి, పెన్ పవర్ మార్చి 6**

మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం నాడు రాష్ట్ర వైయస్సార్ పార్టీ కార్యదర్శి కెవి రమణారెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఇటీవల రమణారెడ్డిని నూతనంగా రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శిగా జగన్మోహన్ రెడ్డి నియమించారు ఈ సందర్భాన్ని పునస్కరించుకొని జగన్మోహన్ రెడ్డిని కలుసుకున్నారు ముందుగా ఆయనను శాలువా, పూల బొకేతో సత్క రించారు ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీకి రాష్ట్రంలో పూర్వవైభవం తీసుకుని వచ్చే విధంగా గట్టి కృషి చేయాలని రమణారెడ్డిని కోరారు జగన్మోహన్ రెడ్డిని కలిసిన వారిలో రమణారెడ్డి తో పాటు మాజీ కంభం కో-ఆపరేటివ్ చైర్మన్ వై వెంకటేశ్వరరావు కూడా ఉన్నారు.

# మహిళలు స్వీయ ఆత్మరక్షణ నైపుణ్యాలను కలిగి ఉండాలి






## జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 06**

సెల్ఫ్ డిఫెన్స్ మహిళలకు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, మహిళలను శారీరకంగా, మానసికంగా బలంగా చేస్తుందని, మహిళలకు తమను తాము రక్షించుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను అందిస్తుందని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ అన్నారు. మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో పేస్, రైజ్, క్విజ్ కాలేజీ లోని సుమారు 600 విద్యార్థిలకు సెల్ఫ్ డిఫెన్స్ పై ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మార్చి 8 వ తేదీన జరగబోవు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మార్చి 1వ తేది నుండి 7 వరకు మహిళా సాధికార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈ మహిళా సాధికార వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల విద్యార్థినులకు ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు, చిత్రలేఖన పోటీలు, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. మహిళా చట్టాలు, ఫోక్సో ఆక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు, సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుసుకొని ఉండాలని, బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ కలిగి ఉండాలని, ఎదుటివారి నుండి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. స్మార్ట్ మొబైల్స్ ఎక్కువగా వాడవద్దని, మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటం వలన సైబర్ క్రైమ్ లాంటి నేరాలు, జరగడానికి అవకాశం ఉందన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణగా మెలిగి, బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకోని జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. వారి కుటుంబసభ్యులు బైక్ మీద వెళ్లేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని వెళ్ళమని చెప్పాలని జిల్లా ఎస్పీ సూచించారు.

మహిళల భద్రత కొరకు ప్రతి పోలీస్ స్టేషన్లో ప్రత్యేకమైన మహిళా సహాయ కేంద్రం ఏర్పాటు చేయడం, ఆ కేంద్రంలో మహిళ హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్ ఉండే విధంగా చర్యలు తీసుకున్నామని, వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు, వారి సమస్యలకు ఏ విధంగా స్పందించాలి అనే విషయాలపై సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని, మహిళలు,చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ వస్తే ఏ విధంగా స్పందించాలి, అనే విషయం పై సిబ్బందికి పలు సూచనలు తెలియచేయటం జరిగిందన్నారు. కరాటే ద్వారా తమను తాము రక్షించుకోవడం కొరకు ఏపీ పోలీస్ కరాటే కోచ్ నల్లూరి మోహన్, సుబ్రహ్మణ్యం ద్వారా 10 టెక్నిక్స్ తెలియజేశారు. అదే విధంగా తైక్వాండో లలో కూడా తమను రక్షించుకోవడం కొరకు యస్ కె అబ్దుల్ సలాం మాస్టర్ వారి విద్యార్థులు చక్కని డెమో ద్వారా ప్రదర్శించారు. ముందుగా డాన్స్ నిర్వహించారు. హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181, పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930, పోలీస్ కంట్రోల్ రూమ్: 9121102266 అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, మహిళా పియస్ సిఐ సుధాకర్, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐ సీతారామి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్సాహంగా మహిళ ఉద్యోగుల ఆటల పోటీలు

## - నేడు ఎన్ జీ ఓ హోమ్‌లో బహుమతి ప్రధాన సభ





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి06**

అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు -2025లలో భాగంగా ఎపి యన్ జి ఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో 2 వ రోజు మహిళా ఉద్యోగినులకు నిర్వహించిన ఆటలపోటీలలో జిల్లా నలుమూలల నుండి ఉద్యోగినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యన్. జి. ఓ. హోమ్ లో జరిగిన పాటల పోటీలు, స్కిప్పింగ్, ఓల్డ్ రిమ్స్ లో త టేన్నికాయిట్, మ్యూజికల్ చైర్స్ ఫైనల్స్ నిర్వహించడం జరిగినది. పాటల పోటీలను జిల్లా మహిళా విభాగం చైర్మెన్ కె. కోటేశ్వరమ్మ, కన్వీనర్ సి. హెచ్. శిరీష , జిల్లా కోచైర్మెన్ భారతి, ఒంగోలు చైర్మెన్ జ్యోతి లు, యస్. డి.షమ్మి, సునిలా కుమారి తదితరులు నిర్వాహకులుగా వ్యవహరించారు. స్కిప్పింగ్ పోటీలకు మహిళా విభాగం నాయకులు ఐ. అరుణ ప్రణతి, యస్. గాలెమ్మ, కె. రాజేశ్వరి, టెన్నికాయిట్ ఆటల పోటీల కు డి. జయమ్మ, యస్. స్వర్ణలత జిల్లా కోశాధికారి కె. శివకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి బి. ఏడుకొండలు లు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎపి యన్ జి ఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె. శరత్ బాబు, జిల్లా కార్యదర్శి ఆర్. సి. హెచ్. కృష్ణా రెడ్డి పర్యవేక్షించారు. ఒంగోలు పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి మంజేష్, కార్యదర్శి షేక్ మగ్దుమ్ షరీఫ్, జిల్లా ఉపాధ్యక్షులు బి. కృష్ణ కిషోర్, రామాంజనేయులు, జిల్లా సంయుక్త కార్యదర్శులు ప్రసన్నాంజనేయ రాజు, కిరణ్, విజయ్ మహిళా విభాగం నాయుకులు రత్న రాణి, నారాయణమ్మ, అంజనా దేవి, కృష్ణ వేణి, కవిత, తులసీ, మల్లిక తదితరులు పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు యన్. జి. ఓ హోమ్ లో జరిగే అంతర్జాతీయ దినోత్సవ వేడకల సభ లో బహుమతి ప్రధానం జరుగునని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, విశిష్ట అతిథులుగా జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సరియా,జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, రిమ్స్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. టి. జమున, ఉప రవాణా కమిషనర్ ఆర్. సుశీల, పర్యవేక్షక ఇంజనీరు డి. వరలక్ష్మి పాల్గొంటారు. గౌరవ అతిథులు గా దామచర్ల నాగ సత్యలత, జిల్లా యన్ జి ఓ అసోసియేషన్ అధ్యక్షులు కె. శరత్ బాబు, కార్యదర్శి ఆర్. సి. హెచ్. కృష్ణా రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్, పి. మాధవి తదితరులు పాల్గొంటారని జిల్లా మహిళా విభాగం చైర్మెన్ కె. కోటేశ్వరమ్మ కన్వీనర్ సి హెచ్ శిరీష లు తెలియజేశారు.





# వైయస్సార్ సిపి మండల కన్వీనర్‌గా ఏకుల ముసలారెడ్డి



**ఆర్ సి ఇన్ చార్జీ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 6**

యర్రగొండపాలెం వైయస్సార్ సిపి మండల కన్వీనర్ గా ఏకుల ముసలారెడ్డి ని నియమితులయ్యారు.రాష్ట్ర పార్టి అధ్యక్షులు వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర కార్యలయం నుండి నియామక ఉత్తర్వులు గురువారం వచ్చాయి. ఈ సందర్భంగా ఏకుల ముసలారెడ్డి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తనను మండల కన్వీనర్ గా నియమించడానికి సహాకారం అందించిన మండలపార్టి నాయకుల నమ్మకాన్ని నిలపెట్టుకుంటానని, మండలంలో పార్టి పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలొ నాయకులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ తమ్మినేని సత్యానారయణరెడ్డి, కోటిరెడ్డి, సర్పంచ్ అరుణాబాయి, పలువురు నాయకులు ముసలారెడ్డికి అభినందనలు తెలిపారు.

# వెంకటేశ్వరరెడ్డి కుటుంభాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే తాటిపర్తి





**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి6**

అందరితో స్నేహపూరితంగా మసలుకునే వెన్న వెంకటేశ్వరరెడ్డి మృతి కుటుంభానికి తీరని శోఖాన్ని మిగిలించిందని ,వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.బుధవారం రోడ్డుప్రమాధం తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతు వెంకటేశ్వరరెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకుని, ఎమ్మెల్యే తాటిపర్తిచంద్రశేఖర్ గురువారం గురిజేపల్లి గ్రామానికి చేరుకున్నారు.కుటుంభ సభ్యులను ఓదార్చి సంతాపం తెలియజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామంలో అందరితో కలియతిరుగుతు,మండలంలో మంచి పేరు సంపాదించుకున్నాడని,అతని మృతి కి వైయస్సాఆర్ సిపి తరుపున ప్రగాడ శ్రద్దాంజలి ఘటించారు.కార్యక్రమంలో జిల్లా వైయస్సాఆర్ సిపి జిల్లానాయకులు ఒంగోలు మూర్తిరెడ్డి, యంపిపి దొంతాకిరణ్ గౌడ్ , మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్ రెడ్డి,మురారిపల్లి సర్పంచ్ ఏకుల ముసలారెడ్డి, రైతు విభాగం నాయకులు వెంకటేశ్వరరెడ్డి,మైనార్టి నాయకులు షేక్ వలి ,తదితరులు పాల్గోన్నారు.

# నేరాల నియంత్రణకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

**జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 06**

లా అండ్ ఆర్డర్ కాపాడుట, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పేర్కొన్నారు. కామేపల్లి గ్రామానికి చెందిన ఏల్లూరు రాంబాబు గురువారం ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జిల్లా ఎస్పీ గారికి అత్యాధునిక సాంకేతికత కూడిన డిజెఐ ఎయిర్ 3ఎస్ డ్రోన్ కెమెరాను అందచేశారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్ ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ పోలీస్ శాఖ తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. డ్రోన్ ను జరుగుమల్లి పోలీస్ స్టేషన్ కు జిల్లా ఎస్పీ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, జరుగుమల్లి ఎస్సై మహేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడుపై కేసు నమోదు

## మానవ హక్కుల కమిషన్ కి ఫిర్యాదు చేసిన విద్యార్థినిలు

**కొనకనమిట్ల పెన్ పవర్ మార్చి 6**

విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడుపై కేసు నమోదైంది.మండలంలోని తువ్వపాడు గ్రామల్లోని యుపి పాఠశాలలోనీ బాలికలు ఉపాధ్యాయుడు చేస్తున్న వికృత చేష్టలు,లైంగిక వేధింపులపై మానవ హక్కుల కమిషన్ కి ఫిర్యాదు చేశారు.స్పందించిన మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తిన పద్మావతి జిల్లా పర్యటనలో భాగంగా స్వయంగా యుపి పాఠశాలను సందర్శించి వేధింపులకు గురైన బాలికల ద్వారా వివరాలను సేకరించారు.విద్యార్థినిలతో మాట్లాడిన ఆమె అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ... విద్యార్థినీలపై వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని,ఇలాంటి వాటిపై మానవ హక్కుల కమిషన్ దృష్టికి వస్తే తప్పకుండా వారికి మానవ హక్కుల కమిషన్ తరపున శిక్ష పడేలా చర్యలు చేపడుతుందని ఆమె అన్నారు.మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తిన పద్మావతి ఫిర్యాదు మేరకు యుపి పాఠశాల ఉపాధ్యాయుడు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ రాజ్ కుమార్ తెలియచేశారు.

# వ్యక్తి సక్రమ జీవన విధానానికి, సంతృప్త జీవిత వికాసానికి దిక్సూచి "జీవిత సౌరభాలు "పుస్తకం





**కొమరోలు కు చెందిన రిటైర్డ్ పారామెడికల్ ఆఫీసర్, విద్యావేత్త సంఘసంస్కర్త నాదెళ్ల వెంకయ్య చౌదరి క్రోడీకరించిన 75 ఆణిముత్యాలతో కూడిన జీవిత సౌరభాలు పుస్తకం ఆవిష్కరణ.**

**విజయవాడలోని విశాలాంధ్ర పబ్లికేషన్స్ లో జీవిత సౌరభాలు పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎడిటర్ రిటైర్డ్ ప్రొఫెసర్ గడ్డం కోటేశ్వరరావు.**

**వ్యక్తి శ్రేయస్సును నైతిక ఆర్థిక సామాజిక స్పృహ వాటి విలువలతో కూడిన 75 అంశాలను తన 75వ ఏట క్రోడీకరించి సంకలనం చేశానుః. నాదెళ్ల వెంకయ్య చౌదరి.**

**కొమరోలు పెన్ పవర్ మార్చి 6**

తన 75వ ఏట 75 ఆణిముత్యాలాంటి అంశాలతో సేకరించి అన్ని ఒకే చోట క్రోడీకరించి సంకలనం చేసి పుస్తక రూపంలో అందజేసిన జీవిత సౌరభాలు అనే పుస్తకం వ్యక్తి సక్రమ జీవన విధానానికి ,సంతృప్తి జీవిత వికాసానికి ఒక దిక్సూచి లా ఉపయోగపడుతుందని ఆశిస్తూ, భావిస్తున్నట్లుగా కొమరోలు చెందిన రిటైర్డ్ పారామెడికల్ ఆఫీసర్ నాదెండ్ల వెంకయ్య చౌదరి పేర్కొన్నారు. గురువారం విజయవాడలోని విశాలాంధ్ర పబ్లికేషన్స్ కార్యాలయంలో నాదెళ్ల వెంగయ్య చౌదరి తన 75 వ ఏట 75 ఆణిముత్యాలాంటి అంశాలతో రూపొందించిన జీవిత సౌరభాలు అనే పుస్తకాన్ని విశాలాంధ్ర ఎడిటర్ ప్రొఫెసర్ కోటేశ్వరరావు ,సభ్యుల హర్షద్వనాల మధ్య ఆవిష్కరించారు . 500 పేజీలతో కూడిన 600 ప్రతులను మొదటి ముద్రణలో ప్రచురించారు .ఆ సందర్భాన్ని పురస్కరించుకొని నాదెళ్ల వెంగయ్య చౌదరి మాట్లాడుతూ తన 75 ఏట 75 విలువైన నైతిక, ఆర్థిక, సామాజిక స్పృహ వాటి విలువలతో కూడిన 75 ఆణిముత్యాలు లాంటి అంశాలను ఒకచోట క్రోడీకరించి సేకరించి, సమాజ శ్రేయస్సు, చైతన్యం కోసం రూపొందించానని , అన్నారు. వ్యక్తి సక్రమ జీవన విధానం ,సంతృప్త జీవిత వికాసానికి తాను రూపొందించిన జీవిత సౌరభాలు అనే పుస్తకం ఒక దిక్సూచి లా పనిచేస్తుందని విశ్వసిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. దాదాపుగా సంవత్సరం పాటు అనేక గ్రంథాలను అన్వేషించి ఆణిముత్యాలు లాంటి 75 అంశాలను సేకరించడం జరిగిందని, వాటిని పుస్తక రూపంలో పాఠకులకు అందించాలనే తన జీవితాశయం నెరవేరింది అన్నారు. తాను క్రోడీకరించిన 75 అంశాలతో కూడిన 500 పేజీలతో ముద్రించిన పుస్తకాలను విశాలాంధ్ర పబ్లికేషన్స్ వారు ప్రత్యేక శ్రద్ధతో ,చక్కని ముఖచిత్రంతో తీర్చిదిద్ది రిటైర్డ్ ప్రొఫెసర్ విశాలాంధ్ర ఎడిటర్ గడ్డం కోటేశ్వరరావు చేతుల మీదుగా పుస్తకం ఆవిష్కరించబడటం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తాను సంకలనం చేసిన జీవిత సౌరభాలు అనే పుస్తకం పాఠకులకు ఒక దిక్సూచిగా పనిచేస్తుందనే ప్రగాఢ విశ్వాసం ఆయన వ్యక్తం చేశారు వ్యక్తులలో నైతిక ఆర్థిక సామాజిక స్పృహ కలిగి వారి జీవిత వికాసానికి తన రూపొందిన పుస్తకం దోహదపడుతుందని ఆశిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. 75 ఆణిముత్యాలు లాంటి అంశాలను సేకరించి ఒకచోట క్రోడీకరించేందుకు సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు వెంగయ్య చౌదరి ధన్యవాదాలు తెలిపారు. ఆ సందర్భంగా విశాలాంధ్ర ఎడిటర్ గడ్డం కోటేశ్వరరావు మాట్లాడుతూ 75 ఆణిముత్యాలు లాంటి అంశాలను సేకరించి ఒకచోట క్రోడీకరించటం, ఎంతో కష్టతరసాధ్యమని, అలాంటి గొప్ప కార్యాన్ని నాదెళ్ల వెంగయ్య చౌదరి ఎంతో కృషి, పట్టుదల, ఓర్పు ,అకుంఠిత దీక్షతో 75 ఆణిముత్యాలను సేకరించి పుస్తక రూపంలో పాఠకులకు అందించేందుకు చూపిన ఉత్సాహం, కార్యదీక్ష ,సమాజ శ్రేయస్సు పట్ల ఆయనకున్న గొప్ప సంకల్పం ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. కొమరోలు లోని నాదెళ్ల కుటుంబం అనేక ప్రభుత్వ కార్యాలయాలకు పాఠశాలలకు ఉదారంగా విలువైన స్థలాలను దానంగా ఇచ్చి వాటి అభ్యున్నతికి ఇప్పటికీ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిసి తాను గర్వపడుతున్నానని అన్నారు. చదువుకున్న చదువుకు, సంపాదించిన డబ్బుకు సార్ధకం చేస్తూ సమాజ శ్రేయస్సు కోసం తన వంతుగా కష్టపడేవారు చాలా అరుదుగా కనిపిస్తారని, అలాంటి వారిలో నాదెళ్ల కుటుంబానికి చెందిన వెంగయ్య చౌదరి ఒకరు కావటం గర్వకారణమని పేర్కొన్నారు .తాను సేకరించిన 75 ఆణిముత్యాలు లాంటి అంశాలతో రూపొందించిన పుస్తకాన్ని తమ విషయాలాంధ్ర పబ్లికేషన్స్ లో ముద్రించేందుకు ఉత్సాహం చూపటం ,జీవిత సౌరభాలు అనే పుస్తకాన్ని ఆవిష్కరించే అవకాశం తనకు కలగటం తన అదృష్టంగా భావిస్తున్నానని ఇలాంటి సుఅవకాశాన్ని కల్పించిన వెంగయ్య చౌదరి అభినందనీయులని పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో భాష పటిమగల విద్యావేత్త మార్కాపురం రిటైర్డ్ ఉప విద్యాశాఖ అధికారి వైఏ అమరేశ్వర రావు ,విశాలాంధ్ర పబ్లికేషన్స్ సిబ్బంది తదితరులు పాల్గొని వెంకయ్య చౌదరిని అభినందించారు.

# విద్యుత్ స్తంభం పై నుండి పడి హెల్పర్ మృతి



**బేస్తవారిపేట, పెన్ పవర్ మార్చి6:**

బేస్తవారిపేట మండలం లోని మదన పుల్లలు చెరువు గ్రామంలో విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే మదన పుల్ల చెరువు గ్రామంలోని గ్రామ సచివాలయ విద్యుత్ ఉద్యోగి కింద సహాయకులుగా పనిచేస్తున్న వ్యక్తి విద్యుత్ స్తంభంపై విద్యుత్ లైట్లు ఏర్పాటు చేస్తుండగా విద్యుత్ షాక్ తో స్తంభంపై నుండి క్రిందపడి వెంకటరమణ (23) మృతి చెందాడు.విద్యుత్ స్తంభం పైనుండి కింద పడ్డ వెంకటరమణ తీవ్రంగా గాయపడడంతో వెంకటరమణను స్థానికులు కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు. జేబికె పురం గ్రామానికి చెందిన వెంకటరమణ కొద్ది రోజులుగా ఎంపీ చెరువు గ్రామవిద్యుత్తు లైన్మెన్ రాయుడుకు సహాయకులుగా వెంకటరమణ తో పనులు చేయిస్తున్నట్లు సమాచారం. విద్యుత్ ఘాతకానికి వెంకటరమణ మృతి చెందడంతో మృతుడి తల్లి ఇతని మీదే ఆధారపడి జీవనం సాగిస్తుంది. మృతుడి తండ్రి మతిస్థిమితం లేక వెళ్ళిపోయాడు.ఈ తల్లికి ఇక దిక్కు ఎవరు ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంకటరమణ కుటుంబ సభ్యులు తమ కుమారుడి మృతికి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఏ విషయంపై బేస్తవారిపేట విద్యుత్ ఏఈ సన్యాసిరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగే ర చర్యలు తీసుకుంటామన్నారు. బెస్తవారిపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంకటరమణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు వేస్తారు పేట ఎస్ఐ రవీంద్రారెడ్డి తెలిపారు.

## బీసీలకు పెద్దపీట వేసిన

# ఘనత కూటమి ప్రభుత్వానిదే

**పీసీపల్లి పెన్ పవర్ మార్చి 6**

బీసీలకు పెద్దపీట వేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఒంగోలు పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి కోమటికుంట్ల వీరయ్య అన్నారు. నేడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీసీ వృత్తిదారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్లు బడ్జెట్ కేటాయింపుపై వృత్తి పరికరములు ఏర్పాటు చేయడం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మండలంలోని 93 కులాల వృత్తి దారులందరూ పాల్గొని ఆయా వృత్తికి అవసరమైనా వారి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పూర్తి సబ్సిడీపై పనిముట్లు త్వరలో రాష్ట్ర ప్రభుత్వము ఇవ్వడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీల జీవన ప్రమాణాలు మెరుగు కోసం కృషి చేస్తుందన్నారు . సూపర్ సిక్స్ కార్యక్రమంలో బడుగు బలహీన వర్గాలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, గ్యాస్ సిలిండర్లు, మే నెలలో తల్లికి వందనం, రైతు సోదరులకు 20వేలు ఇచ్చుటకు నిర్ణయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు . అదేవిధంగా బలహీన వర్గాల వారిని వ్యాపార రంగంలో ముందుకు తీసుకొని పోవుటకు సబ్సిడీ లోన్స్ కూడా ఇచ్చి వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరుస్తుంది. వీలైనంతవరకు ప్రతి కుటుంబానికి సబ్సిడీ లోన్లు ఇవ్వాలన్నారు. తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాత బీసీల కోసం పెద్దపీట వేసి రాజకీయంగా ఆర్థికంగా అన్ని విధాలుగా పార్టీలకతీతంగా పనిచేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని కొనియాడారు. ప్రతి బీసీ సోదరుడు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# పొదిలి పోలీస్ స్టేషన్ కు 12 నిఘా నేత్రాలు అందజేసిన సర్పంచ్ సుబ్బారెడ్డి



**పొదిలి, పెన్ పవర్ మార్చి 6**

నేర నియంత్రణకు పోలీసు శాఖకు ఉపయోగపడే 12 సీసీ కెమెరాలను మండలంలోని ఓబులక్కపల్లి గ్రామ సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డి పోలీస్ స్టేషన్ కు అందజేశారు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు నేతృత్వంలో పొదిలి పట్టణంతోపాటు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు పొదిలి పోలీసులు తలపెట్టారు అందులో భాగంగా పోలీసు అధికారులు దాతల సహాయ సహకారాలను కోరారు స్పందించిన ఓబులక్కపల్లి గ్రామ సర్పంచ్ సుబ్బారెడ్డి తన వంతు గా 12 సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ వేమనను గురువారం నాడు కలసి అందజేయడం జరిగింది నేర నియంత్రణకు, పోలీసు విధి నిర్వహణకు సహకరించిన సర్పంచ్ సుబ్బారెడ్డికి ఎస్ ఐ వేమన కృతజ్ఞతలు తెలిపారు.

# సర్పంచ్ సుబ్బారెడ్డికి మెమొంటో అందజేసిన సి ఐ వెంకటేశ్వర్లు

**పొదిలి, పెన్ పవర్ మార్చి 6**

మండలంలోని ఓబులక్కపల్లి గ్రామ సర్పంచ్ ఆవుల వెంకట కృష్ణారెడ్డికి పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు మెమొంటోతో సత్కరించారు పొదిలిలో నూతన హంగులతో, ఆధునిక వసతులతో నిర్మించిన పోలీసు సర్కిల్ కార్యాలయానికి సర్పంచ్ సుబ్బారెడ్డి తన వంతు సాయం అందించారు ఈ సందర్భాన్ని పునస్కరించుకొని గురువారం నాడు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు సర్పంచ్ సుబ్బారెడ్డికి మెమొంటో అందజేసి సత్కరించారు అలాగే పోలీస్ శాఖకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# వైభవముగా ఆలయ విగ్రహ ప్రతిష్ట వేడుకలు

## మొదటిరోజు పూజా కార్యక్రమం ప్రారంభం -పూజా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 6**

చంద్రశేఖరపురం మండలం శీలంవారిపల్లి గ్రామంలో నూతనముగా నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట వేడుకలు రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు ఆధ్వర్యంలో నిర్వహకులు ఘనముగా నిర్వహించారు ప్రతిష్ట వేడుకలలో భాగంగా ఈరోజు గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మంగళ వాయిద్యాలతో మేళతాళాలతో వేద పండితుల మంత్రోచ్చరణతో భగవత్ ప్రార్థన విష్వక్సేన పూజ పుణ్యాహవచనం రక్షాబంధనం ఆచార్య యజమాని దీక్షాస్వీకరణం అజస్ర దీపారాధనం మృత్సంగ్రహణం మేదినీపూజ అంకురారోపణం నివేదన మారుతి తీర్థప్రసాద వినియోగము పూజా వైభవంగా నిర్వహించారు వేద పండితులు అర్చకులు భక్తులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం నిర్వహకులు మాట్లాడుతూ పిడుగు గోపయ్య 125 సంవత్సరాల క్రితం శీలంవారిపల్లి గ్రామంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నిర్మించబడినదని క్రమేపి ఆలయం శిథిలావస్థకు చేరడంతో స్వామివారి స్వప్న సాక్షాత్కారము వలన జీర్ణోద్ధారణలో భాగముగా నూతనముగా స్వామి వారి దేవాలయమును శ్రీమన్నారాయణ కృపాకటాక్ష వీక్షణాలతో మరియు గ్రామస్తుల సహాయ సహకారంతో శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయమును నూతనముగా నిర్మించి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు 9వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు నూతన ఆలయ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా ఈరోజు పూజా కార్యక్రమంలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దొనకొండ ఎస్సై ను కలిసిన జిల్లా ఎమ్మార్పీఎస్ కోశాధికారి మేకల మోహన్ మాదిగ




**దొనకొండ మార్చి 06 పెన్ పవర్**

మండల కేంద్రంలో దొనకొండ మండల నూతన ఎస్ ఐ టి.త్యాగరాజు ను జిల్లా ఎమ్మార్పీఎస్ కోశాధికారి మేకల యోహాను మాదిగ శాలువా పూలమాలలతో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మండలంలోని శాంతిభద్రత నెలకొల్పాలనీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు నూనె డేవిడ్సన్ లైఫ్ స్టాక్ దొనకొండ మండల అధ్యక్షులు మణీందర్ దేవ్ దర్శి నియోజకవర్గ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు గార్లపాటి రెక్స్ బాబు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ఎగ్గొని చిన్నయ్య గుడిమెట్ల బాబు శ్రీరాం లక్ష్మయ్య దర్శి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు టిడిపి మురికిపూడి భూషణం తదితరులు పాల్గొన్నారు.

# జొన్న రైతులకు శిక్షణా కార్యక్రమం

## ఆహార మరియు పోషక భద్రత పథకం




**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 6**

చంద్రశేఖరపురం మండలంలోని అరివేముల గ్రామంలో ఆహార మరియు పోషక భద్రత పథకంలో భాగంగా సామూహిక ప్రదర్శన క్షేత్రంలలో జొన్న వేసినటువంటి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు (రె ) కనిగిరి ఎగ్గోని వెంకటరమణ మాట్లాడుతూ ఎఫ్ యన్ స్ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం పంటలలో ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచడంతోపాటు నేల యొక్క సారవంత అని కూడా పెంచడం అని తెలిపారు, ఈ పథకంలో 50 శాతం రాయితీపై పురుగు మందులు మరియు జీవ శిలీంద్ర నాశని కూడా రైతులకు ఇవ్వడం జరిగింది అని తెలిపారు, జొన్న పంటలలో తీసుకోవలసినటువంటి సమగ్ర యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి పావలి శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీకాంత్ గ్రామంలోని రైతులు పాల్గొన్నారు

# గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం

## మండల తాసిల్దార్ కు వినతి పత్రము సమర్పించి యున్నారు




**దొనకొండ మార్చి 06 పెన్ పవర్**

మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రీ-సర్వే ప్రాజెక్ట్ లో భాగముగా గ్రామ సర్వేయర్లు పూర్తిగా ఒత్తిడికి లోనవుతున్నారని మరియు అనారోగ్యాలకు గురి అవుచున్నారని కావున ఈ క్రింది సమస్యలను పరిష్కరించవలసినదిగా ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం, దొనకొండ మండలము వినతి పత్రము సమర్పించియున్నారు.

1 ప్రభుత్వం నిర్దేశించిన కాలపరిమితి 4 నెలలు ప్రకారం రీ సర్వే చేయుటకు అవకాశము కల్పించగలరని కోరుకుంటున్నాము.

2 విస్తీర్ణము ఆధారముగా కాల పరిమితిని పెంచి వెసులుబాటు కల్పించ గలరని కోరుకుంటున్నాము.

3 ఆఫీసు యెక్క పని వేళలలో మాత్రమే పని చేసే విదముగా వెసులుబాటు కల్పించ గలరని కోరుకుంటున్నాము. సెలవు దినములలో రీ సర్వే పని చెప్పకుండా తగు ఆదేశాలు జారీ చేయగలరని కోరుకుంటున్నాము.

4 శ్రీయుత సి సి ఎల్ ఏ వారి ఆదేశాల ప్రకారం రీ సర్వే లో ఉన్న విలేజ్ సర్వేయర్లకు పెన్షన్ మినహా ఎటువంటి ఇతర పనులు కేటాయించకుండా తగు ఆదేశాలు జారీ చేయగలరని కోరుకుంటున్నాము.

5 రీ సర్వే లో ఎవరి లాగిన్ వాళ్ళు మాత్రమే చేసే విదముగా తగు ఆదేశాలు జారీ చేయగలరని కోరుకుంటున్నాము.

6 విలేజ్ సర్వేయర్లు పని విలేజ్ సర్వేయర్లు, విలేజ్ రెవిన్యూ ఆఫీసరు పని విలేజ్ రెవిన్యూ ఆఫీసరు చేసే విదముగా తగు ఆదేశములు జారీ చేయగలరని కోరుకుంటున్నాము.

7 రీ సర్వే విధులు నిర్వహిస్తున్న గ్రామ సర్వేయర్ లకు బయోమెట్రిక్ అదర్స్ ఆప్షన్ సదుపాయం కల్పించ గలరని కోరుకుంటున్నాము.

8 డేటా ప్రాసెసింగ్ సెంటర్ డి పి సి డివిజన్ స్తాయిలో ఏర్పాటుచేయగలరని కోరుకుంటున్నాము.

9 రీ సర్వే టీములను గ్రౌండ్ వ్యాలిడేషన్ జీ వి పూర్తి అయ్యేవరకు అవే టీములను కొనసాగించే విధం గా అవకాశం కల్పించగలరని కోరుకుంటున్నాము.

10 రీ సర్వే పూర్తైన ఫిస్ -2 మరియు ఫేస్ -3 గ్రామాలలో పెండింగ్ లో ఉన్న టి ఏ /డి ఎ బిల్లులను విడుదల చేయవలసినదిగా కోరుకుంటున్నాము.

# సమానత్వం సమాజాభివృద్ధి, సమాన వేతనం




**పొన్నలూరు పెన్ పవర్ మార్చ్ 6**

మండలం లోని చెన్నిపాడు గ్రామంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ( సిఐటియు ) జిల్లా అధ్యక్షురాలు వై సత్యవతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 115 సంవత్సరాల క్రితం శ్రామిక మహిళా కార్మిక వర్గం పోరాడి తమ హక్కులు సాధించుకున్న రోజున అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రస్తుతం సమాజంలో స్త్రీల అభివృద్ధికి అవరోధంగా మారిందని అన్నారు. బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, ప్రేమించిని యువతిపై పైశాచిక యాసిడ్ దాడులు, బూజు పట్టిన పితృస్వామ్య భావజాల బంధనాలను చేదించుకుంటూ నేటి మహిళలు ముందడుగు వేయాలని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమ లో కొండేపి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ఎం పోలమ్మ, హై స్కూల్ హెడ్మాస్టర్ వి వేణుగోపాల్, వ్యాయామాపాధ్యాయురాలు రత్తమ్మ, బ్రహ్మయ్య ఉపాధ్యాయులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడి సాధించాలి

## సహాయ వ్యవసాయ సంచాలకులు ఎగ్గొని వెంకటరమణ



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 6**

వరి లో సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను పాటిస్తూ సాగు చేయడం వలన తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం పొందవచ్చునని సహాయ వ్యవసాయ సంచాలకులు కనిగిరి ఎగ్గోని వెంకటరమణ తెలిపారు, చంద్రశేఖరపురం మండలంలోని రేగుల చిలక గ్రామంలో మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యాప్- పొలంబడి కార్యక్రమమునకు కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరమణ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఏడీఏ వెంకటరమణ మాట్లాడుతూ గ్యాప్ పొలంబడిలో భాగంగా వరిలో సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను అనుసరిస్తూ సాగు చేయడం వలన రైతులకు ఖర్చు తగ్గి నికర ఆదాయం మిగులుతుందని తెలిపారు పురుగు నష్ట పరిమితి మించినప్పుడు మాత్రమే సూచించిన పురుగు మందులను సూచించిన మోతాదులో పిచికారి చేయడం వలన ధాన్యంలో పురుగుమందు అవశేషాలు లేకపోవడం వలన రైతులకు స్కోప్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ సర్టిఫికెట్ వలన అంతర్జాతీయ మార్కెట్లో మద్దతు ధర కంటే ఎక్కువ కు ధాన్యాన్ని అమ్ముకోవచ్చని తెలియజేశారు అనంతరం కాండం తులసి పురుగు జీవిత చక్రాన్ని, వివిధ దశలలో నష్టపరచు విధానాన్ని మరియు పాటించవలసినటువంటి సమగ్ర సస్యరక్షణ పద్ధతులను గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది, అనంతరం గ్రూపుగా ఏర్పడినటువంటి రైతులు వరి పొలంలోకి వెళ్లి పంటను పరిశీలించి వారు గమనించినటువంటి అంశాలను మరలా సమావేశంలో చర్చించుకోవడం జరిగింది, మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ మాట్లాడుతూ వరి పంటలో మిత్ర పురుగులు మరియు శత్రు పురుగులను గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది, సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించడం జరిగింది, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి శైలజ మాట్లాడుతూ రైతులు పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు తీసుకోవలసినటువంటి జాగ్రత్తలను గురించి వివరించడం జరిగింది, అలాగే పురుగు మందులు పిచికారి చేసిన తరువాత ఇంటికి వచ్చిన వెంటనే చేతులు కాళ్లు శుభ్రంగా కడుక్కొని స్నానం చేసిన తరువాత మాత్రమే ఇంటిలోకి వెళ్లడం గాని భోజనం చేయడం గాని చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పావలి శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు వెండిదండి చిరంజీవి రెడ్డి మరియు పొలంబడి రైతులు పాల్గొన్నారు.



# మండుతున్న ఎండలు మడిపోతున్న ప్రయాణికులు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 6:**

బాపట్ల పట్టణానికి మణిహారం పట్టణంలోని పాత బస్టాండ్ ప్రయాణికులకు ఏ ఊరు వెళ్లాలన్న అది పాత బస్టాండ్ నుండే మొదలవుతుంది. ఒక్కపుడు ఈ ప్రాంగణం ప్రయాణీకులకు ఎంతో ఆసరాగా ఎండకు వానకు అలసట తీరే ప్రాంతంగా ఉండేది. అయితే రోడ్ల విస్తరణ దృష్ట్యా ఆప్రాంతం కాస్త బస్సులు నిలిపేందుకు మాత్రమే సరిపోతుంది. ప్రయాణీకులకు మాత్రం కష్టాల ఉబిగా మారింది మార్చి నెల మొదలులోనే ఎండలు మండిపోతున్నాయి, ప్రయాణికులు (వృద్దులు, వికలాంగులు, బాలింతలు సైతం ఎండలో ఎండుటకుల వలె నిస్సహాయులుగా నిలుచుంటున్నారు. వారికి నిడగా చాలి చాలని రేకుల షెడ్డు కనీసం ప్రయాణికులకు మంచినీరు కుడా కరువుగా ఉందని ప్రయాణికులు చెప్పుకుంటున్నారు. రానున్న వేసవి ని, ఇంకా పెరగబోయో మండే ఎండలను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు ప్రయాణికులకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తారని ప్రయాణికులు కోరుతున్నారు.



# రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పి.సి.సి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆమోదంతో మండల మరియు పట్టణ పార్టీ అధ్యక్షుల వివరాలు



**దర్శి మార్చి 06 పెన్ పవర్ :**

మండల కేంద్రంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి పి సి సి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆమోదంతో మండల మరియు పట్టణ పార్టీ అధ్యక్షుల వివరాలను డిసిసి అధ్యక్షులు షేక్ సైదా ఈ రోజు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విడుదల చేసారు. ఈ జాబితాలో దర్శి నియోజకవర్గంలోని మండల మరియు పట్టణ అధ్యక్షుల వివరాలు:

1. దర్శి టౌన్ - సిరిమల్లె పొలేష్
2. దర్శి రూరల్ - కరిపిరెడ్డి శ్రీరామిరెడ్డి3. ముండ్లమూరు - మారం కోటిరెడ్డి
4. తాళ్లూరు - కూకట్ల వీరబ్రహ్మం
5. దొనకొండ - రామిరెడ్డి శివారెడ్డి
6. కురిచేడు - షేక్ చిన్న మేరావాలి

ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కైపు వెంకటకృష్ణా రెడ్డి నూతనంగా నియమింపబడిన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అని నాయకులను కోరారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ పందిళ్లపల్లి కరపత్రాలు పంపిణీ





**వేటపాలెం , పెన్ పవర్, మార్ 06**

స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పంచాయతీ సెక్రటరీ తాటి మాల్యాద్రి రావు తెలిపారు. పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం గురువారం వేటపాలెం మండలం పందిళ్ళపల్లి పంచాయతీ పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు చెత్తను రోడ్లపై మురుగు కాలువలలో వేసే అలవాటును మానుకోవాలని హితవు పలికారు. పందిళ్ళపల్లి పాతూరు పోలేరమ్మ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా స్వచ్ఛ పందిళ్ళపల్లి గ్రామంగా తీర్చిదిద్దటానికి సేవా దృక్పథంతో కరపత్రాలను స్పాన్సర్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు కుళ్లిపోయే స్వభావం కలిగిన వాటిని తడి చెత్త అని ఎప్పటికీ కుళ్ళిపోని వాటిని పొడి చెత్త అని వివరించారు ఈ తడి పొడి చెత్త లను ప్రతిరోజు వచ్చే హరిత రాయబారులకు విడివిడిగా అందజేయాలని సూచించారు ఈ చెత్తను ఎస్ డబ్ల్యూయుపిసి షెడ్డు కు తరలించి అక్కడ వర్మీ కంపోస్ట్ తయారు చేయబడుతుందని తద్వారా పంచాయతీ ఆదాయం పెంపొందించుకోవచ్చునని చెప్పారు ఈ కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ చెన్నయ్య వెల్ఫేర్ అసిస్టెంట్ పూర్ణచంద్రరావు డిజిటల్ అసిస్టెంట్ రాజశేఖర్ హార్టికల్చర్ అసిస్టెంట్ రాజేష్ వెటర్నరీ అసిస్టెంట్ తిరుపతమ్మ మహిళా పోలీస్ నీలిమ ఏఎన్ఎం శ్రీలక్ష్మి ఇంజనీరింగ్ అసిస్టెంట్ హబీబ్ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆఫీసు శంకుస్థాపన చేసిన రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు







**వేటపాలెం, పెన్ పవర్, మార్చి 06**

వేటపాలెం బైపాస్ జంక్షన్ లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం వెనుక చీరాల నియోజకవర్గ జనసేన పార్టీ ఆఫీస్ భూమి పూజ కార్యక్రమాన్ని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు నిర్వహించారు ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ బాపట్ల పార్లమెంట్ ఇంచార్జ్ వడ్డాణం మార్కండేయులు , రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, ఒంగోలు జనసేన పార్టీ కార్పొరేటర్ మునగ రమేష్,బాపట్ల పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జిలు, పర్చూరు పెదపూడి విజయ్ కుమార్ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, సంతనూతలపాడు కందుకూరి బాబు , బాపట్ల శివన్నారాయణ , రేపల్లె భాస్కర రావు , వేమూరు ఇక్కుర్తి శ్రీనివాసరావు, చీరాల గూడూరు శివరాం ప్రసాద్, జనసేన పార్టీ వేటపాలెం మండల అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు, హనుమకొండ కిషోర్, ఆమంచి రాజేంద్ర, కొండపల్లి వెంకటేశ్వర్లు, లక్కాకుల నాగేశ్వరరావు, సోమిశెట్టి కిరణ్, పాలవలస శ్రీనివాస్, తోట కోటేశ్వరి, వీరమ్మ, జ్యోతి, భారీ సంఖ్యలో వీర మహిళలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్







**వేటపాలెం, పెన్ పవర్, మార్చ్ 06**

వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో బండ్ల బాపనయ్య హిందూ జూనియర్ కళాశాలలను గురువారం బాపట్ల అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ స్వయంగా తనిఖీ చేసి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసినారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే విధంగా అధికారులు పటిష్ట మైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలు రాసేందుకు వచ్చే విద్యార్థులు పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వహించడానికి వచ్చే సిబ్బందిని తప్ప ఇతరులను అనుమతించ వద్దని అధికారులకు తెలిపారు. ఎవరైనా పరీక్షా కేంద్రాల వద్ద అనుమనాస్పదంగా సంచరిస్తూ వుంటే వెంటనే వారిని విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కళాశాలల చుట్టుపక్కల ప్రాంతాలలో తరచూ తనిఖీ చేస్తూ ఉండాలని అధికారులకు సూచించారు. పరీక్ష ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు తగిన ముందస్తు భద్రత చర్యలు తీసుకున్నామన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తున్నామన్నారు. ఏ విధమైన మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. పరీక్షలు ప్రారంభమైనప్పటి నుండి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రాల దగ్గరలో ఉన్న ఇంటర్నెట్ సెంటర్లను, జిరాక్స్ దుకాణాలను తెరవరాదని నిర్వహకులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద చుట్టుపక్కల ఎవరు వేచి ఉండవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తో పాటు వేటపాలెం ఎస్సై మీసాల వెంకటేశ్వర్లు ఇతర అధికారులు సిబ్బంది ఉన్నారు.

### దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో

# రాష్ట్రస్థాయి వేస్ట్ పిక్కర్స్ సమ్మేళనం






**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 6:**

వేస్ట్ పిక్కర్లు సమాజంలో పేరుకుపోతున్న వ్యర్థాలను సేకరించి జీవనం సాగించడమే కాక పర్యావరణానికి ఎంతో మేలు చేస్తున్నారని ఐఏఎస్ అధికారి గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. గుంటూరు గోరంట్ల డిబిఆర్సి కార్యాలయం నందు డిబిఆర్సి డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన వేస్ట్ పిక్కర్ల రాష్ట్ర సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నిర్లక్ష్యానికి గురవుతున్న వేస్ట్ పిక్కర్ల అభివృద్ధి కొరకు దళిత బహుజన రిసోర్సెంటర్ పనిచేయడం అభినందనియమని అన్నారు. తనవంతు బాధ్యతగా ఆసక్తి ఉండి సిద్ధపడి ముందుకు వచ్చిన వారికి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వ్యర్థాల పరికరాలను సేకరించే పనిలో వేస్ట్ ఫెలో భాగస్వామ్యం చేసి ప్రతిరోజు వేతనం అందజేస్తామని తెలిపారు. భవిష్యత్తులో వారికి ఇండ్ల స్థలాలు ఇతర సంక్షేమ పథకాలలో భాగస్వామ్యం చేస్తామని హామీ ఇచ్చారు. మెప్మా గుంటూరు ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలందరూ డ్వాక్రా గ్రూపులలో చేరి లోనూలు పొంది మెరుగైన ఆదాయాన్ని పొందే విధంగా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. పురుషులను సైతం గ్రూపులుగా ఏర్పాటు చేసి లోన్లు అందజేస్తామని అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లాడి దేవకుమార్ మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్లు సంక్షేమ పథకాలకు,అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని, వారిని ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం అయ్యేవిధంగా డిబిఆర్సి కృషి చేస్తుందని వారికి అరుగైన ఆదాయం వచ్చేందుకు ఇప్పటికే రాష్ట్రంలో 700 మందికి బల్ల రిక్షాలు పంపిణీ చేయడం జరిగిందని, వేస్ట్ పిక్కర్స్ పిల్లల చదువులు పైన ప్రత్యేక శ్రద్ధ వహించి వారు నివసించే ప్రాంతాలలో 150 కి పైగా ట్యూషన్ సెంటర్లు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం..

*జిల్లా అధ్యక్షులుగా చీరాల కు చెందిన గుమ్మడి సూర్య ప్రకాష్,సహాయ కార్యదర్శిగా గుడిమెట్టి అశోక్ కుమార్ ఎంపిక. న్యాయ పరమైన దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి..*





**చీరాల , పెన్ పవర్, మార్చ్ 06**

దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని ఎస్సీ,ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొత్తపల్లి రమేష్ అన్నారు. బాపట్ల జిల్లా ఎస్సీ ఎస్టీ జర్నలిస్టు అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుని బాపట్ల జిల్లా కలెక్టర్ జె వేంకట మురళీని మర్యాద పూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పత్రిక రంగంలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ ల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చెయ్యాలని,వృత్తిపరంగా దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి పరిష్కరించాలని అన్నారు. ఎస్సి ఎస్టీ జర్నలిస్టులను ఐక్య పరచి అసోసియేషన్ బలోపేతానికి కృషి చెయ్యాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జె వేంకట మురళీ చేతుల మీదుగా ఎస్సి ఎస్టీ జర్నలిస్టుల క్యాలెండర్లు ఆవిష్కరించారు.

**ఎంపికైన జర్నలిస్టులు..**

బాపట్ల జిల్లా ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా చీరాల విశాలాంధ్ర ఇన్చార్జి గుమ్మడి సూర్యప్రకాష్ ఎంపికవ్వగా ,ప్రధాన కార్యదర్శిగా రేపల్లెకు చెందిన గూడూరు రమేష్ బాబు, గౌరవ అధ్యక్షులుగా బొడ్డు మణి వరకుమార్ ఉపాధ్యక్షులుగా కర్ర జయరాం, సహాయ కార్యదర్శిగా వేటపాలెం విశాలాంధ్ర మండల రిపోర్టర్ గుడిమెట్టి అశోక్ కుమార్ లు ఎంపికయ్యారు. నూతన కమిటీని జిల్లా కలెక్టర్ వేంకట మురళీ అభినందించారు ...

## సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించండి

రెవిన్యూ ఆఫీసర్ పి. సుబ్బారావు

బకాయిలు చెల్లించని ఇంటి యజమానులకు రెవిన్యూ రికవరీ చట్టం ప్రకారం తగిన చర్యలు.








**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 6**

ఇటీవల మున్సిపల్ ఆర్డీ హరికృష్ణ స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన పన్నుల వసూళ్లు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.మార్చి 31వ తేదీలోగా 100 శాతం పన్నులు వసూలు చేయాలనీ ఇచ్చిన ఆదేశాల మేరకు, మునిసిపల్ కమిషనర్ శ్రీ హరి బాబు పర్యవేక్షణలో పన్ను వసూళ్లకు సంబంధించిన అన్ని చర్యలు తీసుకుంటున్నామని రెవిన్యూ ఆఫీసర్ పి. సుబ్బారావు పేర్కొన్నారు.పట్టణం లోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ సుబ్బారావు మరియు రెవెన్యూ ఆఫీసర్లు గిరి , అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లించవలసిన పాత బకాయిను, చెల్లింపు దారులు చెక్కు రూపంలో కార్యాలయంలో వారికి అందజేయడం జరిగినది. ఈ చెక్కు విలువ సుమారు ఒక లక్ష 19 వేల రూపాయలు నేడు మున్సిపల్ ఖజానా కు పన్నుల రూపంలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ ఆఫీసర్ సుబ్బారావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కమిషనర్ సూచనలతో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న పన్ను బకాయి వసూళ్ల కోసం ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పట్టణ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో మొబైల్ వాహనం ద్వారా పన్నులు చెల్లించాలని ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ సకాలంలో ఇంటి పన్ను ,వ్యాపార పన్నులు నీటి పన్నులు చెల్లించి చిలకలూరిపేట పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. పట్టణంలోని ప్రతిరోజు ఇంటింటికి తిరుగుతూ మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారని పట్టణ ప్రజలు వారికి సహకరించాలని కోరారు.

**లీగల్ నోటీసులు తో చలనం...**ఇంటి పన్ను బకాయిలు చెల్లించని వారికి నోటీసులు ఇచ్చి పన్నులు వసూలు చేయడం జరుగుతుందని రెవిన్యూ ఇన్స్పెక్టర్స్ మరియు టాక్స్ రికవరీ టీమ్ ప్రధాన బాధ్యతగా నిర్వహిస్తున్నారని, నీటి పన్ను, ఇంటి పన్ను, మరియు ఖాళీ స్థలం పన్ను వంటి బకాయిలు చెల్లించని ఇంటి యజమానులకు రెవిన్యూ రికవరీ చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టంగా పేర్కొంటూ,ఫిబ్రవరి నెల నుంచే నోటీసులు జారీ చేశామన్నారు, పన్నుల వసూళ్లు సమర్థవంతంగా జరిగితే, పట్టణ పాలనకు అవసరమైన నిధులు సమకూరుతాయి. ఇది రహదారులు, పారిశుధ్యం, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఉపయోగపడుతుంది. అందుకే ప్రజలు తమ పన్నులను సకాలంలో చెల్లించి, పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.దీర్ఘ కలికంగా పన్నులు బకాయిలు ఉన్న వారికి లీగల్ నోటీసులు ఇవ్వడం జరిగిందని ,లీగల్ నోటీసులు అందుకున్న దీర్ఘ కాలిక బకాయి దారుల్లో కొంత మేర చలనం వస్తుందని పన్నులు చెల్లించేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. మార్చి 31వ తేదీ నాటికి 100 శాతం పన్నుల వసూళ్లు లక్ష్యంగా ప్రణాళిక ప్రకారం విధులు నిర్వహిస్తున్నమని వారు తెలిపారు మొండి బకాయి దారులు పన్నులు చెల్లించని ఎడల జప్తుకు కూడా వెనకాడబామని కావున బకాయి దారులు పన్నులు వెంటనే చెల్లించి తగు రసీదులు తీసుకోవాలని వారు కోరారు.

# వైసీపీప్రభుత్వం వరి రైతుల్ని నిలువునా ముంచేసి, దళారులు, వ్యాపారులను బాగుచేసింది

**అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్ర రైతాంగ సమస్యలు..**
**వారికి అందించాల్సిన సాయాన్ని సభ దృష్టికి తీసుకొచ్చిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**
**వైసీపీప్రభుత్వంలో ధాన్యం సొమ్ముకోసం రైతులు ఆర్బీకేల చుట్టూ కాళ్లరిగేలా తిరిగారు. : ప్రత్తిపాటి.**
**జగన్ ప్రభుత్వం బకాయిపెట్టిన రూ.1674కోట్ల ధాన్యం బకాయిని కూటమిప్రభుత్వం చెల్లించింది. : పుల్లారావు**
**కూటమిప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించి వరి మద్ధతు పెంపుతో పాటు, దేశవ్యాప్తంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలుపై కేంద్రంతో సంప్రదింపులు జరపాలి : పుల్లారావు**

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 6:**



గత ప్రభుత్వం వరిరైతుల్ని నిలువునా దోచేసిందని, పండించిన ధాన్యం అమ్ముకోవడానికి, కొనుగోలు సొమ్ము కోసం, రైతులు కాళ్లు అరిగేలా రైతుభరోసా కేంద్రాల చుట్టూ తిరిగి పెద్దఎత్తున నష్టపోయారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ధాన్యం కొనుగోళ్ల పేరుతో గత ప్రభుత్వం వరి రైతుల్ని దోచేసిన వైనాన్ని, రాష్ట్ర రైతాంగ సమస్యల్ని మాజీమంత్రి ప్రత్తిపాటి సభ సాక్షిగా ప్రజలకు తెలియచేశారు. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ.1674కోట్ల ధాన్యం బకాయిని కూటమిప్రభుత్వం చెల్లించింది. వైసీపీ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల పేరుతో వరి రైతుల్ని నిలువు దోపిడీ చేసిందని, ధాన్యానికి మద్ధతు ధర ప్రకటించలేదని, రైతులు పోరాటంచేసినా జగన్ ప్రభుత్వం వారిని పట్టించుకోలేదన్నారు. ఆఖరికి ధాన్యం నిల్వకు అవసరమైన గోనెసంచులు (గోతాలు) కూడా ఇవ్వలేకపోయిందన్నారు. గత ప్రభుత్వంలో దళారుల జోక్యం అధికమై రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వైసీపీప్రభుత్వం 84,724 మంది వరి రైతులకు రూ.1674కోట్లు బకాయి పెట్టిందని, ఆ సొమ్మును కూటమిప్రభుత్వం ఈ 9 నెలల్లో రైతులకు చెల్లించిందన్నారు. రైతులపై ఏమాత్రం కనికరం, దయలేకుండా వైసీపీప్రభుత్వం నిర్ధాక్షణ్యంగా ప్రవర్తించిందన్నారు.

**కూటమిప్రభుత్వంలో 48 గంటల్లోనే ధాన్యం సొమ్ము రైతులకు అందుతోంది...**

2014-19లో తాను వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు కేవలం 48 గంటల్లోనే రైతులకు ధాన్యం కొనుగోళ్ల సొమ్ము చెల్లించడం జరిగిందన్న మాజీమంత్రి, మరలా ఇప్పుడు అదే విధానాన్ని కూటమిప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. ధాన్యం లభ్యత ఆధారంగా కూటమిప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి తీసుకొచ్చి, దళారుల జోక్యాన్ని, వ్యాపారుల మోసాలను కట్టడి చేసిందన్నారు. ధాన్యం నిల్వకు అవసరమైన గోడౌన్లను కూడా చంద్రబాబు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. రైతుల క్షేమం.. వారి కష్టం గురించి ఆలోచించే నాయకుడు, ప్రభుత్వం అధికారంలో ఉండబట్టే వారి కష్టానికి తగిన న్యాయం జరుగుతోందన్నారు. రాష్ట్ర రైతాంగానికి రాయితీపై అందించే వ్యవసాయ పరికరాలు, యంత్రాల పంపిణీపై కూటమిప్రభుత్వం వెంటనే దృష్టి పెట్టాలని పుల్లారావు కోరారు.

**వరి మద్ధతు ధర పెంపుపై ప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించాలి...**
**స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలుకు కేంద్రం చొరవ చూపాలి...**

ధాన్యం రైతులకు ఇస్తున్న ప్రస్తుత మద్ధతు ధర సరిపోవడం లేదని, కేంద్రప్రభుత్వంతో సంప్రదించి, ధాన్యం గిట్టుబాటు ధర పెంచేలా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి సభ దృష్టికి తీసుకొచ్చారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారని, దేశవ్యాప్తంగా సిఫార్సుల అమలు దిశగా కూడా కేంద్రాన్ని ఒప్పించాలన్నారు. ఎన్నో వ్యయప్రయాసలు, ప్రకృతి విపత్తుల్ని తట్టుకొని వరి రైతులు ధాన్యం పండిస్తున్నారనే వాస్తవాన్ని అందరం గుర్తించాలన్న ఆయన, రైతు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందనే నిజానికి కూటమిప్రభుత్వం కట్టుబడి ఉండటం సంతోషకరమన్నారు. పంటలసాగు, మద్ధతుధర విషయంలో రైతులు సంతోషంగా లేరని, గత ప్రభుత్వ దోపిడీ విధానాలు, నిర్లక్ష్యంతో దారుణంగా నష్టపోయిన రాష్ట్ర రైతాంగానికి మరింత చేయూతనిచ్చి, న్యాయం చేయాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపైనే ఉందని పుల్లారావు అభిప్రాయపడ్డారు.

# పెన్ పవర్
## గుంటూరు । బాపట్ల । పల్నాడు

# లేబర్ సెస్ వసూళ్ళ పై కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి6:**

ప్రభుత్వ మరియు ప్రైవేటు భవన నిర్మాణ దారుల నుండి 1% లేబర్ సెస్ వసూలు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ జిల్లా కార్మికుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం 1996 ప్రకారం 1% లేబర్ సెస్ వసూలు చేయాలని ఆయన అన్నారు. వసూలు చేయబడిన సెస్ ను కార్మిక శాఖకు చలానా రూపంలో అందజేయాలన్నారు. సెస్ వసూలు చేసినా కార్మిక శాఖకు అందటం లేదని ఆయన తెలిపారు. 2 జూన్ 2014 నుండి మంజూరు చేయబడిన పనులకు సంబంధించి నివేదిక తయారు చేసి కార్మిక శాఖకు అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్మిక సెస్ ను 10 లక్షలకు మించి నిర్మించే ప్రైవేట్ భవనాలకు, ప్రభుత్వం నిర్మించే ప్రతి భవనానికి అమలు చేయాలని అధికారులకు ఆయన సూచించారు. జిల్లా పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు పనులను మంజూరు చేసినప్పుడు వాటిని కార్మిక శాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. పంచాయతీలలో భవన నిర్మాణాలకు సెస్ వసూలు చేయడం లేదని వాటిని జిల్లా పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని ఆయన అన్నారు. ఈ విధంగా వసూలు చేసిన సెస్ ను వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కేటాయించబడుతుందని ఆయన తెలిపారు. ఈ చట్టం భవన నిర్మాణాలకు మాత్రమే వర్తిస్తుందని ఆయన అన్నారు. కాంట్రాక్టర్లకు నగదు చెల్లించేటప్పుడు 1% సెస్ జమ చేసుకొని మిగిలిన మొత్తం చెల్లించాలని ఆయన తెలిపారు. ఈ విధంగా వసూలు చేయబడిన సెస్ మొత్తమును ఎప్పటికప్పుడు చలానా ద్వారా కార్మిక శాఖకు జమ చేయాలని ఆయన తెలిపారు. ఎవరు కూడా ఈ చట్టమును విస్మరించకుండా 100% వసూలు చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. వివిధ రంగాలలో పనిచేసే కార్మికుల పేర్లను ఈశ్రం పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ విధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం వలన కార్మికుల యొక్క సంక్షేమానికి లబ్ధి చేకూరే విధంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివప్రసాద్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు, ఎడి మైన్స్ రాజేష్, వ్యవసాయ మార్కెటింగ్ మేనేజర్ రమేష్, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని ప్రారంభించిన అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్

## సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకం: అడిషనల్ ఎస్పీ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 6:**

విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించిన అడిషనల్ ఎస్పీ భద్రత చర్యలలో పోలీస్ శాఖ వినియోగించు పరికరాలు, ఆయుధాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించిన అడిషనల్ ఎస్పీ సమాజ అభివృద్ధిలో మహిళా పాత్ర అత్యంత కీలకమైనదని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ ఆదేశాలతో జిల్లా పోలీస్ అధికారులు గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మహిళా పోలీస్ అధికారులు, విధ్యార్ధినిలతో కలిసి అడిషనల్ ఎస్పీ రిబ్బన్ కత్తిరించి "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వయంగా డ్రోన్ ఎగురవేసి డ్రోన్ పనిచేసే విధానం, పోలీస్ శాఖకు ఏవిధంగా ఉపయోగపడుతుంది అనువిషయాల గురించి విద్యార్థులకు వివరించారు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ పాఠశాలల, కళాశాలల నుండి విచ్చేసిన విద్యార్థినులతో అడిషనల్ ఎస్పీ ఇతర పోలీసు అధికారులు మమేకమై మహిళలకు రక్షణ, భద్రత కల్పించేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు, అత్యవసర పరిస్థితులలో సంప్రదించవలసిన బాలబాలికలకు సంబంధించిన సమస్యలకు చైల్డ్ హెల్ప్ లైన్:1098, మహిళలకు సంబందించిన సమస్యలకు ఉమెన్ హెల్ప్ లైన్: 181, పోలీస్ శాఖను సంప్రదించేందుకు పోలీస్ హెల్ప్ లైన్:112, సైబర్ నేరాలకు గురైతే సంప్రదించవలసిన సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్: 1930 ల గురించి, విధి నిర్వహణలో పోలీసులు వినియోగిస్తున్న వివిధ రకాల ఆయుధాలు, తుపాకులు, బాంబ్ డిస్పోజల్స్ పరికరాలు, పోలీసు డాగ్స్, డ్రోన్స్, సాంకేతికత, బాడీ వోర్న్ కెమెరాలు, కమ్యూనికేషన్ విభాగాల్లో వినియోగిస్తున్న ఇక్విప్మెంట్ గురించి, నేర స్థల పరిశీలనలో క్లూస్ టీం ఆధారాలు, ఫింగర్ ప్రింట్స్ సేకరించడాన్ని వివరించారు. పోలీసుశాఖ పట్ల ఆసక్తిని విద్యార్థినుల్లో పెంచేందుకు గాను మహిళా సబ్ న్స్పెక్టరు పోలీసు యూనిఫామ్స్ కటౌట్ ను ఏర్పాటు చేసి, బాలికలు కటౌట్స్ వద్ద నిలబడి, ఫోటోలు, తీసుకొనే విధంగా ఏర్పాటు చేసి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు.

ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా మహిళా సాధికారత వారోత్సవాలను మార్చి 1 నుండి నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచనలతో విద్యార్థినులకు మహిళల భద్రత పట్ల, పోలీసు విధుల పట్ల అవగాహన కల్పించేందుకు బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. బాపట్ల పట్టణంలోని వివిధ పాఠశాలల, కళాశాలలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని వీక్షించారన్నారు. మహిళల భద్రత, రక్షణ, సమానత్వం, అభివృద్ధి, సాధికరతకు జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలను చేపట్టినామన్నారు. మహిళల గౌరవాన్ని పెంపొందించే సినిమాలను ప్రదర్శించే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నామన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ఇతర శాఖల అధికారులను కలుపుకొని భారిస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, ఏఆర్ డిఎస్పీ విజయ సారథి, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, మహిళా పీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, బాపట్ల పట్టణ, రూరల్, రూరల్ సర్కిల్ సిఐ లు రాంబాబు, శ్రీనివాసరావు, హరికృష్ణ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, బాపట్ల పట్టణంలోని పలు పాఠశాలల, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్యాంబ్లింగ్ స్థావరంపై పోలీసుల దాడులు



**చీరాల, పెన్ పవర్, మార్చ్ 06**

చీరాల మండల పరిధిలోని జయంతిపేటలో గ్యాంబ్లింగ్ స్థావరంపై పోలీసులు గురువారం ఆకస్మిక దాడులు చేశారు. దాడుల్లో ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులవద్ద నుండి రూ. 4,500 నగదు స్వాధీనం చేసుకుని,కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మండల వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలు, జూదం వంటివి ఎక్కడ జరిగిన డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలను కోరారు.

# హుదా సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు వితంతువులకు బియ్యం పంపిణీ



**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 6**

చిలకలూరిపేట మండల పరిధిలోని వేలూరు గ్రామ మసీదు బజార్ నందు, హుదా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ అబ్బాస్ ఖాన్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది పేదలకు వితంతువులకు బియ్యం పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అబ్బాస్ ఖాన్ మాట్లాడుతూ పేదలకు వితంతువులకు ఎప్పుడూ అండగా ఉంటానని, పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బియ్యం పంపిణీ కార్యక్రమాలు మరియు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాలు గుంటూరు,పల్నాడు జిల్లాలో పలు ప్రాంతాల్లో నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట సమన్వయకర్త రాధాకృష్ణ,దౌలత్ ఖాన్ మరియు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# సఖి వన్ స్టాప్ సెంటర్ కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి

సునీల్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ ప్యార్లి సునీల్ కుమార్







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 5**

రామకృష్ణపురం, నర్సింగ్ కళాశాలలో "సఖి వన్ స్టాప్ సెంటర్" కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పేర్లి సునీల్ మాట్లాడుతూ సమాజంలో ఎవరైతే బాధిత మహిళలు ఉన్నారో వారు ఈ సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా ఆశ్రయం పొంది, పోలీసు మరియు న్యాయ శాఖల ద్వారా న్యాయం పొందవచ్చు అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో లీగల్ కౌన్సిలర్ శిరీష్, సైకో సోషల్ కౌన్సిలర్ బేబీ, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఉష రాణి మరియు కళాశాల సిబంది సుష్మా, అంజమ్మ, వాసంతి, రత్నాకర్ మరియు నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

# రైతులందరూ ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలి





**కారంపూడి పెన్ పవర్ మార్చి 5:-**

రైతులందరూ ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని రైతు సాధికార సంస్థ జిల్లా అధికారి రామచంద్ర, మండల వ్యవసాయ శాఖ అధికారి యలమంద రెడ్డి అన్నారు. కారంపూడి మండల కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రకృతి వ్యవసాయంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే ఖరీఫ్ పంటకు ముందు ప్రతి ఒక్క రైతు తమ పొలంలో నవధాన్యాల విత్తనాలు చల్లాలని అధికారులు సూచించారు. ప్రకృతి వ్యవసాయం విధానాలు ఆచరించడం ద్వారా చీడ, పీడల్ని నివారించడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేస్తే రైతుకు.. పెట్టుబడి తగ్గుతుంది అన్నారు. మనం తినే ఆహారంలో కలుషితం లేకుండా ఉంటుందని సూచించారు. కలుషితమైన ఆహారం తినడం వల్ల.. అనారోగ్యం కి గురవటం జరుగుతుంది అని తెలిపారు. కాబట్టి రైతులందరూ తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. ఏపిఎం శివ కుమార్, టెక్నికల్ ఆఫీసర్ రమేష్ మల్లేశ్వరరావు, వీర కుమారి, సుజాత, సెరికల్చర్ యాకోబ్, యూనిట్ ఇంచార్జ్ రమేష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# రంజాన్ ఉపవాస దీక్షలలో చిన్నారులు

**ఎండ వేడిమి, వడగాడుపులను భరిస్తూ ఉపవాస దీక్షలు కొనసాగిస్తున్న ముస్లిం బాల భక్తులు.**

**పెద్దలకు సమానంగా మేము కూడా అంటూ కఠోర ఉపవాస దీక్షలు కొనసాగిస్తూ అందుకుంటున్న బాల ఉపవాస భక్తులు**





**కొమరోలు పెన్ పవర్ మార్చి 6**

రంజాన్ మాసపు ఉపవాస దీక్షలు చేపట్టడం ఎంతో కష్టమైన విషయమని ముస్లిం మేతరులు కూడా అంగీకరిస్తుంటారు. తెల్లవారుజామున నాలుగు గంటలకే లేచి ఐదు గంటల లోపు ఆహార పదార్థాలు తీసుకుని ఆ తరువాత పగలంతా ఎలాంటి ఆహారం నీరు తీసుకోకుండా మనసును అల్లా పై ఉంచి దినచర్యలు చేసుకుంటూ సాయంత్రం ఆరున్నర గంటల వరకు దీక్ష కొనసాగించడం పెద్దలకే ఇబ్బందిగా ఉంటుంది .ఇక చిన్న పిల్లలు గంట గంటకు ఏదో ఒక ఆహార పదార్థాన్ని, తినుబండారాన్ని తీసుకుంటూ గ్రీష్మ తాపాన్ని తట్టుకునేందుకు ఎక్కువసార్లు నీరు త్రాగుతూ ఉంటారు .అలాంటివారు పెద్దల వలె రంజాన్ ఉపవాసాలు కొనసాగిస్తున్నారంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఈ సంవత్సరం రంజాన్ ఉపవాసాలు ఈనెల రెండవ తేదీ ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఆ సందర్భంగా పెద్దలు, స్త్రీలు ఉపవాస దీక్షలు చేపట్టి కొనసాగిస్తున్నారు. ఫిబ్రవరి మాసం నుంచే ఎండ తీవ్రత రోజు రోజుకు అధికమవుతూ ఉన్నది .ఇక మార్చి మొదటి వారంలోనే ఎండలు ఏప్రిల్ మాసాన్ని తలపిస్తూ కాస్తున్నాయి. దీనితో సాధారణ ప్రజలే గ్రీష్మ తాపాన్ని భరించలేక పోతున్నారు. ఇలాంటి ప్రతికూల వాతావరణం లో ఉపవాస దీక్షలు కొనసాగించడం పెద్దలకే కష్టంగా మారుతున్నది. అలాంటి ప్రతికూల వాతావరణంలో చిన్నారులు మేము కూడా అంటూ ఉపవాస దీక్షలు చేపట్టి కొనసాగిస్తున్నారు. పట్టుమని పది సంవత్సరాలు కూడా నిండని చిన్నారులు పెద్దలతో పాటు తెల్లవారుజామున 5 గంటల లోపే ఆహార పానీయాలు తీసుకొని, పగలంతా ఎలాంటి ఆహార పానీయాలు చివరకు మంచినీళ్లు కూడా తీసుకోకుండా సాయంత్రం వరకు దీక్ష కొనసాగించి సాయంత్రం పెద్దలతో పాటు ఇఫ్తార్లో పాల్గొంటూ పలువురిని ఆకర్షిస్తూ, ఆశ్చర్యానికి ,ఆనందానికి గురి చేస్తున్నారు. కొమరోలు పట్టణంలో మూడు మసీదులు ఉండగా ,వాటి పరిధిలో దాదాపు 50 నుంచి డెబ్బై మంది చిన్నారులు రంజాన్ ఉపవాస దీక్షలు చేపట్టి కొనసాగిస్తున్నారు .కొమరోలు లోని జామియా మసీదు లో గురువారం సాయంత్రం ఇఫ్తార్ లో దాదాపు 30 మంది చిన్నారులు జట్లు జట్లుగా ఏర్పడి ఉపవాస దీక్షను విరమించారు. ఉపవాస దీక్ష చేపట్టడంతోపాటు పెద్దలతో పాటుగా ఐదు పూటలా నమాజులు చేస్తూ మత పెద్దల ఆశీస్సులను, అభినందనలను పొందుతున్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు చేపట్టి కొనసాగిస్తున్న చిన్నారులకు అల్లా మంచి ఆరోగ్యం, దీక్ష చేపట్టే శక్తి సామర్థ్యాలు అందించాలని ఆశిద్దాం.

# సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే

**కందుకూరు పెన్ పవర్ మార్చి 6**



అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గంలో కొన్ని దశాబ్దాలుగా ఉన్న గర్భకంద్రిక భూముల సమస్యకు పరిష్కారం చూపిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కందుకూరు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదములు తెలిపారు. లింగసముద్రం మండలం పెద్దపవని గ్రామంలో 493/1 సర్వే నెంబర్ లో ఉన్న గ్రామ కంఠం భూమిని గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు అప్పటి పంచాయతీ సెక్రెటరీ తో 493/1ఏ తప్పుడు సర్టిఫికెట్లు పొంది సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.. అది ముస్లిం కమ్యూనిటీకి చెందిన పీర్ల చావిడి స్థలం దానిపై తగు విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. లింగసముద్రం మండలం పెద్దపవని గ్రామంలో 7.88 ఎకరాల ఇనామ్ స్థలం ను వైసీపీ జడ్పిటిసి చెన్ను ప్రసాద్ ఆక్రమించుకొని భూ రికార్డులు ఎక్కించుకున్నారని దీనిపై విచారణ జరపవలసిందిగా కోరారు. లింగసముద్రం మండలం యర్రరెడ్డిపాలెం గ్రామంలో అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ప్రజలకు నూతనంగా ఇల్లు నిర్మించుకొనుటకు నివాస స్థలాల రిజిస్ట్రేషన్స్ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల నందు ప్రస్తావించారు. ఈ విషయంపై అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పిన పొజిషన్ సర్టిఫికెట్ ను గత వైసిపి ప్రభుత్వంలో ఇచ్చారు.. దీనిపై ఇప్పటికే కోర్టులో కేసు వేసి ఉన్నది. పొజిషన్ సర్టిఫికెట్ మరియు రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై తప్పకుండా శాఖపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలియజేశారు.

# పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు

**కమిషనర్ రఘునాథరెడ్డి**







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 6:**

బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులను ఈరోజు ఉదయం మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి పర్యటించారు. శ్రీనివాసరావు నగర్, కర్లపాలెం రోడ్డు వద్ద కార్మికులతో నేరుగా మాట్లాడి వార్డుల నందు నిర్వహిస్తున్న పారిశుధ్యం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వార్డుల నందు బ్లాక్ స్పాట్స్ ఎక్కడ లేకుండా చూడాలని అన్నారు. చెత్త ను రోడ్లపై లేకుండా ఎప్పటికప్పుడు తరలించాలని అన్నారు. డోర్ టు డోర్ కలెక్షన్ తప్పక ప్రతిరోజు చేయాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర వ్యర్థ్యాలను వేరు చేసి ఇచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తడి చెత్త ద్వారా హోమ్ కంపోస్టింగ్ తయారీ విధానం పై అవగాహన కల్పించాలాన్నారు. ఈ నెల మార్చి కి సంబంధించి గౌరవ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రములో భాగంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలకు అవగాహన కల్పించాలని సచివాలయ పారిశుధ్య కార్యదర్శులకు సూచించారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద గల చంద్రకళా పార్కును పరిశీలించిన ఆయన పార్కు సుందరీకరణకు సంబంధించిన పనులు పూర్తి అయినందున పట్టణ ప్రజలకు పార్కును అందుబాటులోకి తీసుకువచ్చే విషయమై ఇంజనీరింగ్ విభాగ అధికారులతో మాట్లాడారు. అనంతరం పట్టణ నీటి సరఫరా రిజర్వాయర్ వద్ద దిగువ ప్రాంతాలకు మంచినీటి సరఫరా చేసే ట్రాక్టర్ ట్యాంకర్లు రోజువారి ట్రిప్పుల షీటును తనిఖీ చేశారు. వారి వెంట పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

# అసెంబ్లీకి రాని వ్యక్తి హామీలపై ప్రజాప్రభుత్వాన్ని విమర్శించడం దిగజారుడుతనం కాదా?

**అధికారానికి అనర్హుడు.. అహంకారానికి సరిజోడు.. అవినీతిలో అగ్రజుడు జగన్. : పుల్లారావు.**

**40 లక్షల ఉద్యోగాలిస్తే పట్టభద్ర ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయలేదు : పుల్లారావు.**



**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి6:**

" అబద్ధాలు.. మోసాలు.. హత్యా రాజకీయాలతో ముఖ్యమంత్రి పదవి దక్కించుకొని, 5 ఏళ్లు రాష్ట్రాన్ని దోచేసి, తమ జీవితాలకు సున్నా చుట్టాడనే జగన్ కు, వైసీపీకి జనం సున్నం బొట్లు పెట్టి మరీ సాగనంపారు. యువతను, నిరుద్యోగుల్ని తానే ఉద్ధరించినట్టు జగన్ మాట్లాడటం హాస్యాస్పదం. 40 లక్షల ఉద్యోగాలిస్తే వైసీపీ పట్టభద్ర ఎన్నికల్లో ఎందుకు పోటీచేయలేదో జగన్ చెప్పాలి. అధికారంలో ఉంటే ఎప్పుడైనా హామీలు అమలుచేయొచ్చని గతంలో చెప్పిన జగన్.. ఇప్పుడు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడం దిగజారుడుతనం కాదా? హామీల అమలుగురించి మాట్లాడే నైతికత జగన్ కు లేదు. రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న ఆర్థిక కష్టాలను అధిగమిస్తూ, ప్రజలకిచ్చిన ప్రతి హామీ అమలుకు కూటమి ప్రభుత్వం శ్రమిస్తోంది. పాదయాత్రలో, ఎన్నికల ప్రచారంలో ఎన్ని హామీలిచ్చి... అధికారంలోకి వచ్చాక ఎన్ని అమలు చేశాడో ప్రజల్లోకి వచ్చి జగన్ చెప్పగలడా? ముఖ్యమంత్రిగా పరదాల చాటున.. ఇప్పుడేమో నాలుగ్గోడల మధ్యన .. అదే జగన్ కు తెలిసిన పాలన. అధికారానికి అనర్హుడు.. అహంకారానికి సరిజోడు.. అవినీతిలో అగ్రజుడు జగన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. జగన్.. ఎమ్మెల్యే పదవికే ఎక్కువనే వాస్తవం ప్రజలకు అర్థమయ్యే, ఒక్కఛాన్స్ ను చివరి ఛాన్స్ చేసి జగన్ ను ప్యాలెస్ లకు పరిమితం చేశారు.

ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ప్రజాసేవలో భువనేశ్వరి తనకు తానే పోటీ పడుతున్నారు.. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సేవలకు రాష్ట్రంలో పునాది పడటం పేదలకు వరమనే చెప్పాలి.

ట్రస్ట్ కార్యకలాపాలతో భువనేశ్వరి గారు సమాజసేవలో తనకు తానే పోటీ పడుతుండటం తెలుగుజాతి గర్వించాల్సిన విషయం. చంద్రబాబు రాష్ట్ర పురోగతి.. ప్రజాసంతోషం కోసం శ్రమిస్తుంటే, భువనేశ్వరి పేదల ఆరోగ్యం కోసం, సమాజహితం కోసం పాటుపడటం నిజంగా అభినందనీయం." అని పుల్లారావు తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు పంపిణీ ప్రారంభం

మొదటిరోజు 78 దరఖాస్తులు పంపిణీ



**పాడేరు,పెన్ పవర్ మార్చి 06.**అల్లూరి జిల్లా ఐ.టి.డి.ఏ ఆధ్వర్యంలో పట్టభద్రులైన గిరిజన నిరుద్యోగ గిరిజన యువతకు అందిస్తున్న ఉచిత సివిల్స్ శిక్షణకు దరఖాస్తుల పంపిణీ ఐ.టి.డి.ఏ కార్యాలయంలో గురువారం ప్రారంభించారు.ఐ.టి.డి.ఏ సహాయ ప్రాజెక్టు అధికారి
వి.ఎస్.ప్రభాకర రావు,గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్.రజని, పరిపాలనాధికారి ఎం.హేమలత మీదగా 78 మంది కి చేతుల దరఖాస్తులను అందజేసారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 13వ తేదీలోగా తిరిగి ఐ.టి.డి.ఏ కార్యాలయంలో సమర్పించాలని చెప్పారు.
ఈ కార్య క్రమంలో పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి దర్శించుకున్న మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ రెవెన్యూ సెక్రెటరీ



**సింహాచలం, పెన్ పవర్, మార్చి 6 :** శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారిని న్యూ ఢిల్లీ, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ రెవిన్యూ సెక్రటరీ అజయ్ సేథ్ ఐఎఎస్ శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ సహాయ కార్యనిర్వహణ అధికారి ఆనంద కుమార్ మరియు సీనియర్ సహాయకులు వి సూర్యనారాయణ శ్రీ స్వామివారి దర్శనం కల్పించి, శేష వస్త్రం, జ్ఞాపిక, ప్రసాదం అందజేశారు.

## శ్రీ స్వామివారి అన్నదానానికి విరాళం



**సింహాచలం, పెన్ పవర్, మార్చి 6 :** శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్న ప్రసాద శాశ్వత పథకానికి నడుపూరు గ్రామం , నాగోతి సత్యనారాయణ లక్ష రూపాయలు చెక్కు రూపంలో పి ఆర్ వో ఆఫీసు నందు సీనియర్ సహాయకులు వి సూర్యనారాయణ గారికి అందజేశారు.దాతలకు శ్రీ స్వామి వారి దర్శనం కల్పించి ప్రసాదం అందజేశారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రతిభ అభినందనందనీయం

ఏయు ఉపకులపతి జి.పి. రాజశేఖర్




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 6:**కేంద్ర యువజన సర్వీసుల శాఖ మరియు క్రీడలు శాఖ ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టరేట్ భువనేశ్వర్ వారి ఆధ్వర్యంలో గత నెల 21 నుండి 27 వరకు ఎస్ఒఎ యూనివర్సిటీ భువనేశ్వర్ లో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్తా శిబిరానికి ఆంధ్ర యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం నుండి ఎనిమిది మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు ఒక ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పాల్గొన్నారు. ఈ ఏడు రోజులు శిబిరంలో అనేక కార్యక్రమాలు మరియు సంస్కృతిక కార్యక్రమాలు వ్యాసరచన మరియు రంగోలి డిబేట్ వంటి పోటీలను నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాల లో మొత్తము 11 రాష్ట్రాలు పాల్గొన్నాయి.ఇందులో మొదటి బహుమతిగా ఆంధ్రప్రదేశ్ ఆంధ్ర యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రూప్ డాన్స్ విభాగంలో సాధించారు. కూచిపూడి డెబిట్ పోటీలలో వై సాయి ప్రణతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ సెయింట్ జోసెఫ్స్ కాలేజ్ మొదటి బహుమతి మరియు కే లక్ష్మీ ప్రసన్న గాయత్రీ డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కు రెండవ బహుమతి వ్యాసరచన పోటీలలో సాధించారు.ఈ సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి జి పి రాజశేఖర్ జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను మరియు ప్రోగ్రాం అధికారినికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాల లో పాల్గొని ఆంధ్ర యూనివర్సిటీ కి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని వాలంటీర్లను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ హరినాద్.పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి గౌరీ శంకర్రావు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం






విద్యార్థులకు ఆయుధాలు భద్రతా పరికరాలను గూర్చి అవగాహన

**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 6 :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం – 2025 మహిళా సాధికార వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ కాలేజీల విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, అనకాపల్లి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయం ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఓపెన్ హౌస్ కు డైట్ కాలేజ్, హిమశేఖర్ డిగ్రీ కాలేజ్, ఆదినారాయణ మహిళా డిగ్రీ కాలేజ్, ఏ.ఎం.ఏ.ఎల్ డిగ్రీ కాలేజ్ విద్యార్థినిలు సందర్శించి, పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు ఇతర భద్రతా పరికరాలను గూర్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మార్చి 8 వ తేదీన జరగబోవు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మార్చి 1వ తేది నుండి మహిళా సాధికార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈ మహిళా సాధికార వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల విద్యార్ధినులకు ఆటలు, చిత్రలేఖన పోటీలు, వ్యాసరచన పోటీలు, వక్తృత్వ, సాంస్కృతిక కార్యక్రమాలు పోటీలు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. విద్య ఉద్యోగ సాధనలో మహిళల అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలన్నారు. దీనిపై మహిళలు అవగాహన పెంచుకొని హక్కులు రాబట్టుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని హక్కుల ప్రకారం అవకాశాలు రాబట్టుకోవాలని అప్పుడే మహిళల అభివృద్ధి సాధ్యమన్నారు. మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సాధించిన ప్రగతిని గురించి అవగాహన కల్పించి, మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, రక్షణ కోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు.
మహిళలు ధైర్యంగా ఉండాలని, మహిళలు పురుషులతో సమానమన్నారు. మహిళలు చదువుకొని, ఆర్థికంగా స్వతంత్రంగా ఉండాలని కోరారు. మహిళలు, చిన్నారులు ఎలాంటి ప్రమాదంలో చిక్కుకున్నా వెంటనే సహాయం అందించేలా హెల్ప్‌లైన్ నంబర్లు వారికి తెలియజేసి, అత్యవసర సమయాల్లో కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలని కోరారు.
మహిళల భద్రత కోసం హెల్ప్‌లైన్ నంబర్లు: చైల్డ్ హెల్ప్ లైన్: 1098, ఉమెన్ హెల్ప్ లైన్: 181, పోలీస్ హెల్ప్ లైన్: 100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్: 1930,
ఈగల్ హెల్ప్ లైన్: 1972, అనకాపల్లి జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్: 9440904229 నెంబర్లు కూడా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, మహిళా డీఎస్పీ ఈ.శ్రీనివాసులు, ఏ.ఆర్ శ్రీ పి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, బాల సూర్యారావు, రామకృష్ణారావు, మన్మధరావు, వెంకటచిట్టి ఎస్సైలు వెంకన్న, సురేష్ బాబు, ఆదినారాయణ ఇతర అధికారులు సిబ్బంది, వివిధ కాలేజీ విద్యార్థులకు పాల్గొన్నారు.





## వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన







**సింహాచలం, పెన్ పవర్, మార్చి 6 :** శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానం సింహాచలంలో ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి, వేద మంత్రాలు, నాధస్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామివారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామివారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

## మార్చి 8 నుండి పి4 సర్వే

ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 6:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు కలెక్టర్ సూచనల మేరకు ఈనెల 8వ తారీకు నుండి 18 వ తారీకు వరకు సచివాలయం సిబ్బంది ద్వారా పి ఫోర్ సర్వే నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు.పి ఫోర్ అనగా పబ్లిక్, ప్రైవేట్,పీపుల్, పార్ట్నర్ తో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని ఇందులో సుమారు 27 ప్రశ్నలు ఉంటాయని సచివాలయం సిబ్బందికి సర్వేలో 27 ప్రశ్నలకు జవాబులు తెలియజేయాలని అన్నారు. ఈ సర్వే ద్వారా కడు పేదల యొక్క ఆర్థిక సామాజిక పరిస్థితులు తెలుసుకోవటానికి ఉపయోగపడుతుందని సచివాలయం సిబ్బంది ఇంటికి వచ్చిన తర్వాత ప్రజలు వారికి సహకరించాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, మార్చి 6 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# జీడి పప్పు పరిశ్రమ స్థాపనకు పరిశీలించిన కలెక్టర్..



**కురుపాం/ పార్వతీపురం, మార్చి 6:**పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు లోని మార్కెట్ గోదాంలో జీడి పరిశ్రమ స్థాపించేందుకు ఉన్న అనుకూలత, అవకాశాలను జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ గురువారం పరిశీలించారు. అధికారులతో కలసి జీడి పరిశ్రమ స్థాపనకు సాధ్యా సాధ్యాలను నిశితంగా పరిశీలించారు. బాయిలర్ ఏర్పాటు, ముడి సరుకు నిల్వ, యంత్రాల ఏర్పాటు, అవసరమైన వసతులు కల్పనకు జీడి పరిశ్రమ వ్యాపారులతో మాట్లాడారు. వాహనాల రవాణా సౌకర్యం, నీటి వసతిసదుపాయాలను అడిగితెలుసుకున్నారు. పరిశ్రమ స్థాపనతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుందని వెల్లడించారు. వినూత్న ఆలోచనలతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పిందెందుకు ముందుకు వచ్చిన ఔత్సాహికలను అనుమానతులను త్వరితగతిన మంజూరు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీవాస్తవ, ఏపీవో మురళీధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు సుధా రాణి, జిల్లా ఉద్యానవన అధికారి బి.శ్యామల, జిసిసి డిఎం మహేంద్ర కుమార్, జిల్లా అగ్రి ట్రేడ్, మార్కెటింగ్ అధికారి ఎల్. అశోక్, సైంటిస్ట్ కెవికె రాజు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయి కృష్ణ చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ బ్యాంకు మేనేజర్ పై చర్యలు తీసుకోవాలి

- నోటీసులు జారీ చేసి డ్వాక్రా మహిళలకు భయభ్రాంతులు గురి చేస్తున్నా మేనేజర్.
- లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 06.**మండలంలో గల లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో ఉన్న డ్వాక్రా సంఘాల మహిళలకు తప్పుడు లెక్కలతో నోటీసులు అందించి భయభ్రాంతులకు గురిచేస్తున్న గ్రామీణ బ్యాంక్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని గురువారం లక్ష్మీపురం పంచాయితీ సర్పంచ్ కొర్ర త్రినాధ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

పంచాయితీ పరిధిలో కర్లపొదొర్ గ్రామం శ్రీ మధర్ థెరిస్సా ఎస్ హెచ్ జి సంఘ సభ్యులకు గత ఏడాది 1,60,000 రుణాలు మంజూరు చేసి 90 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని, అందులో 66వేలు బ్యాంకులో తిరిగి చెల్లించడం జరిగిందని ఆ సంఘానికి 30వేల రూ వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుందని, దీనికి 5-03-2025 నాటికి 89,642 రూపాయలు వడ్డీ అదనం చెల్లించాలని బ్యాంక్ మేనేజర్ నోటీసు పంపించడంతో డ్వాక్రా మహిళలు భయాందోళనకు గురయ్యారన్నారు. దీంతో గురువారం బ్యాంక్ మేనేజర్ తో కలిసి మాట్లాడితే సరైన వివరణ ఇవ్వక, మీకు సంబంధం ఏంటని ఎదురు ప్రశ్నించారని అన్నారు. గతంలోనూ ఎస్ హెచ్ జి మహిళా సంఘ సభ్యులను దుర్భాషలాడారని సమాచారం ఉందన్నారు. ఇలా తప్పుడు లెక్కలతో నోటీసులు పంపి భయ భ్రాంతులకు గురిచేస్తు బ్యాంక్ లో వెళ్ళితే కస్టమర్స్ తో దురుసుగా ప్రవర్తిస్తున్న బ్యాంకు మేనేజర్ పద్ధతి మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పద్ధతి మార్చుకోనీ యెడల బ్యాంక్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై స్థానిక గ్రామీణ బ్యాంకు మేనేజరును స్థానిక విలేకరులు వివరణ కోరగా 2023లో అప్పటి మేనేజర్ రుణాలు మంజూరు చేస్తే సక్రమంగా కట్టకపోవడంతో అధిక వడ్డీ పెరిగిపోవడంతో రుణాలు కట్టాలని మంజూరైన రుణాలు వడ్డీకే సరిపోతుందని రుణాలు సకాలంలో కట్టేందుకు నోటీసులు జారీ చేశారన్నారు. అలాగే కర్లపొదొర్ మదర్ థెరిస్సా డ్వాక్రా సంఘ మహిళలు గురువారం బ్యాంకు అప్పును చూసుకున్నారే తప్ప తిరిగి బకాయి పడ్డ రుణం కట్టకుండా వెళ్లిపోయారని ఆయన అన్నారు. మండలంలో అనేక డ్వాక్రా మహిళ సంఘాలు రుణాలు తీసుకుని సకలంలో కట్టకపోవడంతో అధిక వడ్డీ పెరుగుతుందని ఆయన తెలిపారు.

## నకిలీ రైల్వే డి.ఆర్.ఎం ఆఫీస్ ఎంప్లాయ్ అరెస్ట్



**విశాఖ క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, మార్చి 06 :** విశాఖపట్నం లో గత కొంత కాలం గా సోము బాబు అనే అతను రైల్వే ఎంప్లాయిస్ అని చె ప్పుకొని రైల్వే జాబ్స్ మరియు డి.ఆర్.ఎం ఆఫీ స్ లో ఏసీ లు టీవీ అతి తక్కువగా ధరలు లో ఇస్తాను అని అక్కయ్యపాలెం, ఆనందపురం పెందుర్తి, సబ్బవరం, ఎలమంచిలి, దువ్వాడ, జనాలు మోసం చేసి బురిడీ కుట్టిస్తున్నాడు, వాళ్లకి డౌట్ రాకుండా డిఆర్ఎం ఆఫీస్ కి తీసుకె ళ్తున్నారు వాళ్లను బయట వెయిట్ చేయించి బ్యాక్ డోర్ నుండి ఎస్కేప్ అయిపోతున్నాడు. తను లోకో పైలట్ ఎంప్లాయ్ అని ఐడి చూపించి జనాలను మోసం చేస్తున్నాడు.రైల్వే పోలీసులు సమాచారం ఇవ్వగా..సీసీటీవీ ఫుటేజ్ లో అత ను గుర్తుపట్టారు అతను అదుపులోతీసుకున్నా రు. విశాఖపట్నం టూ టౌన్ పోలీస్లు అరెస్ట్ చేశారు.

# కేంద్ర బడ్జెట్‌లో చేసిన ప్రకటన ప్రకారం ఎం.ఎస్.ఎం.ఈ.ల రుణాల కోసం 'కొత్త క్రెడిట్ అసెస్‌మెంట్ మోడల్'







- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్
- డిజిటల్ %ఢ% ధృవీకరించదగిన డేటా ద్వారా ఎం ఎస్.ఎం.ఈ.లకు రుణ మదింపును స్వయంచా లితం చేయనున్న కొత్త విధానం

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 6** :కేంద్ర ఆర్థిక %ఢ% కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్, 'సూక్ష్మ, చిన్న %ఢ% మధ్య తరహా సంస్థలు (ఎంఎస్ఎంఈలు) కోసం ఆన్‌లైన్ డేటాబేస్ ఆధారిత 'కొత్త క్రెడిట్ అసెస్ మెంట్ మోడల్'ను ప్రారంభించారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు (పీఎస్‌బీలు), ఎం.ఎస్.ఎం.ఈ లకు రుణాలు మంజూరు చేసేందుకు థర్డ్ పార్టీ మదింపులపై ఆధారపడకుండా,అంతర్గత మ దింపు సామర్థ్యాన్ని పెంచుకుంటాయని 2024- 25 కేంద్ర బడ్జెట్‌లో సీతారామన్ ప్రకటించారు. ఎంఎస్ఎంఈల ఆన్‌లైన్ డేటాబేస్ స్కోరింగ్ ఆధారంగా, ప్రభుత్వ రంగ బ్యాంకులు 'కొత్త క్రెడి ట్ అసెస్‌మెంట్ మోడల్'ను అభివృద్ధి చేస్తాయి. విశాఖపట్నంలో జరిగిన బడ్జెట్-అనంతర ము ఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఆర్థిక మంత్రి సీతారామన్, 'కొత్త క్రెడిట్ అసెస్‌మెంట్మోడల్'ను ఆవిష్కరించారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మం త్రి పంకజ్ చౌదరి కూడా ఈ కార్యక్రమంలోపాల్గొ న్నారు.ఈ 'కొత్త క్రెడిట్ అసెస్‌మెంట్ మోడల్', వ్యవస్థలో అందుబాటులో ఉన్న డిజిటలీకరిం చిన %ఢ% ధృవీకరించదగిన సమాచారాన్ని ఉప యోగించుకుంటుంది. ఇప్పటికే ఉన్న %ఢ% కొత్త ఎంఎస్ఎంఈ రుణగ్రహీతల విషయంలో అన్ని రుణ దరఖాస్తులపై నిర్ణయం తీసుకోవడంతో పాటు, నమూనా-ఆధారిత మదింపు అంచనా ను ఉపయోగించి ఎంఎస్ఎంఈలకు రుణ అంచ నాలను స్వయంచాలితం చేస్తుంది.ఈ విధానం లో, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ ను ఉపయోగించి పేరు, పాన్ ప్రామాణీకరణబీ వన్-టైమ్ పాస్‌వర్డ్ ద్వారా మొబైల్ %ఢ% ఇ-మెయి ల్ ధృవీకరణబీ సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా జీఎస్‌టీ డేటా అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్‌బీ ఖాతా అగ్రిగేటర్ల ద్వారా బ్యాంక్ స్టేట్‌మెంట్ విశ్లేషణ ఆదాయ పన్ను రిటర్న్ అప్‌లోడ్ %ఢ% ధృవీకరణబీ సీ. ఐ.సీలను ఉపయోగించి ఏపీఐ- ఆధారిత వాణి జ్య %ఢ% వినియోగదారుల బ్యూరో సమాచారాన్ని పొందడం, తగిన శ్రద్ధ వహించడంబీ మోసాన్ని గుర్తించడం, ఏపీఐల ద్వారా తనిఖీలు చేయడం వంటివి ఈ చర్యల్లో ఉంటాయి.ఈ నమూనాతో, ఎంఎస్ఎంఈలు ఎక్కడి నుంచైనా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించవచ్చు. దీనివల్ల కాగి తపు పని %ఢ% శాఖల భౌతిక సందర్శనల అవస రం ఉండదు. డిజిటల్ మాధ్యమం ద్వారా తక్ష ణ సూత్రప్రాయ ఆమోదం, రుణ ప్రతిపాదనల ను సజావుగా ప్రాసెస్ చేయడం, సరళమైన ఎండ్-టు-ఎండ్ ప్రక్రియ, కార్యాచరణ %ఢ% సేవల సమయం తగ్గడం, సమాచార ఆధారిత నిష్పా క్షిక రుణ నిర్ణయాలు సాధ్యమవుతాయి. 'సూక్ష్మ %ఢ% చిన్న పరిశ్రమల కోసం క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ కింద' మంజూరు చేసే రుణాలకు ఎటువం టి పూచీకత్తు అందించాల్సిన అవసరం లేదు.

ఆస్తి లేదా టర్నోవర్ ప్రమాణాల ఆధారంగా రు ణ అర్హతను నిర్ణయించే సాంప్రదాయ మదింపు తో పోలిస్తే, ఆన్‌లైన్ డేటాబేస్ ఆధారిత కొత్త నమూనా ఎంఎస్ఎంఈల కోసం రుణ మదింపు విధానాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు. అధికారిక అకౌంటింగ్ వ్యవస్థ లేని సూక్ష్మ, చిన్న %ఢ% మధ్య తరహా సంస్థలకు కూడా ఇది ఉపయోగకరంగా ఉంటుంది.

# పలకజీడి లో 25 వారపు సంత షెడ్లు దగ్ధం .



**కొయ్యూరు,పెన్ పవర్ మార్చి 6:** పలకజీడి వారపు సంత మార్కట్ లో ప్రమాదవశాత్తు చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో 25 షెడ్లు పూర్తిగా దగ్ధం అయి వ్యాపారులకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో షెడ్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయిపోవటంతో కొన్నేళ్ళు గా ఈ వారపు షెడ్లు నే నమ్ముకుని వ్యాపారం చేసే ఏబై మంది వరకు చిరువ్యాపారులకు నష్టం వాట్టిలిగా వారం వారం ఇదే ప్రధాన జీవనాధారంగా వ్యాపారం చేసే వారందరికీ ఈ నష్టంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొయ్యూరు మండలం నకు అతి మారుమూల (125కిలోమీటర్లు దూరం) నున్న యూ. చిడిపాలెం పంచాయితీ పలకజీడి లో కొన్నేళ్లుగా ఆయా పరిధిలో ఉండే 20 శివారు గ్రామాల గిరిజనుల నిత్యావసర సరుకులు క్రయ, విక్రయాలకు ఇదే ప్రధాన వారపు సంత కూడలి. వారం సరిపడే సరుకులన్ని వారికి దగ్గరగా ఉండే ఈ పాలకజిడి సంతలోనే కొనుగోలు వెళుతుండే పరిస్థితి. గురువారం చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో ఇక్కడ మార్కెట్ లో దాదాపు సంత షెడ్లు అన్నీ అగ్నికి దగ్ధం అయ్యాయి. సర్పంచ్ దడేల రమేష్ వారపు సంత లో దగ్ధం అయిన పరిస్థితి పై స్పందించి సమాచారాన్ని రెవెన్యూ, ఇతర శాఖల అధికార్లు కు పిర్యాదు చేశారు. ఇక్కడకు దగ్గరలోనే కొండ ఉండటం, దీనికి మరింత సమీపంలోనే వారపు సంత ఉన్న నేపథ్యంలో వేసవి వేడిమి ప్రభావంతో కర్రలు రాజుకుని మంటలు చెలరెగటంతోనే ఈ సంత మార్కెట్ అగ్ని ప్రమాదానికి గురైనట్టుగా అభిప్రాయం వ్యక్తం చేసారు. దీంతో ఈ సంతకు సుదూర ప్రాంతం నుంచి వచ్చే వందలాది గిరిజనులకు ఈ మార్కెట్ దగ్ధం తో తీవ్ర ఇబ్బంది పడవలసివస్తుందని తెలిపారు.

# ప్రజా సేవలో ముందుంటా. !



**బాధితుడికి రూ. 10,000 ఆర్థిక సాయం చేసిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్**

**విశాఖ దక్షిణం పెన్ పవర్ మార్చి 6** :అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తున్న జగన్మో హన్ రెడ్డి ఆశయ సాధనకు తానెల్లప్పుడు ప్రజా సేవకు ముందుంటానని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. 31 వ వార్డ్ కృష్ణ గా ర్డెన్ లో నివసిస్తున్న యువకుడు వోడుసుల నా గరాజు వెన్నుపూస విరిగి ఆపరేషన్ చేయలేని స్థితిలో మంచానికి పరిమితం ఉన్నారన్న విష యాన్నిఅధ్యక్షుడు బాపు ఆనంద్ ద్వారా తెలు సుకున్న ఆయన ఆ వార్డు, దక్షిణ వైసీపీ నేత లతో కలిసి బాధితుడు ఇంటికి వెళ్లి పరామర్శిం చారు. అతని కుటుంబానికి సొంత నిధులతో ఆర్థిక సాయంగా రూ. 10,000 రూపాయలు అందచేసారు, వాసుపల్లి మాట్లాడుతూ తమ పార్టీ సిద్దాంతం ప్రకారం ప్రజాసేవకు అంకితమ య్యానని చెప్పారు.బాధితుడు కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. అధి కార పార్టీ కక్షలకు బలైపోతున వైసీపీ నాయకు లకు, కార్యకర్తలకు పార్టీ అండగాఉంటుందన్నా రు.ప్రస్తుతం రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలుకావటం లేదని, రెడ్ బుక్ రాజ్యమేలు తుందని వాసుపల్లి ఆరోపించారు, కక్ష పూరితం గా వ్యవహరించి తప్పులమీద తప్పులు చేస్తు న్న కూటమి పాలనపై ప్రజలు విసిగిపోతున్నా రని మరలా వైఎస్ఆర్సిపి అధికారంలోకి రావ డం తధ్యమంటూ జోశ్యం చెప్పారు. బాదితుని ఇంటికి వెళ్లి సహాయం చేసిన వాసుపల్లికి స్థా నిక నాయకులు బాపు ఆనంద్ సహా పలువురు కార్యకర్తలు దుస్సాలువాతో సన్మానం చేసారు. కార్యక్రమంలో 31వార్డు బాపు ఆనంద్, పిలకా మోహన్, కాంద్రేగుల నాయుడు, పెంటకోట నాగరాజు, రాము, మస్తాన్, నోడగల కిషోర్, బర్ల వీరుబాబు.స్టేట్ మాజీ డైరెక్టర్ రేసు అనురా ధ, 29 వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు,33వ వార్డ్ అధ్యక్షులు ముత్తాబుత్తుల రమేష్,42 వ వార్డ్ అధ్యక్షులు భీశెట్టి ప్రసాద్, ఎన్నమ్మ తల్లి గుడి చైర్మన్ లండన్ రమణ,సౌత్ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సువార్త రాజు, సౌత్ మహిళా అధ్యక్షులు వాసుపల్లి బంగారమ్మ, సౌత్ యువ జన విభాగం అధ్యక్షులు తాడి రవితేజ, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్, సోషల్ మీడి యా అధ్యక్షులు భేవర మహేష్, కల్చరల్ వింగ్ అధ్యక్షులు సూర్య నాయుడు, మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు అప్పారావు, దూడ అప్పా రావు,సాగర్, నౌషద్, చింతకాయల వాసు, అ చ్యుత్, చేపల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథం కలిగి ప్లాంకులు పెన్లు పంపిణీ చేసిన డాక్టర్ తేడబారికి సురేష్ కుమార్



**పాడేరు,పెన్ పవర్ మర్చి 06.**అల్లూరి జిల్లా జి. మాడుగుల ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల లో పదో తరగతి పరీక్షలు రాయబోయే 80 మంది విద్యార్థినిలకు డాక్టర్ వై.ఎస్.ఆర్,టి.ఎస్.ఆర్ చారిటబుల్ చైర్మన్ వై డాక్టర్ తేడబారికి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పెన్లు ప్లాంకులను పంపిణీ చేసారు ఈ సందర్భంగా సురేష్ కుమార్ పత్రిక సమావేశం మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థినిలు మంచి ఫలితాలు ఫలితాలు సాధించి పాఠశాలకు,మీ గ్రామాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.పరీక్షల సమయం మానసికంగా ధృఢంగా ఉండాలని,ఎక్కువగా నీరు తాగాలని,ఒత్తిడికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మత్స్యరాస బాలరాజు మాజీ ఎంపీపీ శ్రీ వెంకట గంగరాజు రామరాజు ప్రధానోపాధ్యాయురాలు పి.సుభద్రమ్మ జె.తెల్లబాబు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల ఐక్యవేదిక సమావేశం





**పాడేరు,పెన్ పవర్ మార్చి 06.**అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో భావన నిర్మాణ కార్మికుల ఐక్యవేదిక కార్యక్రమంలో శ్రీ మోద ఉమా నీలకంఠేశ్వర ఎలక్ట్రిషన్ ప్లంబర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు ఆధ్వర్యంలో శ్రీ మోదమంబ తాపీ మేస్త్రీ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి వరబోయిన రాంబాబు,కొర్ర కేశవరావు,

శ్రీ మోదమంబ పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓలీసు బుంజు బాబు, తుడుము సింహాద్రి, విశ్వబ్రాహ్మణ కార్పెంటర్ సంఘం అధ్యక్షులు కొమ్మోజి వెంకటరమణ శ్రీశైల%శీ% నానాజీ, ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు,సందడి దామోదర్,సెంట్రింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కోర్ర సంజీవరావు,చింతా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినటువంటి భవన నిర్మాణ కార్మికుల ఐక్యవేదిక ముఖ్య కార్యచరణ కొరకు సమావేశం నిర్వహించరు ప్రతి ఒక్క కార్మికుని సంక్షేమం కోసం అన్ని సంఘాల అధ్యక్షులు యొక్క ఐక్యవేదికను ఏర్పాటు చేశారు వృత్తిపరమైనటువంటి ఆటంకాలను తొలగించే ప్రయత్నలు సరిచేసి విధంగా కార్యచరణ పొందించరు ఈ కార్యక్రమంలో మోదమాంబ తాపీ మేస్త్రీ సంఘం ముఖ్య నేతలు టి.నాగబాబు, కె.సింగన్న,కె.శివ,ఎలక్ట్రిషన్ ముఖ్య నేతలు మఠం.స్వామి నాయుడు,పొట్టూరి బబ్లు, సర్మాండ వరప్రసాద్, పట్నాయక్ శేఖర్,పెయింటర్స్ ముఖ్య నేతలు కే.సంతోష్ కుమార్,వి.సత్తిబాబు,మూర్తి, విశ్వబ్రాహ్మణ కార్పెంటర్ సంఘం ముఖ్య నేతలు మనసాల మంగరాజు అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ఎయిర్ పోర్టులో ఆత్మీయ వీడ్కోలు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, మార్చి :6** :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుకు జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆ త్మీయ వీడ్కోలు పలికారు. గురువారం ఉద యం విశాఖపట్నం గీతం యూనివర్సిటీలో జరి గిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొ నేందుకు వచ్చిన ఆయన మధ్యాహ్నం అంతర్జా తీయ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి తిరుగు ప యనమయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్, కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ, ఆర్డీవో పి. శ్రీలేఖ, డీసీపీ మేరీ ప్రశాంతి ముఖ్యమంత్రికి ఆత్మీయ వీడ్కోలు పలికారు.



# ఆదివాసి ఆత్మగౌరవ దీక్షలు



**పాడేరు,పెన్ పవర్ మర్చి 06.**అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం లో ఆదివాసి ఆత్మగౌరవ దీక్షలు పాలు డిమాండ్లుతో పాడేరు ఐటిడిఏ ముందు దీక్షలు ప్రారంభం ప్రధానమైన డిమాండ్లు ఎస్టీసబ్ ప్లాన్ కు బడ్జెట్ లో రూ 17 వేల కోట్లు రూపాయలు కేటాయించాలి.
గిరిజన సలహా మండలి (టి. ఏ.సి) ని వెంటనే నియమించాలి.ఏజెన్సీ ప్రాంతంలో ఊడలమర్రి లా విస్తరిస్తున్న బినామీ వ్యవస్థ వలస నిరోధకానికి తగు చర్యలు అసెంబ్లీ లో చట్టం చేయాలనే డిమాండ్.ఆదివాసి ప్రాంతంలో హైడ్రో ప్రవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దు చేయాలి.
ఈ కార్యక్రమంలో మంగ్లన దొర,ధర్మానపడాల్,బాలల సంరక్షణ రాష్ట్ర కో కన్వీనర్ కాంగు శుభ సభాధ్యక్షులు కూడ రాధాకృష్ణ.ఈ కార్యక్రమ దీక్షల్లో పాల్గొన్నరు ఎస్. చిట్టిబాబు,కూడా సుబ్రహ్మణ్యం,ఉద్యోగ సంఘ నాయకులు,సలీం, యువరాజు,కాంతారావు, విమల,హైమావతి,రవణమ్మ , రాణి,కీర్తన,దుర్గ,శ్రీదేవి,రాజు బాబు,కుంకుంపేట వైస్ ఎంపీపీ కొండలరావు, కృష్ణారావు,మనోజ్ కుమార్, కేసావా,చిన్నారావు, రాజశేఖర్,కార్తీక్,కృష్ణ, చంటిబాబు,ఏం లక్ష్మణరావు, దాసు,తదితరులు పాల్గొన్నారు.

**1/70 చట్టాంపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ లో రాష్ట్ర ప్రభుత్వం చర్చించాలి.**
**ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక ఆదివాసీలకు 100% శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ చట్టాన్ని అసెంబ్లీ లో ప్రవేశపెట్టాలి.**
**మెగా డీఎస్సీ తో పాటు ఆదివాసి ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలి.**

# పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన పాఠశాల విద్యార్థినులు







- జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో మహిళ లు
- విద్యార్థినులతో మమేకమైన అదనపు ఎస్పీ పి.సౌమ్యలత
- బాలల రక్షణకు ఉపయోగపడే టోల్ ఫ్రీ నంబర్లు
- చట్టాలు పట్ల విద్యార్థినులకు అవగాహన కల్పిం చిన పోలీసులు

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, మార్చి 6 :**
పోలీసులు వినియోగిస్తున్న ఆయుధాలు, సాంకే తికత, డ్రోన్స్, కమ్యూనికేషను పరికరాల గురిం చి ఆసక్తిగా పోలీసు అధికారులను అడిగి తెలు సుకున్న విద్యార్థినులు,రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా,ఆదేశాలతో జిల్లాలో నిర్వహి స్తున్న మహిళా సాధికారత వారోత్సవాల్లో భా గంగా పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాల విద్యా ర్థినులు మార్చి 6న జిల్లా పోలీసు కార్యాలయా న్ని సందర్శించగా, వారికి జిల్లా పోలీసుశాఖ నిర్వహిస్తున్న వివిధ రకాల విధుల, ఆయుధా లు, సాంకేతికత గురించి అవగాహన కల్పించా మని జిల్లాఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్క రించుకొని జిల్లా వ్యాప్తంగా మార్చి 1 నుండి 7 వరకు మహిళా సాధికారత వారోత్సవాలను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థి నులకు పోలీసుశాఖ వినియోగిస్తున్న వివిధ ఆ యుధాలు, సాంకేతికత, కమ్యూనికేషను, డ్రోన్స్, బి.డి.టీమ్స్, బాడీ వోర్న్ కెమెరాలు, ట్రాఫిక్ పోలీ సులు విధి నిర్వహణలో ఉపయోగిస్తున్న వివిధ రాకలైన పరికరాలు గురించి విద్యార్థినులకు వి వరించి, పోలీసుశాఖ పట్ల విద్యార్థులను చైత న్యపర్చామన్నారు. జిల్లా పోలీసు కార్యాలయా న్ని సందర్శించేందుకు విచ్చేసిన పోలీసు వెల్ఫేర్ ఆంగ్ల పాఠశాల విద్యార్థినులతో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత మమేకమై, విద్యార్థినులతో మా ట్లాడి, వారి ఆసక్తిని గమనించి, వారు వేసిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పి, వారిని ఉత్సాహ పరిచారు. అనంతరం, విద్యార్థునులను జిల్లా పోలీసు కార్యాలయంలోకి అనుమతించి పోలీ సు కార్యాలయంలో వివిధ విభాగాలైన వుమన్ హెల్ప్ డెస్క్ (రిసెప్షన్), డిస్ట్రిక్ట్ క్రైం రికార్డు బ్యూ రో, ఐటి కోర్ టీం, ఎఆర్ ఆఫీసు, జిల్లా పోలీసు కార్యాలయం, ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీం, స్పెషల్ బ్రాంచ్ లను సందర్శించే అవకాశం కల్పించి, వా రు నిర్వర్తించే విధులు, మహిళలు, బాలల రక్ష ణకు పోలీసుశాఖ చేపడుతున్న భద్రత చర్యల ను, చట్టాలను విద్యార్థినులకు వివరించామని జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విద్యార్థినులు, మ హిళలు, బాలల రక్షణకు,ఆపద సమయాల్లో పోలీసుల సహాయం పొందేందుకు ఉపయో గపడే డయల్ 100/112, చైల్డ్ హెల్ప్ లైను 1098, ఉమెన్ హెల్ప్ లైను 181, సైబరు క్రైం ఫిర్యాదు కొరకు 1930 టోల్ ఫ్రీ నంబర్లు పట్ల అవగాహన కల్పించామన్నారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లను ఆయా ప్రాంతాల్లోని విద్యార్థినులు సందర్శించి, పోలీసులు నిర్వర్తించే విధులు, వినియోగించే ఆయుధాలు, సాంకేతికత, కమ్యూనికేషను, చట్టాలు గురించి, రక్షణగా నిలిచే టోల్ ఫ్రీ నం బర్లు పట్ల అవగాహన కల్పించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.జిల్లా కేంద్రంలోని మ హిళా పోలీసు స్టేషనులో మార్చి 8న మహిళా దినోత్సవ ముగింపు వేడుకలను నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ, చిత్ర లేఖనం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు ప్రశంసా పత్రాలను, బహుమతులను ప్రధానం చేస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, డిపిఓ ఎఓ పి.శ్రీనివాసరావు, డిసిఆర్బి సిఐ శంకర్రావు, మహిళా పిఎస్ సిఐ ఈ.నర్సింహమూర్తి, ఎస్ఐ రాజేష్, ఆర్ఎస్ఐ వర ప్రసాద్, పాఠశాల ఉపా ధ్యాయులు ఉజ్వల, యశోద, దంతి పాల్గొన్నా రు.

# నందా ఉపాధ్యాయురాలు నిత్యం పాఠశాలకు గైర్హాజరు.

**పర్యవేక్షణలోలేని జిల్లా విద్యాశాఖ ఉన్నత అధికారులు.**

**అరకులోయ పెన్ పవర్ 6 :**విద్యాభివృద్ధి లక్ష్యాలను నీరు కారిస్తూ ఇష్టీరాజ్యంగా వ్యవహరిస్తు, విద్యార్థుల బంగారు భవిష్యత్తును అంధకారంలో నెట్టేస్తున్నారు. దీనికి నిదర్శనమే అరకులోయ మండలం ఇరగాయి పంచాయతీ నందా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలుగా పేర్కొనవచ్చు, పాఠశాలలో సునారు 25 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు, విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఇప్పటివరకు వారానికి గురువారం ఒక్క రోజు మాత్రమే పాఠశాలకు హాజరవుతున్నారని స్థానిక గ్రామస్తులు తెలుపుతున్నారు.నిత్యం విధులకు డుమ్మాకొడుతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు, విద్యార్థుల భవిష్యత్తు చీకటిమయం చేస్తున్నారని. భాషా విద్య వలంటరితో మిగతా రోజులు పాఠశాలను తెరిచి ఉంచుతున్నారని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. నందా ప్రాథమిక పాఠశాలలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయురాలు కూడా ఇదే ధోరణి వ్యవహరించి విధులకు నిత్యం డుమ్మా కొట్టారని. విద్యార్థుల భవిష్యత్ నాశనం చేశారనీ వారు విచారం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు కూడా పాఠశాలకు వెళ్లకుండా విధులకు డుమ్మా కొడుతున్నారని.విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారైందని విచారం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన భాషలో విద్యను బోధించే భాషా వాలంటరీ 1నుండి 5 వ తరగతి వరకు అన్ని సబ్జెట్లో అన్ని తరగతుల వారికి బోధించగలరా ? అని తల్లితండ్రులు విచారం వ్యక్తం చేస్తున్నారు. విద్యా వ్యవస్థ పై ఉన్నత అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులు మండిపడుతున్నారు, దీర్ఘకాలికంగా విధులకు డుమ్మా కొడుతున్న నందా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పై మండల విద్యాశాఖ ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, నంద పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు పై తల్లిదండ్రులు ఆందోళన చెందటమే కాకుండా వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని విచారం వ్యక్తం చేస్తున్నారు, జిల్లా ఉన్నతాధికారులు ప్రాథమిక పాఠశాలలో సందర్శించకపోవడం, ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేకపోవడంవల్లనే విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంలా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు, పాఠశాల ఉపాధ్యాయురాలు పనితీరుపై గ్రామస్తుల నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పాత్రికేయులు మార్చి నెల 4 నంద ప్రాథమిక పాఠశాలలో పర్యటించి గ్రామస్తులతో పరిశీలించగా ప్రతీ గురువారం మాత్రమే పాఠశాలకు టీచర్ వస్తున్నారని, మిగతా రోజులు భాషా విద్య వాలంటరీ పనిచేస్తున్నారని గ్రామస్తుల ద్వారా తెలిసింది. ఫిబ్రవరి 28 తేదీ నుండి మార్చి 4వ తేదీ వరకు పాఠశాల మూతపడి ఉన్నట్లు పాఠశాల నోటీసు బోర్డు ద్వారా పాత్రికేయులు గమనించిన విషయం పాఠశాల ఉపాధ్యాయులకు ప్రశ్నించగా ఆమె పొంతనలేని సమాధానం ఇచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రుల వివరణ కోరగా పాఠశాల ఉపాధ్యాయురాలు నిత్యం డుమ్మా కొడుతున్నారని వారు తెలిపారు, గిరిజన విద్యార్థులతో చలగాటమాడుతున్న నందా పాఠశాల ఉపాధ్యాయురాలు పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని,నిరంతరం విద్యాభివృద్ధి కోసం పనిచేసే ఉపాధ్యాయులు మాకు కావాలని నందా గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, గిరిజన బాల బాలికల విద్యాభివృద్ధిని పరిగణనలోకి తీసుకొని, నందా పాఠశాల ఉపాధ్యాయురాలు పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని, విధులకు డుమ్మాకొడుతు, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయురాలు పై జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ దృష్టి సాధించాలని, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.మండల విద్యాశాఖ అధికారికు వివరణ కోరగా, విధులకు డుమ్మా కొడుతున్న, నందా పాఠశాల ఉపాధ్యాయులుకు మేమో అందించి జీతాలు నిలుపుదల చేస్తామని, జిల్లా విద్యా శాఖ అధికారులకు సమాచారం అందిస్తామని వారు తెలిపారు.



# వయోవృద్ధులకు, వితంతులకు పెన్షన్ మంజూరు చేయాలి

**మండల సిపిఎం నాయకులు పి భీమరాజు, వి లైకొన్.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 06.**మండలంలో గల వయోవృద్ధులకు, వితంతులకు పింఛన్లు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ నేతలు పి భీమరాజు, వి లైకొన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపధ్యంలో కూటమి ప్రభుత్వం తక్షణమే పెన్షన్లు పునరుద్ధరణ చేయాలని కరిముక్కిపుట్ గ్రామ సచివాల కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ.. గతంలో భర్త చనిపోతే భార్యకు, భార్య చనిపోతే భర్తకు ఒక నెల రోజుల్లోనే వితంతు పెన్షన్ ఇచ్చేవారని, కాని కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కావస్తున్న ఒక వితంతు పెన్షన్ మంజూరు చేయకపోవటం శోచనీయం అన్నారు. మండల పరిధిలో గల జర్రెల పంచాయితీలో ఆరుగురు వితంతులకు, పదిమంది వయోవృద్ధులు ఉన్నప్పటికీ గత తొమ్మిది నెలలుగా పెన్షన్ అందక తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నాని వారు విచారం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కూటమి నేతలు అధికారంలో వచ్చిన తక్షణమే 50 ఏళ్లు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ వృద్ధులకు ఇంటింటికి పెన్షన్ పంపుతామని, వితంతువులకు పెన్షన్ మంజూరు చేస్తామని ప్రచారం నిర్వహించి ఇప్పటివరకు ఒక్క దరఖాస్తు కూడ తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తక్షణమే కూటమి ప్రభుత్వం స్పందించి అర్హులైన వారి పింఛన్ దరఖాస్తులు స్వీకరించి పింఛన్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె హరిబందు, పరశురాం, జర్రెల పంచాయితికి చెందిన పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మృతి చెందిన హెూంగార్డు కుటుంబానికి 'చేయూ త'

- రూ.3,24,470/-ల చెక్ ను అందజేసిన జిల్లా ఎస్పీ
- హెూంగార్డు కుటుంబ సంక్షేమానికి కృషి చేస్తామ న్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,



**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, మార్చి 6 :**
విజయనగరం జిల్లా పోలీసుశాఖలో హెూంగా ర్డుగా పని చేసి, ఇటీవల మరణించిన హెూంగా ర్డు కుటుంబానికి"చేయూత"ను అందించేందుకు హెూంగార్డు సిబ్బంది ప్రోగు చేసిన ఒక్క రోజు డ్యూటీ అలవెన్సు చెక్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మార్చి 6 న జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు, జిల్లా ఎస్పీ వకు ల్ జిందల్, మాట్లాడుతూ – పోలీసుశాఖలో పని చేస్తూ ప్రమాదవసాత్తు లేదా ఆకస్మికంగా లేదా అనారోగ్యంతో మరణించిన హెూంగార్డు కుటుం బాలు అర్ధంతరంగా తమ కుటుంబంలో వ్యక్తిని
కోల్పోయి, ఆర్థికంగా నష్టపోయిన సమయంలో వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనేందుకు హెూంగార్డ్సు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, ఒక్క రోజు డ్యూటీ అలవెన్సు మొత్తాన్ని ప్రోగు చేసి,వారి కుటుంబాలకు "చేయూత'గా అం దజేయడం అభినందనీయమన్నారు.ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసు ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగడంతోపాటు, వారి కుటుంబా లకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. విజయనగ రం జిల్లాలో హెూంగార్డుగా ఎంపికై, విధులు ని ర్వహిస్తూ వి.వెంకటరావు అనారోగ్య కారణాల తో డిసెంబరు 26న మరణించగా, వారి కుటుం బాన్ని ఆర్థికంగా ఆదుకొనేందుకు 'చేయూత'గా హెూంగార్డ్సు సమకూర్చిన ఒక్క రోజు డ్యూటీ అలవెన్సు రూ.3,24,470/- ల చెక్ ను సతీమణి వి.సత్యవతి గార్కి జిల్లా ఎస్పీ పోలీసు కార్యాల యంలో అందజేసారు. భర్త మరణానంతరం అ తని సతీమణి వి.సత్యవతిని ఇప్పటికే హెూంగా ర్డుగా నియమించామని,ప్రస్తుతం శిక్షణలో ఉన్న ట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, హెూంగార్డ్సు ఇన్చార్జ్ ఆర్ఐ ఆర్.రమేష్ కుమా ర్, డిపిఓ సూపరింటెండెంట్ ఎ.ఎస్.వి.ప్రభాక రరావు మరియు పోలీసు కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాలు రికార్డులు తనిఖీలు

- అన్నవరం తమ్మింగుల గ్రామపంచాయతీలు
- ఎంపీడీవో యు వి ఎస్ శ్రీనివాసరావు





**చింతపల్లి పెన్ పవర్ మార్చి 6.** చింతపల్లి మండలం, అన్నవరం తమ్మింగుల పంచాయతీనిసందర్శించినట్లు ఎంపీడీవో యు వి ఎస్ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ్మింగుల పంచాయతీ పరిధిలోని సంపద కేంద్రాలను తనిఖీ చేసి గ్రామంలోని ఇంటింటికి తిరిగి తడి చెత్త, పొడి చెత్త సేకరించి వేరు చేయాలని సూచించినారు . అలాగే తడి చెత్త వర్మికం పోస్ట్ తయారీ కొరకు ఆదేశించామన్నారు . తమ్మింగుల, అన్నవరం గ్రామ సచివాలయం సందర్శించి రికార్డులను పరిశీలించామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న వివిధ సర్వేలపై సూచనలు జారీచేశామన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా దోషులను కఠినంగా శిక్షించాలి



శాసనసభలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 6** :గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పేదవాడికి అంద వలిసిన రేషన్ బియ్యాన్ని కాకినాడను కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు అక్రమంగా తరలించిన దోషులను కఠినంగా శిక్షించాలని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు గురువారం శాసనసభలో ప్రశ్నోత్తర సమయంలో ప్రశ్నించారు.

ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లాడుతూ పేదవాడికి అందవలసిన రేషన్ బియ్యాన్ని గత వైసిపి ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కలిసి లక్షల టన్నుల బియ్యాన్ని కాకినాడ కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు తరలించి వేల కోట్ల రూపాయలను ప్రభుత్వ ప్రజాధనాన్ని దోచుకున్నారని, సివిల్ సప్లై చైర్మన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా తన కుటుంబ సభ్యులనే పెట్టుకుని మానస క్వాలిటీ ఎంటర్ప్రైజెస్ ద్వారా రేషన్ బియ్యంను ఇతర దేశాలకు తరలించారని, ప్రతిపక్ష పార్టీగా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన గత పాలకులు స్పందించలేదని, తూతు మంత్రముగా కింద స్థాయిలో కొంతమంది వ్యక్తులపై కేసులు నమోదు చేసి జగన్ రెడ్డికి ద్వారంపూడి దోపిడీకి గత పాలకులు అధికారులు సహకరించారని, కాబట్టి గత వైసిపి ఐదేళ్ల పాలనలో కాకినాడ కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు తరలించిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కుంభకోణంపై దర్యాప్తు చేపట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పౌరు సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ బియ్యం అక్రమ రవాణాన్ని పూర్తిగా అరికట్టడం జరిగిందని, గత పాలకులు చేసిన రేషన్ బియ్యం అక్రమ రవాణాపై లోతుగా దర్యాప్తు చేపట్టి దోషులను త్వరలోనే శిక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు

# ఆశ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలి. సిఐటియు




**అరకులోయ పెన్ పవర్ 6** :ఆశ కార్యకర్తలకు వేతనం పెంచేంతవరకు ఉద్యమం ఆగదని, ఆశ కార్యకర్తలకు తక్షణమే జీతాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు ఆధ్వర్యంలో గురువారం అరకులోయ మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని శ్రమ తగ్గ వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం చలో విజయవాడ కార్యక్రమాన్ని ప్రభుత్వం పోలీసులు చేత నిర్బంధించడం దుర్మార్గమని తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో గురువారం అరకు మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం తీరుకు నిరసనగా పెద్ద ఎత్తున ర్యాలీ, తాసిల్దార్ కార్యాలయం ఆశ కార్యకర్తలు వద్ద ధర్నా నిర్వహించారు. ఆశా కార్యకర్తలకు గత ఆరు సంవత్సరాల నుండి వేతనాలు పెంచలేదని. దీంతో రోజురోజుకు మార్కెట్లో నిత్యవసర సరుకు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఈ భారాన్ని ఆశా కార్యకర్తలు భరించలేకపోతున్నారని తెలిపారు చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ కష్టంగా ఉందని అన్నారు. ఆశ కార్యకర్తలకు కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన గ్రాడ్ డ్యూటీ, మేటర్నిటీ లీవ్, ఉద్యోగ విరమణ వయసు పెంపు జీవోను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వం ఆయములో కార్మిక ఉద్యమాల పట్ల నిర్బంధ వైఖరి ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని తెలిపారు. కష్టజీవులు, పేదలు, ఉద్యోగస్తుల పోరాటాలు అణిచివేసే ఏ ప్రభుత్వం అధికారులో కొనసాగలేదని హెచ్చరించారు. కార్మిక పోరాటాల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరి మారలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు, కొండమ్మ, నాగమణి, సుందరమ్మ స్వామి చంప ఆదివాసి గిరిజన సంఘం మండల నాయకులు కే రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు. సతీష్



**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 6.** జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు గోపాలపురం తెలిపారు. గోపాలపురం దేవరపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రమాదాలను నివారించేందుకు జాతీయ రహదారికి ఇరువైపులా శుభ్రం చేస్తున్నామన్నారు. గతంలో కురిసిన వర్షాలకు రోడ్డు వెంబడి ఉన్న చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి వాహనదారులకు కొంత ఇబ్బంది కలిగిస్తున్నాయన్నారు. ముఖ్యంగా మలుపు తిరిగే ప్రదేశాల్లో ఇవి ఉండడం వల్ల వాహనదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకుంటుందన్నారు. వాటిని నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. యంత్రాల సహాయంతో జాతీయ రహదారికి ఇరువైపులా శుభ్రం చేస్తున్నామన్నారు. గోపాలపురం మండలం జగన్నాధపురం గ్రామం నుండి ఈ పనులు ప్రారంభించామన్నారు. వాహనదారులు పరిమిత వేగంతో వాహనాలను నడపాలని ఎస్సై కోరారు.

# దువ్వాడ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

రాష్ట్ర అగ్ని కుల క్షత్రియ డైరెక్టర్ తిరుమాని కుమార్ స్వామి



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 6** :రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై ఎమ్మెల్సీ దువ్వాడ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర అగ్ని కుల క్షత్రియ డైరెక్టర్ తిరు మాని కుమార్ స్వామి తీవ్రంగా ఖండించారు, గురువారం ఆయన కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో ఆయన స్వగృహం వద్ద ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని తిట్టమని మీకు ఆ స్క్రిప్ట్ ఎవరు పంపించారని, ఆ స్క్రిప్ట్ చదవటానికి మీకు ఎంత ఇచ్చారు చెప్పండి. ఇప్పటికి స్వపక్షము లో విపక్షముల ప్రజా సమాసాలపై పోరాటం కొనసాగిస్తున్న జనసేన పార్టీ మాత్రమే అని వైఎస్ఆర్సిపి పార్టీ కాదని
ప్రతిపక్ష హెూదా అనేది అడుక్కోకూడదు అది ప్రజా అభిమానం తో సంపాదించుకోవాలని కానీ మీకు ప్రజలు మిమ్మల్ని మీ పార్టీ ని తిరస్కరించారని,
ఒక్కసారి అధికారం ఇచ్చినందుకే రాష్టాన్ని బ్రష్టు పఠించారు , ఆలయాలు ద్వాంసం చేసారు , ఆర్థిక విధ్వంసం చేసారు, రౌడీలను , క్రిమినల్స్ ను , సంఘవిద్రోహ శక్తులను పెంచి పోషించారు . జరిగిన నష్టాన్ని పూడ్చి మళ్లీ రాష్టాన్ని ప్రగతి పదం నడిపించే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి వాగ్దానాని నెరవేరుస్తుందని
మీ నాయకుడు జగన్ కోసం కాకుండా ప్రజల కోసం పని చేసుంటే మీకు ఈ పరిస్థితి వచ్చేది కాదు , ఇప్పటికైనా బుద్ధి తెచుకోకుంటే మీరు మీ పార్టీ కనుమరుగైపోవటం కాయం. మీ నీచ,స్వార్ధ రాజకీయాలు మాని ప్రజల కోసం పనిచేసి రాష్ట్ర అభివృద్ధి కి సహకరించాలని సూచించారు.

# బొరగంలో గృహం పై పడ్డ భారి చింత చెట్టు

తప్పిన పెను ప్రమాదం.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 06.** మండలంలో గల బాబుసాల పంచాయితీ బోరగం గ్రామంలో వంతాల నీలకంఠం గృహంపై భారీ చింత చెట్టు బుధవారం తెల్లవారు జాము విరిగి పడింది. వివరాల ప్రకారం.. గ్రామంలో గల వంతాల నీలకంఠం కుటుంబీకులు బుధవారం రాత్రి ఇంటి బయట నిద్రిస్తున్న సమయంలో తెల్లవారు జాము 4 గంటల సమయంలో హఠాత్తుగా భారీ చింత చెట్టు ఇంటిపై కూలడంతో గృహం పూర్తిగా ధ్వంసమైంది. చింత చెట్టు కూలిన సమయంలో ఇంటి లోపల నిద్రిస్తుంటే వారి ప్రాణ నష్టం జరిగి ఉండేదని, ఇంటి బయట పడుకోవటంతో ప్రాణాలతో బయట పడ్డామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటిపై చింత చెట్టు పడటంతో ఇల్లు ధ్వంసమై తలదాచుకోవడానికి గృహం లేకుండా పోయిందని నీలకంఠం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు స్పందించి తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని అన్నారు. చింతచెట్టు ఇంటిపై పడి ఇంటి మొత్తం శిథిలమైపోయిందని, ఇంటి లోపల భార్యా పిల్లలతో ఐదుగురు పడుకుని ఉంటే అందరూ చనిపోయి ఉండేవారమని, చెట్టు కూలిన శబ్దం విని హఠాత్తుగా గుండె ఆగిపోయిన పని అయిందని ఆవేదన వ్యక్తంచేశారు. మండల రెవెన్యూ శాఖ, మండల హౌసింగ్ శాఖ సిబ్బంది స్పందించి ఆదుకోవాలని వారు వేడుకున్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహెూత్సవానికి భారీ ఏర్పాట్లు.



**కిర్లంపూడి,పెన్ పవర్,మార్చి 6:** మండల కేంద్రమైన కిర్లంపూడిలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఎనిమిదవ వార్షిక కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 9 నుండి 14వ తేదీ వరకు నిర్వహించే కళ్యాణ మహెూత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ చైర్మన్ పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో ఆలయం వద్ద పందిరి వేయుటకు గురువారం కొబ్బరికాయ కొట్టి ముహూర్తం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పెంటకోట నాగబాబు మాట్లాడుతూ ఈ నెల 10 న ఆలయ వద్ద స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కళ్యాణ మహెూత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపా కటాక్షములు పొందాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డీఎల్పీవో సంపద కేంద్రాలు సందర్శన







**కాజులూరు,పెన్‌పవర్,మార్చి6:** మండల పరిధిలోని చెత్త సంపద కేంద్రాలను గురువారం డీఎల్పీవో అన్నామని బృందం సందర్శించి ,పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఆమె ముందుగా శలపాక గ్రామంలోని ఎస్ డబ్ల్యూఎం షెడ్ పరిశీలించారు.పొడి చెత్త,తడి చెత్తను గ్రామంలో డోర్ టు డోర్ సేకరించి షెడ్‌కు తరలించి వర్మీ కంపోస్టు తయారు చేయాలన్నారు. చెత్తన సేకరించి వర్మీ కంపోస్టు తయారు చేయు విధానాన్ని ఆమె క్లప్ మిత్రాలకు అవగాహన కల్పించారు.అనంతరం తణుకువాడ, చేదువాడ, కాజులూరు తదితర గ్రామాల్లో ఆమె చెత్త సంపద కేంద్రాలను పరిశీలించి పంచాయతీ సిబ్బందికి పలు సూచలను తెలియజేశారు.అలాగే ప్రతీ గ్రామంలో హౌస్ టాక్స్ మార్చి నెలాఖరుకు పూర్తిచేయాలన్నారు.శలపాక గ్రామపంచాయతీలో డీఎల్పీవో పంచాయతీ సిబ్బందితో సమీక్షించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతుల గనిరాజు,పంచాయతీ కార్యదర్శి డి.ప్రతాప్,వెల్ఫేర్ అసిస్టెంట్ పి.సుధాకర్, డి.ఎ భాస్కర్ రావు,ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగేశ్వరరావు,మహిళా పోలీస్,తదితరులు పాల్గొన్నారు. అనంతరం గొల్లపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో శానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు, క్లాప్ మిత్రా సిబ్బందికి సూచించారు.హౌస్ టాక్స్ నెలాఖరకు నూరు శాతం వసూళ్లు చేయాల్సిందేనని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్యదర్శులు కర్రి ఈశ్వరి, కె అనంతలక్ష్మి, బి హేమ దేవి,డి ప్రతాప్, కె రవి,కె సూరిబాబు,ఎండి జలాల్,ఎం శ్రీనివాస్,ఏవో వెంకటరెడ్డి, డీపీఆర్సీ రమాకృష్ణ, ఈవోపీఆర్డీ ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు కేంద్రకాఫీబోర్డుచైర్మన్ ఎం జె దినేష్ పర్యటన

జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ తో సమీక్ష

కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు

జైతి ప్రభాకరరావు:-



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 6:** కేంద్ర కాఫీ బోర్డు చైర్మన్ ఎం. జె. దినేష్ నేడు(శుక్రవారం) పాడేరు వస్తున్నట్లు కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు మరియు బిజెపి పాడేరు అసెంబ్లీ కో కన్వీనర్ జైతి ప్రభాకరరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కాఫీ రైతులను నేరుగా కలిసే కార్యక్రమంలో భాగంగా ఒరిస్సాలోని భువనేశ్వర్, పూరి, కోరా ఫుట్ మీదుగా అరకు లోని సిమిలిగూడ,.అనంతరం నేడు పాడేరు చేరుకుని కేంద్ర ప్రభుత్వం గిరిజన కాఫీ రైతులకు అందిస్తున్న వివిధ ప్రోత్సాహకాలు , ధరలు, ఆర్గానిక్ కాఫీ దిగుబడులు, రైతుల సందేహాలను నివృత్తి చేయడం వంటి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మరియు కాఫీ బోర్డు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారన్నారు. నియోజకవర్గంలోని కాఫీ రైతులు, బిజెపి, టిడిపి, జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు .

# పర్యటక ఆకర్షణగా సాగర్ నగర్ బీచ్ సుందరీ కరణ గంటా

**రూ. 15.65 కోట్లతో ప్రతిపాదనలు**

**రూ. 4 కోట్లతో రెండు ఈటర్స్ జోన్లు**



**భీమిలి, పెన్ పవర్, మార్చి 6** :నగర వాసులతో పాటు విశాఖ వచ్చే పర్యాట కులను దృష్టిలో ఉంచుకుని బీచ్ ప్రాజెక్టులు డిజైన్ చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీని వాసరావు సూచించారు. సాగర్ నగర్ బీచ్ సుందరీకరణ, సాగర్ నగర్, రుషికొండ ప్రాంతా ల్లో ఈటర్స్ జోన్ల ప్రతిపాదనలను జీవీఎంసీ అధి కారులు గురువారం ఎమ్మెల్యేకు వివరించారు. రూ. 15.65 కోట్లతో సాగర్ నగర్ బీచ్ లో 800 మీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేప ట్టనున్నారు. సాగర్ నగర్, రుషికొండలలో ఒక్కో టి రూ.2 కోట్లతో రెండు ఈటర్స్ జోన్లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ నిధుల్లో రూ. 50 లక్షల చొప్పున కేంద్ర ప్రభుత్వం అందించనుంది. అలాగే ఇస్కాన్ టెంపుల్ ఎదురుగా రూ.9 కోట్ల తో 20 ఎకరాల్లో ప్రతిపాదించిన బీచ్ సుందరీక రణ పనుల ప్రతిపాదనలకు తుది ఆమోదం రావాల్సి ఉంది. పర్యాటకులను ఆకట్టుకునేలా, విశాఖ ప్రతిష్టను ఇనుమడింపజేసేలా సుందరీక రణ పనులు ఉండాలన్నారు. సుందరీకరణ పనులు, ఈటర్స్ జోన్లకు సంబంధించిన డిజై న్లకు అవసరమైతే మార్పులు చేయాలని గంటా పేర్కొన్నారు. ఈటర్స్ జోన్ల ప్రతిపాదిత ప్రాంతా లను స్వయంగా సందర్శిస్తానని చెప్పారు. జీవీ ఎంసీ జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ శాంతి రాజు పాల్గొన్నారు.

# వివేకా హత్య కేసు మరో సాక్షి మృతి

**కడప, మార్చి 6, పెన్ పవర్:** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరో ప్రధాన సాక్షి చనిపోయారు. వివేకా ఇంటి వాచ్‌మెన్ రంగన్నఅనారోగ్యంతో బాధపడుతూ కడప రిమ్స్ ఆస్పత్రిలో చనిపోయారు. వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు రంగన్న ఇంటి వాచ్ మెన్ గా ఉన్నారు. ఈ కేసులో పలుమార్లు రంగన్నను సీబీఐ అధికారులు ప్రశ్నించి స్టేట్ మెంట్ నమోదు చేశారు. వివేకా ఇంటి వాచ్ మెన్ రంగన్నను మొదట ఎవరూ పట్టించుకోలేదు కానీ..సీబీఐకి ఆయన ఇచ్చిన వాంగ్మూలం మాత్రం సంచలనం సృష్టించింది. ఎర్రగంగిరెడ్డి, ఉమా శంకర్ రెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి కలిసి వివేకను హత్య చేశారని 164 స్టేట్‌మెంట్‌లో రంగన్న చెప్పారు. ఏ 1 నింది?తుడు దస్తగిరి అప్రూవర్‌గా మారాడు. ఇదే కేసులో నిందితుడుగా ఉన్న కల్లూరు గంగాధర రెడ్డి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. శ్రీనివాసరెడ్డి మరో అనుమానితు? కూడా అనుమానాస్పదంగా చనిపోయారు. మృతదేహానికి కుట్లు వేసిన..వేయించిన వైద్యులు ఈసీ గంగిరెడ్డి, వైఎస్ అభిషేక్ రెడ్డి కూడా చనిపోయారు. ఇప్పుడు రంగన్న కూడా చనిపోవడంతో సాక్షులంతా వరుసగా చనిపోతున్నారన్న అభిప్రాయం ఏర్పడుతోంది. వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షి కావడం వల్ల ఆయనకు 1+1 భద్రత కల్పించారు. కీలక సాక్షులంతా చనిపోతున్నా..కేసుల్లో మాత్రం అడుగు ముందుకు పడటం లేదని ఆరు నెలల్లో కేసు విచారణ పూర్తి చేయాలని వైఎస్ సునీత ఇటీవల తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. సునీత దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన ప్రత్యేక ధర్మాసనం విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ కేసు సీబీఐ కోర్టుకు బదిలీ అయి రెండేళ్లయినా విచారణ ప్రారంభంకాలేదని . అందువల్ల 6 నెలల్లో విచారణ పూర్తయ్యేలా ఆదేశాలివ్వాలంటూ సునీతారెడ్డి పిటిషన్లో కోరారు. ఈ కేసు విచారణ జరగకుండా నిందితులు ప్రయత్నిస్తున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది ఎస్.గౌతం వాదనలు వినిపించారు. ప్రస్తుతం ఇంకా కోర్టు నుంచి కాగితాలు తీసుకునే దశలోనే ఉన్నారని సునీత వాదిస్తున్నారు. దాదాపు 13



లక్షల ఫైళ్లు ఉండగా అందులో 13,000లు కూడా తెరవలేదన్నారు. ఇంత ఆలస్యంగా ఉంటే కేసు విచారణ ఏళ్లు పడుతుందన్నారు. ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధుల కేసులపై ప్రత్యేక విచారణ చేపట్టేలా చూడాలంటూ సుప్రీంకోర్టు అన్ని హైకోర్టులకు ఆదేశాలు జారీ చేసింది ప్రధాన న్యాయమూర్తితో కూడిన ప్రత్యేక ధర్మాసనం ప్రజాప్రతినిధుల కేసుల పురోగతిని పర్యవేక్షిస్తోందని ఈ పిటిషన్ కూడా ప్రత్యేక ధర్మాసనం ముందుంచాలని రిజిస్ట్రీని న్యాయమూర్తి ఆదేశించారు. త్వరలో ఈ పిటిషన్ విచారణకు రానుంది. 2019 ఎన్నికలకు ముందు పులివెందులలోని తన నివాసంలోనే వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. మొదట ఆయనకు గుండెపోటు వచ్చిందని... రక్తపు వాంతులు చేసుకున్నారని ప్రచారం చేశారు. అయితే ఆయనను చాలా దారుణంగా నరికి చంపారని ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. దాంతో తర్వాత హత్యకేసుగా మారింది. ఈ వ్యవహారంలో ఇప్పటికీ విచారణ పూర్తి కాకపోవడం .. నిందితులు ఇంకా ధైర్యంగా బయట తిరుగుతూండటం రాష్ట్రంలో చర్చనీయాంశమవుతోంది.

# అధికారుల మధ్య సమన్వయ లోపం..

## ముందుకు సాగని పనులు

**విశాఖపట్టణం, మార్చి 6, పెన్ పవర్:** విశాఖపట్నంలో అంతర్జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు కోసం వైసీపీ హయంలో భూమిని కేటాయించినా వాటిని అప్పగించ పోవడం చర్చనీయాంశంగా మారింది. విశాఖలో రూ.700కోట్ల ఖరీదు చేసే భూముల్ని అంతర్జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు చేయడం కోసం వైసీపీ ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం నిర్ణయించిన ధరను చెల్లించినా భూములను వారికి అప్పగించ లేదు. ఈ క్రమంలో భూకేటాయింపుతో పాటు పలు అంశాలతో మరో ఫైల్ సిద్ధం చేసి సర్క్యులేషన్‌లో పెట్టడం చర్చనీయాంశంగా మారింది.వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో విశాఖపట్నంలో బెంగుళూరుకు చెందిన ఇంటర్నేషనల్ స్కూల్‌కు మధురవాడ ప్రాంతంలో భూ కేటాయింపులు జరిగాయి. సార్వత్రిక ఎన్నికలకు కొద్ది నెలల ముందు 2023 డిసెంబర్ 22న భూ యాజమాన్య హక్కులను బదలాయిస్తూ ఏపీ రెవిన్యూ శాఖ జీవో నంబర్ 606 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.గతంలోనే ఈ భూముల్ని విక్రయించాలని భావించినా పలు కారణాలతో ప్రభుత్వం వెనకడుగు వేసింది. అప్పటికే విశాఖలో భూములను అధికార పార్టీ నేతలు కబ్జా చేస్తున్నారనే ఆరోపణలు, ప్రభుత్వ భూముల్ని కారుచౌకగా విక్రయిస్తున్నారంటూ కోర్టు కేసులు నమోదు కావడంతో నాటి ప్రభుత్వం వెనకడుగు వేసింది. ప్రభుత్వ భూముల కేటాయింపుకు సంబంధించిన విధివిధానాలకు అనుగుణంగా భూముల కేటాయింపు వ్యవహారం సాగింది. ప్రభుత్వ భూమిని విక్రయిస్తే రాజకీయంగా ఇబ్బంది అవుతుందని భావించి పాఠశాల ఏర్పాటుకు నిర్వాహకులకు యాజమాన్య హక్కుల్ని షరతులపై బదలాయించారు.వైసీపీ ప్రభుత్వ హయంలో విశాఖపట్నంను రాజధాని చేయాలని చివరి వరకు ప్రయత్నాలు జరిగాయి. రాజధాని నిర్మాణంపై వివాదాలు తలెత్తడం, న్యాయస్థానాల్లో తలెత్తిన అభ్యంతరాలు నేపథ్యంలో రాజధాని తరలింపు సాధ్యపడలేదు. విశాఖకు అన్ని హంగులు ఉండాలనే లక్ష్యంతో బెంగుళూరుకు చెందిన ప్రముఖ విద్యా సంస్థకు భూ కేటాయింపులు చేశారు. విశాఖపట్నం నగరాన్ని రాజధాని చేయాలనే లక్ష్యంలో భాగంగా ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో భూ కేటాయింపులు జరిగాయి.విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ప్రతిపాదనల మేరకు విశాఖపట్నం రూరల్ మండలంలోని మధురవాడ గ్రామంలోని సర్వే నంబర్ 427/1లో ఉన్న 11.25 ఎకరాల భూమిని బెంగుళూరుకు చెందిన ఇంటర్నేషనల్ స్కూల్‌కు చదరపు గజం రూ.65వేల చొప్పున కేటాయించాలని ప్రతిపాదించారు. 2012లో రెవిన్యూ శాఖ భూ కేటాయింపులపై ఖరారు చేసిన విధివిధానాల ఆధారంగా కలెక్టర్ ఈ ప్రతిపాదన చేశారు. జిల్లా కలెక్టర్ ప్రతిపాదన సమర్పించే సమయానికి ఆ ప్రాంతంలో భూమి మార్కెట్ ధర ఎకరా రూ. 31.46కోట్లు ఉంది.విశాఖపట్నం జిల్లా కలెక్టర్ చేసిన ప్రతిపాదనలపై 2023 డిసెంబర్ 6న ఏపీ ల్యాండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ సమావేశంలో చర్చించారు. కలెక్టర్ ప్రతిపాదనల మేరకు మధురవాడలో ప్రభుత్వ భూముల యాజమాన్య హక్కుల బదలాయింపుకు షరతులతో కూడిన అమోదం లభించింది.ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ పేరిట విశాఖపట్నంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు సదరు భూమిని కేటాయించేందుకు కమిటీ అమోదం తెలిపింది. కమిటీ అమోదం తెలిపే సమయానికి మధురవాడలో ఉన్న భూమి ఖరీదు రూ.707కోట్లు ఉంటుందని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ప్రభుత్వ భూమి కేటాయింపుకు బదులుగా విద్యాహక్కు చట్టంలో భాగంగా 25శాతం సీట్లను విద్యా హక్కు చట్టం కింద కేటాయించడంతో పాటు మరో 25శాతం స్థానికులకు కేటాయించాలని పేర్కొన్నారు. దీంతో పాటు 2012 నాటి జీవో నంబర్ 571కు అనుగుణంగా విధివిధానాలను అమలు చేయాలని పేర్కొన్నారు. ఆ తర్వాత జరిగిన ఉన్నత స్థాయి సమీక్షల్లో మధురవాడలో ఉన్న భూమిని రూ.11.25కోట్లకు ఇంటర్నేషనల్ స్కూల్‌కు ప్రభుత్వం కేటాయించింది. రూ.31.46 కోట్ల ఖరీదు చేసే ఎకరం భూమి ధరను రూ. కోటి 25లక్షలకు తగ్గించారు.దీంతో పాటు స్థానికులకు 25శాతం సీట్లు, 25శాతం విద్యా హక్కు చట్టం కోటా అమలు చేయాలని పేర్కొన్నారు.ప్రభుత్వం స్కూల్ ఏర్పాటు కోసం కేటాయించిన భూమిని ప్రభుత్వ అనుమతి లేకుండా ఇతరులకు బదలాయించడం, లీజుకు ఇవ్వడం, అద్దెకు ఇవ్వడం చేయకూడదని పేర్కొన్నారు. ప్రభుత్వం కేటాయించిన భూమిలో సహజమైన నీటి ప్రవాహాలు ఉంటే వాటికి నష్టం లేకుండా చూడాలని, కేవలం విద్యా సంస్థ ఏర్పాటుకే పరిమితం కావాలని స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘించినా, కేటాయింపు మేరకు భూమిని వినియోగించక పోయినా జిల్లా కలెక్టర్‌కు భూమి కేటాయింపు రద్దు చేసే అధికారం ఉంటుందని, ప్రభుత్వ భూమిలో ఉన్న రోడ్లను కొనసాగించాలని పేర్కొన్నారు. 11ఎకరాల భూమిలో ఉన్న చెరువులు, కుంటలపై యాజమాన్య హక్కులు సంక్రమించవని, వాటిపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని స్పష్టం చేశారు. భూ కేటాయింపులు జరిగినా ఆ స్థలంలో స్కూల్ ఏర్పాటు చేయలేదు.భూ కేటాయింపులు జరిగిన ఆర్నెల్లలోనే ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వం చేసిన భూ బదలాయింపులో షరతులు ఇబ్బందికరంగా ఉండటంతో సదరు భూమిని కొనుగోలు చేయాలని విద్యా సంస్థ భావించింది. దీంతో వైసీపీ ప్రభుత్వం ఇంటర్నేషనల్ స్కూల్‌కు కేటాయించిన భూముల్నివారికి అప్పగించేందుకు తాజాగా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ఫైల్ ప్రస్తుతం వివిధ శాఖల మధ్య నడుస్తోంది. వైసీపీ ప్రభుత్వ హయంలో ప్రభుత్వ భూములను విక్రయించడంపై టీడీపీ పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించింది. భూముల బదలాయింపు వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్లు దాఖలవడంతో గత ప్రభుత్వం షరతులతో కూడిన యాజమాన్య హక్కుల బదలాయింపు మాత్రమే చేపట్టింది.మరోవైపు విశాఖపట్నం మధురవాడలో ఏపీ ప్రభుత్వం కేటాయించిన భూములకు ప్రభుత్వం నిర్ణయించిన ధరను ఇప్పటికే చెల్లించడంతో ఆ భూములు వారికి అప్పగించాలని మాత్రమే స్కూల్ యాజమాన్యం కోరిందని, ఆ మేరకు ఫైల్ పెట్టినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భూమి కొనుగోలు హక్కులతో పాటు ఇతర మినహాయింపులు తాము కోరలేదని ఇంటర్నేషనల్ స్కూల్ వర్గాలు తెలిపాయి. ఏపీలో అంతర్జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు కోసం 2017 నుంచి ప్రతిపాదనలు నడుస్తున్నాయని 2023లో భూ కేటాయింపు జరిగిందని తెలిపారు. మరోవైపు మధురవాడ భూముల వ్యవహారంపై రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా వివరణ కోరినా ఆయన స్పందించలేదు.

# 4 సీట్లకు 10 మంది...

**విజయవాడ, మార్చి 6, పెన్ పవర్:**
ఏపీలో ఎమ్మెల్యే కోటాలో ఐదు స్థానాలకు ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఇందులో ఒక స్థానం నుంచి నాగబాబు పోటీ చేస్తారని.. ఆయనకు మంత్రి పదవి ఖాయమని జోరుగా ప్రచారం జరిగింది. గతంలో చంద్రబాబు, పవన్ ఈ విషయాన్ని అధికారికంగా కన్ఫార్మ్ చేశారు కూడా.రెండు రోజులుగా నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వట్లేదని, దాని బదులు కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇస్తారని కొందరు.. రాజ్యసభ ఎంపీగా పంపిస్తారని మరికొందరు ప్రచారం మొదలుపెట్టారు. ఇంకొందరు అయితే.. ఈసారి నాగబాబుకు ఎలాంటి అవకాశమే లేదని ఎత్తుకున్నారు. దీంతో జనసేనలో కంగారు కనిపించింది. కట్ చేస్తే ఈ ప్రచారానికి.. ఒక్క స్టేట్‌మెంట్‌తో పవన్ ఫుల్ స్టాప్ పెట్టేశారు. నాగబాబును అధికారికంగా జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారు.రెండురోజులుగా నాగబాబుపై రకరకాల కథనాలు వినిపించాయ్. నాగబాబుకు ఈసారి కూడా మొండిచేయే అనే ప్రచారం కూడా తెరమీదకు వచ్చింది. జనసేన స్టేట్‌మెంట్‌తో అన్ని రకాల ఊహాగానాలకు చెక్ పడింది. నాగబాబుకు లైన్ క్లియర్ అయింది. నిజానికి నాగబాబు గత సార్వత్రిక ఎన్నికల్లోనే అనకాపల్లి పార్లమెంటు నుంచి పోటీ చేయాలనుకున్నారు.అయితే చివరి నిమిషంలో ఆ స్థానాన్ని బీజేపీ తీసుకుంది. సీఎం రమేశ్ కు కేటాయించింది. దీంతో నాగబాబును రాజ్యసభకు పంపిస్తారని భావించారు. అయితే అదీ కుదరలేదు. నాగబాబును ఎమ్మెల్సీగా చేసి.. కేబినెట్ లోకి తీసుకుంటామని రాజ్యసభ ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ప్రకటించారు. ఇప్పుడు జరగబోయేది అదే.నాగబాబు ఎమ్మెల్సీగా ఎన్నుకున్న తర్వాత.. మంత్రివర్గంలో ఆయనకు చోటు కల్పించబోతున్నారని తెలుస్తోంది. ఐతే ఆయనకు ఏ శాఖ కేటాయిస్తారనేది హాట్‌టాపిక్ అవుతోంది. ఉగాది పండుగలోపు నాగబాబు.. కేబినెట్‌లోకి అడుగు పెడతారంటూ ప్రచారం జరుగుతోంది.ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్‌బాబు, యనమల రామకృష్ణుడు పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. దీంతో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 10 వరకు నామినేషన్ దాఖలు చేసేందుకు అవకాశం ఉంది.అసెంబ్లీలో ప్రస్తుతం ఉన్న బలాబలాలను చూస్తే.. ఐదు స్థానాలు కూటమి పార్టీలు గెలుచుకోవడం ఖాయం. జనసేనకు ఒక స్థానం కేటాయించగా.. మిగిలిన నాలుగు స్థానాల్లో ఎవరు అనేది కూడా ఇప్పుడు హాట్‌టాపిక్ అవుతోంది. కూటమి పార్టీల్లో ఎమ్మెల్సీ సీట్లను ఆశిస్తున్న వాళ్ల సంఖ్య భారీగానే కనిపిస్తోంది. దీంతో ఈ స్థానాల్లో ఎవరికి అవకాశం దక్కబోతోంది. టీడీపీ ఖాతాలోనే నాలుగు చేరతాయా లేదంటే.. బీజేపీ ట్విస్ట్ ఇస్తుందా అనే ప్రచారం కూడా నడుస్తోంది.పిఠాపురంలో పవన్‌కు సీటు త్యాగం చేసిన వర్మ, మైలవరంలో వసంత కృష్ణప్రసాద్ కోసం పక్కకు జరిగిన దేవినేనితో పాటు.. రాయలసీమ నుంచి కీలక నేతలు.. సిట్టింగ్ ఎమ్మెల్సీలు కూడా ఈసారి రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. 4 సీట్లకు టీడీపీలో 10 రెట్ల పోటీ కనిపిస్తుందనే టాక్ వినిపిస్తోంది. ఇలాంటి టైమ్‌లో ఆ నాలుగు స్థానాల్లో.. ఒకటి బీజేపీ కూడా ఆశిస్తుందనే ప్రచారం జరుగుతోంది.గతంలో రాజ్యసభ ఎంపీల వ్యవహారంలో.. రెండు టీడీపీ ఖాతాలో చేరగా.. ఒకటి బీజేపీ తీసుకుంది. ఐతే ఇప్పుడు ఎమ్మెల్సీ స్థానాల విషయంలోనూ కమలం పార్టీ పట్టు పడుతోంది నిజమే అయితే.. టీడీపీకి మిగిలేవి మూడు స్థానాలు మాత్రమే. దీంతో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ వ్యవహారం ఏపీ రాజకీయాల్లో సరికొత్త చర్చకు దారి తీసే అవకాశాలు ఉన్నాయ్.కోటా ఎమ్మెల్సీ సీట్ల వ్యవహారం ఇంట్రస్టింగ్‌గా మారిన వేళ.. సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. కేంద్రం పెద్దలతో ఎమ్మెల్సీ స్థానాల వ్యవహారం చర్చకు వచ్చే చాన్స్ ఉందా.. అదే జరిగితే టీడీపీలో ఆశలు పెట్టుకున్న వాళ్ల పరిస్థితి ఏంటన్నది హాట్‌టాపిక్ అవుతోంది.

## రేషన్ షాపుల్లో బియ్యం, పంచదార

**కడప, మార్చి 6, పెన్ పవర్:** రాష్ట్రంలో రేషన్‌కార్డు దారులకు కందిపప్పు పంపిణీ చేయడంలేదు. కేవలం బియ్యం, పంచదారతోనే సరిపెడుతున్నారని రేషన్ కార్డుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల కందిపప్పు పంపిణీలో కోత విధిస్తున్నారని ఆరోపిస్తున్నారు.



గత మూడు, నాలుగు నెలల నుండి ఇదే తీరు ఉందంటున్నారు. కందిపప్పు ఇచ్చినా అరకొరగానే కొంత మందికే అందుతుందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో 1.48 కోట్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ రేషన్ కార్డులకు ప్రతినెలా రేషన్ సరుకులు అందిస్తున్నారు. బియ్యం, పంచదార, కందిపప్పు పంపిణీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆచరణలో మాత్రం పంపిణీ జరగటం లేదు. ఈనెల కూడా బియ్యం, పంచదార మాత్రమే పంపిణీ చేస్తున్నారు. కందిపప్పు లేదని, అడగొద్దని రేషన్ డీలర్లు చెబుతున్నారు.గత మూడు, నెలల నుంచి ఇదే తంతు, ఈనెల కూడా కందిపప్పు పంపిణీ లేదని రేషన్ కార్డుదారులు అసంతృప్తితో ఉన్నారు. కందిపప్పు ఇస్తారేమోనని ప్రతి నెలా ఎదురు చూస్తున్నామని అంటున్నారు. ప్రభుత్వం బియ్యం, పంచదార, కందిపప్పు ఇస్తామని చెప్పినప్పటికీ, కేవలం బియ్యం, పంచదారే అందుతుందని వినియోగదారులు అంటున్నారు. కందిపప్పు తీసుకుని కొన్ని నెలలు అవుతోందని, ప్రతినెలా అడిగినప్పుడు కందిపప్పు లేదని సమాధానం వస్తోందని వినియోగదారులు చెబుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి బియ్యం, పంచదార మాత్రమే తమకు వచ్చిందని, వాటినే రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్నామని సివిల్ సప్లై అధికారులు చెబుతున్నారు.రేషన్ కార్డు దారులకు కందిపప్పును రూ.67కు అందించేవారు. బహిరంగ మార్కెట్లో కేజీ కందిపప్పు ధర రూ.167 నుంచి రూ.180 వరకు ఉంటుంది. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేసుకోలేకపోతున్నారు.

**కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు**

ఏపీలో 1.48 కోట్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిలో 90 లక్షల కార్డులు జాతీయ ఆహార భద్రత చట్టం కింద కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 17,941 అంత్యోదయ అన్న యోజన కార్డుదారులు, మరో 1,36,420 పీహెచ్‌హెచ్ కార్డుదారులు గత ఆరు నెలలుగా రేషన్ తీసుకోవడం లేదు. ఈ కార్డులను తొలగిస్తే రూ.90 కోట్ల వరకు ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా దాదాపు 1.60 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేసే వెసులుబాటు ఉంటుందని నిర్ణయించారు.ఇప్పటికే రాష్ట్రంలో 3.30 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో కొత్త రేషన్ కార్డుల కోసం 30,611 దరఖాస్తులు, కార్డుల స్ప్లిట్ (విభజన) కోసం 46,918 దరఖాస్తులు, కుటుంబ సభ్యుల యాడింగ్ (కార్డులో చేర్చడం) కోసం 2,13,007 దరఖాస్తులు, తొలగింపు కోసం 36,588 దరఖాస్తులు, అడ్రస్ మార్పు కోసం 8,263 దరఖాస్తులు, సరెండర్ కోసం 685 దరఖాస్తులు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.

## కలిసి పని చేశారు...

## ఊహించనంత మెజార్టీలు సాధించారు

**విజయవాడ, మార్చి 6,పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమికి ఎదురనేది కనిపించడం లేదు. రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన టీడీపీ అభ్యర్థులు ఊహించనంత మెజార్టీ సాధించారు. ఎవరూ కనీస పోటీ ఇవ్వలేకపోయారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీగా టీడీపీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించారు. పీడీఎఫ్ అభ్యర్థి వీర రాఘవులుపై రాజశేఖరం పేరాబత్తుల గెలుపొందారు. మొత్తంగా 77,461 ఓట్ల మెజారిటీ తో ఘనవిజయం సాధించారు. తొలి ప్రాధాన్యత ఓట్లలోనే ఆయన విజయం సాధించారు. ఏడు రౌండ్‌లు పూర్తయ్యేసరికి మొత్తంగా 1,12,331 ఓట్లను పేరాబత్తుల రాజశేఖరం సాధించారు. తన ప్రత్యర్థి దిడ్ల వీర రాఘవులుకు 41,268 ఓట్లు పోలయ్యాయి. దీంతో కూటమి అభ్యర్థి 71,063 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఏడు రౌండ్లు పూర్తయ్యే సరికి 1,96,000 ఓట్ల కౌంటింగ్ పూర్తయింది. వాటిలో చెల్లిన ఓట్లు 1,78,422 ఉన్నాయి. చెల్లనివి 17,578 ఓట్లున్నాయి. దాదాపు 22,000 ఓట్లు లెక్కించాల్సి ఉంది. అయినప్పటికీ విజయానికి కావాల్సిన 51 శాతం లభించడంతో విజేతగా ప్రకటించారు. కృష్ణా-గుంటూరు, ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజా భారీ మెజారిటీతో విజయం సాధించారు. ప్రత్యర్థి లక్ష్మణరావుపై 82, 319 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మొత్తం పోలైన ఓట్లు 2 లక్షల 41 వేలు 544... చెల్లని ఓట్లు 26, 676.. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు 1,45, 057 ఓట్లు రాగా.. ప్రత్యర్థి పీడీఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావుకు 62,737 ఓట్లు వచ్చాయి. 82,319 ఓట్ల మెజారిటీతో ఆలపాటి రాజా విజయం సాధించారు. వైసీపీ బరిలో నిలబడలేదు కానీ టీడీపీ అభ్యర్థుల్ని ఓడించడానికి ఇతరులకు మద్దతిచ్చింది. బహిరంగంగా పిలుపునివ్వకపోయినా ఆ పార్టీ క్యాడర్ లక్ష్మణరావు, వీర రాఘవుల కోసం పని చేశారని రాజకీయవర్గాలు చెబుతున్నారు. కూటమి తిరుగులేని విజయం సాధించడం వెనుక.. కలసి ఉంటే కలదు విజయం అన్న కాన్సెప్ట్ ఉందని అంటున్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి చీలిపోయింది. రఘువర్మకు టీడీపీ, జనసేన సపోర్టు చేశాయి. కానీ బీజేపీ మాత్రం గాదె శ్రీనివాసులనాయుడుకు సపోర్టు చేసింది. ఇక్కడ బీజేపీ మద్దతుతో పీఆర్టీయూ అభ్యర్థి గెలిచారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూటమిగా పోటీ చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు తిరుగులేని విజయాన్ని సాధించాయి. ఏ నియోజకవర్గంలో అయినా మినిమం యాభై వేలు అన్నట్లుగా మెజార్టీలు సాధించారు. ఇప్పుడు హోరాహరీగా సాగుతాయని అనుకున్న ఎన్నికల్లోనూ.. ఏకపక్ష విజయాలు లభించడంతో ఇక కూటమి పార్టీలు అలాగే ఉంటే.. ఇతర పార్టీలకు స్పేస్ ఉండదన్న అభిప్రాయం వినిపిస్తోంది. వైసీపీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం మంచిదయిందని లేకపోతే.. అత్యల్పంగా వచ్చే ఓట్లతో మరింత ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్గొనేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఉద్యోగులకు మరో బంపర్ ఆఫర్

**గుంటూరు, మార్చి 6, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి అనేక హామీలు ఇచ్చిన సంగతి తెలిసిందే. మహిళల, ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు ఇలా అన్ని వర్గాల వారికి చంద్రబాబు హామీలు ప్రకటించారు. ఇక టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఉద్యోగుల సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తోంది. ఈ క్రమంలోనే ఏపీ వైద్య ఆరోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వైద్యారోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అదనంగా 5 క్యాజువల్ లీవులు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు త్వరలోనే అధికారిక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం.మరోవైపు వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇప్పటివరకు పరిమిత క్యాజువల్ లీవ్స్ మాత్రమే అందుబాటులో ఉండేవి. దీంతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ నేపథ్యంలో తమకు క్యాజువల్ లీవ్స్ పెంచాలంటూ వైద్యారోగ్య శాఖలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గత కొంతకాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల విజ్ఞప్తిని పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. అదనంగా వారికి ఐదు క్యాజువల్ సెలవులు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిసింది.ఇక ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పరిమిత సంఖ్యలో క్యాజువల్ లీవ్స్ ఉండటంతో ఇంతకాలం అనేక ఇబ్బందులు పడ్డామని.. ఇప్పుడు అదనంగా ఐదు రోజులు క్యాజువల్ లీవ్స్ ఇవ్వాలనే నిర్ణయంతో తమకు ఎంతో ఉపశమనం కలుగుతుందంటున్నారు. ఈ నిర్ణయం ఉద్యోగుల వృత్తి నిబద్ధతను పెంచుతుందంటున్నారు. ఈ కొత్త పాలసీ గురించి ప్రభుత్వం వీలైనంత త్వరగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నారు. ఈ నిర్ణయం ద్వారా అనేక మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుందని, వారి పనితీరు మెరుగుపడుతుందని అభిప్రాయపడుతున్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

### అంత మాట అనేశావు ఏంటి బాస్.. టీమిండియా

## ఫ్యాన్స్‌ను నిరాశ పరిచిన మిల్లర్



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా విధ్వంసకర బ్యాటర్ డేవిడ్ మిల్లర్ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్ ఫైనల్లో మెరుపు సెంచరీతో దుమ్ములేపాడు. లాహోర్ వేదికగా బుధవారం (మార్చి 5) న్యూజిలాండ్ తో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్ లో 67 బంతుల్లోనే సెంచరీ చేసి ఈ టోర్నమెంట్ లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేశాడు. మిల్లర్ కు మరొక బ్యాటర్ సహకరించి ఉంటే ఫలితం వేరుగా ఉండేది. ఒక్కడే చివరి వరకు పోరాడినా ఫలితం లేకుండా పోయింది. ఈ మ్యాచ్ ఓటమితో సౌతాఫ్రికా ఎప్పటిలాగే తీవ్ర నిరాశలో కనిపించింది. సెమీ ఫైనల్లో మరోసారి ఓడిపోయి టైటిల్ ఆశలు చేజార్చుకుంది. మ్యాచ్ తర్వాత మాట్లాడిన మిల్లర్ భారత క్రికెట్ ప్రేమికులను నిరాశపరిచాడు. నిజం చెప్పాలంటే ఫైనల్లో నేను న్యూజిలాండ్ జట్టుకు సపోర్ట్ చేస్తానని చెప్పాడు. మిల్లర్ స్టేట్ మెంట్ తో ఇండియన్ క్రికెట్ ఫ్యాన్స్ షాక్ లోకి వెళ్లారు. సౌతాఫ్రికాకు ఐసీసీ టైటిల్స్ రావాలని ఇండియా ఫ్యాన్స్ ఎప్పటి నుంచో కోరుకుంటున్నారు. 2024 టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో ఓడిపోయినప్పుడు కూడా సఫారీలపై సింపతీ చూపించారు. కానీ మిల్లర్ మాత్రం ఛాంపియన్స్ ట్రోఫీలో కివీస్ కు సపోర్ట్స్ చేస్తానని బహిరంగంగానే తెలిపాడు.నెటిజన్స్ మిల్లర్ మాటలకు ఆశ్చర్యపోతూ ఏంటో బ్రో అంత మాటన్నావు. అని కామెంట్ చేస్తున్నారు.

ఛాంపియన్స్ ట్రోఫీలో సౌతాఫ్రికా ఐదు పాయింట్లతో గ్రూప్ బి టాపర్ గా సెమీస్ లోకి అడుగుపెట్టింది. లీగ్ దశలో ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్ పై విజయం సాధించింది. ఆస్ట్రేలియాపై జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. సెమీ ఫైనల్లో సౌతాఫ్రికా 50 పరుగుల తేడాతో న్యూజిలాండ్ పై ఓడిపోయింది. మంగళవారం (మార్చి 4) జరిగిన తొలి సెమీ ఫైనల్లో భారత్ 4 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించింది. ఈ రెండు జట్లు దుబాయ్ వేదికగా ఆదివారం (మార్చి 9) జరగబోయే ఫైనల్లో ఇండియా, న్యూజిలాండ్ జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి.

## 25 పరుగులు జట్టుకు సరిపోతాయా..? రోహిత్, గంభీర్‌లపై గవాస్కర్ ఫైర్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా అద్భుతంగా ఆడుతుంది. వరుస విజయాలతో ఫైనల్ కు దూసుకెళ్లింది. దుబాయ్ వేదికగా ఆదివారం (మార్చి 9) జరగబోయే ఫైనల్లో న్యూజిలాండ్ తో టైటిల్ కోసం తలపడుతుంది. జట్టులో ఆటగాళ్లందరూ సూపర్ ఫామ్ లో ఉన్నారు. గిల్, కోహ్లీ, రాహుల్, పాండ్య బ్యాటింగ్ లో అదరగొట్టేస్తున్నారు. స్పిన్నర్లతో పాటు ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ అంచనాలను అందుకుంటున్నారు. రోహిత్ శర్మ సూపర్ కెప్టెన్సీతో జట్టును విజయవంతంగా తీసుకెళ్తున్నాడు.

ఇంతవరకు బాగానే ఉన్నా రోహిత్ శర్మ బ్యాటింగ్ ఫామ్ భారత జట్టును కలవరపెడుతుంది. పవర్ ప్లే లో మంచి ఆరంభాలు ఇస్తున్నా వాటిని భారీ స్కోర్లుగా మలచలేకపోతున్నాడు. రెండు, మూడు బౌండరీలు కొట్టి 30 పరుగుల లోపే ఔటవుతున్నాడు. ఇప్పటివరకు హిట్ మ్యాన్ బ్యాట్ నుంచి ఒక్క హాఫ్ సెంచరీ కూడా రాకపోవడం ఆందోళన కలిగిస్తుంది. రోహిత్ పేలవ ఫామ్ పై టీమిండియా మాజీ దిగ్గజ బ్యాటర్ సునీల్ గవాస్కర్ ప్రశ్నించాడు. టీమిండియా కెప్టెన్ తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పై ఫైరయ్యాడు. ఇటీవలే రోహిత్ బ్యాటింగ్ లో విఫలమైనా గంభీర్ అతన్ని సమర్థిస్తూ వస్తున్నాడు. పవర్ ప్లే లో రోహిత్ కొట్టే బౌండరీలు.. అతని స్ట్రైక్ రేట్ జట్టుపై ఎంతో ప్రభావాన్ని చూపిస్తుంది. అని వెనకేసుకొచ్చాడు. ఈ మాటలపై తాజాగా సునీల్ గవాస్కర్ స్పందించారు. గవాస్కర మాట్లాడుతూ.. "రోహిత్ శర్మ 25 ఓవర్లు బ్యాటింగ్ చేయగలిగితే ఇండియా 180-200 పరుగులు చేస్తుంది. అప్పటికీ టీమిండియా రెండు వికెట్లు మాత్రమే కోల్పోతే ఈజీగా 350 కి పైగా పరుగుల మార్క్ ను చేరుకుంటుంది. 25 ఓవర్లు బ్యాటింగ్ చేస్తే మ్యాచ్ ను ప్రత్యర్థి నుంచి లాగేసుకుంటాడు. పవర్ ప్లే లో 7 లేదా 8 ఓవర్లు బ్యాటింగ్ చేసి 25 నుంచి 30 పరుగులు చేస్తే జట్టుకు పెద్దగా ప్రయోజనం ఉండదు. 25ఓవర్ల పాటు రోహిత్ బ్యాటింగ్ చేయగలిగితే జట్టు విజయంపై ఎంతగానో ప్రభావం చూపుతుంది". అని గవాస్కర్ అన్నారు.

## ఇంగ్లాండ్ యువ క్రికెటర్ ఔట్.. సఫారీ ఆల్ రౌండర్‌ను పట్టేసిన సన్ రైజర్స్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు సన్ రైజర్స్ హైదరాబాద్ కు బిగ్ షాక్ తగిలింది. గాయం కారణంగా ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ బ్రైడాన్ కార్స్ 2025 ఐపీఎల్ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. కార్స్ ఛాంపియన్స్ ట్రోఫీ ఆడుతూ గాయపడ్డాడు. శనివారం(ఫిబ్రవరి 22) లాహోర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ బి ప్రారంభ మ్యాచ్‌లో కాలి గాయం అతన్ని ఇబ్బంది పెట్టింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీ మొత్తానికి దూరమయ్యాడు. గాయం తీవ్రత ఎక్కువ కావడంతో ఈ ఇంగ్లీష్ ఆల్ రౌండర్ ఐపీఎల్ కు కూడా అందుబాటులో ఉండడం లేదు.బ్రైడాన్ కార్స్ ఐపీఎల్ సీజన్ మొత్తానికి దూరం కావడంతో అతని స్థానంలో సన్ రైజర్స్ గురువారం (మార్చి 7) రీప్లేస్ మెంట్ ను ప్రకటించింది. కార్స్ స్థానంలో సౌతాఫ్రికా ఆల్ రౌండర్ వియాన్ ముల్డర్‌ను సన్ రైజర్స్ తమ జట్టులోకి తీసుకోనున్నట్టు ఐపీఎల్ తమ ఎక్స్ ద్వారా అధికారికంగా ప్రకటించింది. ముల్డర్ రూ.75 లక్షల కనీస ధరతో హైదరాబాద్ జట్టులో చేరనున్నాడు. సౌతాఫ్రికా తరపున ఈ 27 ఏళ్ళ ఆల్ రౌండర్ 11 టీ20, 18 టెస్టులు, 25 వన్డేలు ఆడాడు. ఇటీవలే సౌతాఫ్రికా లీగ్ లో అద్భుతంగా రాణించాడు. ముల్డర్ రాకతో సన్ రైజర్స్ పటిష్టంగా తయారైంది. ఈ సఫారీ ఆల్ రౌండర్ కు ఇదే తొలి ఐపీఎల్ సీజన్ కావడం విశేషం.

ఐపీఎల్ సీజన్ కోసం సన్ రైజర్స్ ప్రాక్టీస్ మొదలుపెట్టింది. ఆదివారం (మార్చి 2) ఉప్పల్ స్టేడియానికి చేరుకున్న సన్ రైజర్స్ ఆటగాళ్లు వార్మప్, ప్రాక్టీస్ చేస్తూ కనిపించారు. సన్ రైజర్స్ ఆటగాళ్లు ప్రాక్టీస్ చేస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 2025 ఐపీఎల్ సీజన్ లో సన్ రైజర్స్ జట్టును పాట్ కమ్మిన్స్ నడిపించనున్నాడు. నితీష్ కుమార్ రెడ్డి, క్లాసన్, ఇషాన్ కిషాన్, మహమ్మద్ షమీ, ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మలతో హైదరాబాద్ జట్టు బలంగా కనిపిస్తుంది. సన్ రైజర్స్ కంటే ముందే చెన్నై సూపర్ కింగ్స్ తమ ప్రాక్టీస్ ప్రారంభించిన సంగతి తెలిసిందే.

## ఎల్లో చీరలో 'మొదటి సినిమా' హీరోయిన్



ప్రగ్యా జైస్వాల్ డ్రెస్ మీరు ఆమె శైలిని దొంగిలించాలని కోరుకునేలా చేస్తుంది



2005 సంవత్సరంలో నవదీప్ హీరోగా నటించిన 'మొదటి సినిమా' తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ పూనమ్ బజ్వా. తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. మొదటి సినిమా నిరాశ పరిచిన కూడా వరుసగా ఆఫర్లు వచ్చాయి. అయితే ఈ అమ్మడు వచ్చిన ప్రతి ఆఫర్ ను కమిట్ అవ్వడం వల్ల వరుసగా డిజాస్టర్స్ పడ్డాయి. దాంతో మెల్ల మెల్లగా ఈ అమ్మడి కెరీర్ లో డౌన్ ఫాల్ స్టార్ట్ అయ్యింది. తక్కువ సమయంలోనే ఈ అమ్మడు టాలీవుడ్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. టాలీవుడ్ లో ఆఫర్లు తగ్గిన వెంటనే కన్నడం, తమిళం మరియు మలయాళం సినిమాల వైపు చూసింది. అదృష్టం కొద్ది టాలీవుడ్ లో దక్కని హిట్స్ మరియు కమర్షియల్ పాత్రలు ఇతర భాషల్లో దక్కాయి. దాంతో వరుసగా అక్కడ సినిమాలు చేసింది. అప్పుడప్పుడు తెలుగు లో కూడా మెరిసింది కానీ ఎప్పటి మాదిరిగానే టాలీవుడ్ ప్రేక్షకులు ఈమె ను తిరస్కరిస్తూ వచ్చారు. సోషల్ మీడియాలో పూనమ్ బజ్వా అందమైన ఫోటోలు షేర్ చేయడం ద్వారా రెగ్యులర్ గా వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. తాజాగా మరోసారి అందమైన ఫోటోలతో వార్తల్లో నిలిచింది.

ఈసారి ఎల్లో చీర కట్టు తో నడుము అందం చూపిస్తూ, చీరలో ఇంతకు మించి అందంగా ఎవరు ఉండరేమో అన్నంత అందంగా పూనమ్ బజ్వా కనిపిస్తోంది. ఆకట్టుకునే అందం తన సొంతం అంటూ ఈ ఫోటోలతో చెప్పకనే చెబుతోంది. అందమైన ఈ అమ్మడి అందానికి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. తెలుగు లో ఇంతటి అందానికి దక్కాల్సిన ఆఫర్లు దక్కలేదు అంటూ కొందరు తెలుగు నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటే కొందరు మాత్రం తెలుగు లో కంటే ఇతర భాషల్లో ఈమె ఎక్కువ ఆఫర్లు తెచ్చుకోవడం సంతోషం అన్నట్లుగా కామెంట్స్ చేస్తున్నారు.పంజాబీ ముద్దుగుమ్మ అయిన పూనమ్ బజ్వా 2005 లో మిస్ పూణే కిరీటాన్ని సొంతం చేసుకుంది. మోడలింగ్ చేస్తున్న సమయంలో హైదరాబాద్ కి ఒక ర్యాంప్ షో కోసం వచ్చిన సమయంలో మొదటి సినిమా ఛాన్స్ దక్కిందట. 12వ తరగతి చదువుతున్న సమయంలోనే పూనమ్ బజ్వా కి హీరోయిన్ గా ఛాన్స్ వచ్చిందట. కాలేజ్ కి ఐదు నెలల సమయం ఉండటంతో ఆ గ్యాప్ లో సినిమాను అంగీకరించి పూర్తి చేసిందట. సినిమాల్లో నటిస్తూ కూడా పుణెలోని సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీలో ఇంగ్లిష్ లిటరేచర్ లో డిగ్రీని పూర్తి చేసింది. ప్రస్తుతం నటనపై పూర్తి దృష్టి పెట్టింది.



తాజా స్నాప్‌లలో వాణి కపూర్ సొగసైన గ్రేస్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com